సీ॥ శ్రీకరుండును సర్వలోకరక్షకుఁడును
విబుధాళివంద్యుఁడై వెలయువాఁడు
దేవుఁడు హైమవతీ దేవియనునాది
దంపతు లిర్వురుదయదలిర్ప
స్థిరముగ హైమవతీ పూర్వసీతాపి
జయలక్ష్మి వేంకట సత్యపూర్వ
నారాయణాభిధానములఁ జెన్నొందిన
దంపతులకు సర్వసంపదలును

గీ॥ నాయు రారోగ్యభాగ్యము లమితసుఖము
సంతసముగల్గునట్లు సత్సంతతియును
భువిని సత్కీర్తివృద్ధినిఁ బొందునట్లు
కాచి రక్షించుఁగాత నే కాలమునను. 4.

సీ॥ మానితమైన యనూనగౌరవముచే
బంధుప్రకర మెల్ల బళియనంగ
నీప్సితార్థప్రాప్తి నెంతయుఁదనియుచు
యాచకులెల్లరు నహహ! యనఁగ
నన్నదానంబుచే నధికసంతృప్తులై
బాడబులెల్లరుఁ బ్రస్తుతింప
సాటిమాన్యులు దానధాటిని వీక్షించి
శహబాసటంచుఁ బ్రశంస సేయ

గీ॥ మంత్రి ప్రెగడ భుజంగరాణ్మనుజనాథుఁ
డాత్మపుత్రికిఁ బరిణయమాచరించి
రాజసూయాధ్వరము ధర్మరాజొనర్చు
పగిది జగమున సత్కీర్తిఁ బడసెనహహా! 5.

సీ॥ ఒకవంక గాయకు లొనరించు గానముల్
జనముల చిత్తరంజనముఁ జేయ
నొకచోట నాటకు లొనగూర్చు వేషముల్
ద్రష్టల చిత్తసంతసముఁ జేయ
నొకదెస కవివరు లొనరించు వర్ణనల్
వినువారి చెవులకు విందు సేయ
నొకచక్కి బ్రాహ్మణు లొనరించు నాశీర
వంబులు వినుచు విద్వాంసులలర

గీ॥ మంత్రి పెగడ భుజంగరా ణ్మనుజవరుఁడు
ప్రథమపుత్త్రికిఁ బెండిలిబరపె వారె!
సురలు మెచ్చంగ నెల్ల భూసురులు హెచ్చ
సంతసంబున మనుఁగుచు సంతతంబు. 6.

98. తోపల్లి వేంకటరామ సిద్ధాంతిగారు.

వీరి నివాసస్థలము ఖాళింకోట. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. కౌశికగోత్రము. తండ్రి వెంకన్నగారు. తల్లి సుబ్బాంబ. శాలివాహనశకగతవర్షములు ౧౭౭౭వ నల సంవత్సర పౌషబహుళ ద్వాదశీ గురువాసరము జన్మదినము. వీరు స్కంధత్రయాత్మకమగు జ్యౌతిశ్శాస్త్రము నందును, సాహిత్యమునందును, సంస్కృత కవిత్వమునందును నిపుణులు. వీరనేకులను స్కంధత్రయ ప్రవీణులనుగాఁ జేసిన విద్యాగురువులు. శ్రీఖాళింకోటజమీదారువారగు మార్ళ్ల వేంకటాచలము పంతులువారి యాస్థానసిద్ధాంతులు. వీరు రచించిన గ్రంథములు:—శాలివాహనశకము ౧౭౨౮ సంవత్సరమున శ్రీరాజ్ఞీవంశసంభూత సర్వతంత్ర స్వతంత్రదైవజ్ఞ సార్వభౌమ బిరుదాంకితమహాశ్రీ చిన్నరసింహ కవిగారిచే సౌరసిద్ధాంతానుసారముగా రచియింపఁబడిన తిథికల్పవల్లియను గ్రంథమునకు మంజరియను వ్యాఖ్యానమును రచించి ప్రచు

రించిరి. పిమ్మట ౧౮౨౬ శకమున కరణరత్నమను కరణగ్రంథమును, సూర్యసిద్ధాంత సమ్మతముగను, దృక్సిద్ధసమ్మతముగను రచించిరి. ఏతద్గ్రంథానీత రవ్యాదిస్ఫుటగ్రహములకును, గ్రీన్‌విచ్ ప్యారిస్ మొదలగు ప్రసిద్ధ అబ్జర్వేటరీలలో నున్న సాయనగ్రహములకును, అయనాంశ దేశాంతరాంతరము మాత్రము గలిగి యుండును. ౧౮౩౭ శకమున వైశ్యవేదోక్త క్రియావిచార వ్యవస్థాఖండనము శ్రుతిస్మృతి పురాణజ్యోతిశ్శాస్త్రసమ్మతముగ రచించి ప్రచురపరచిరి.

శ్లో॥ సౌమాంగల్యం దత్వా హైమవతీ సర్వమంగళా సతతం
పాయాద్వధూలలామా మేతాం శ్రీహైమవత్యంబాం 1.

శ్లో॥ కలాంచితం వేంకటశబ్దపూర్వం
శ్రీసత్యనారాయణమబ్జనాభః
సురేంద్రముఖ్యామరసేవ్యమానః
పాయాదజస్రం పరమాదరేణ. 2.

శ్లో॥ పరస్పర ప్రీతివిశేషభాజౌ
వృషాధిరూఢౌ విబుధైకమాన్యౌ
సుధాంశుభాలౌ నితరాం దిశేతాం
పరస్పర ప్రేమవధూవరాభ్యాం. 3

శ్లో॥ పద్మేక్షణస్సర్వ సుపర్వసేవ్యః
పద్మాంముదా నక్షసికౌస్తుభంచ
బిభ్రజ్జగద్రక్షణ దక్షదీక్షో
వధూవరౌ రక్షతు పద్మనాభః. 4.

శ్లో॥ ధాతా దదాతు శ్రుతిసిద్ధమాయు
ర్వాణీకలాకౌశల మబ్జబంధుః

ఆరోగ్యమైశ్వర్య మలంకురేంద్రో
వధూవరాభ్యాం ముదమద్ధికస్యాః. 5.

99. శివలెంకలింగయ్య శాస్త్రిగారు.

సీ॥ అవనిమంత్రిప్రెగడాన్వయ చంద్రుండు
భుజగరాణ్ణామక భూవిభుండు
నాంధ్రదేశంబున నభిమాని భూసుర
పోషకుండుసుగుణ భూషణుండు
ఆత్మపుత్రికగు శ్రీహైమవతికన్య
సత్యనారాయణసగ సవరున
కొసఁగి వైవాహంబు పొసఁగంగఁ జేయుచుఁ
బండితులకు నిచ్చెబహుమతీలు

గీ॥ వారిదీవనలన్నియు వరుసనంది
భాషఁగాపాడఁగల్గునృపాగ్రగణ్యు
నిష్టకామ్యార్థముల నిచ్చిసృష్టికర్త
కాచిరక్షించుఁగాతనే కాలమునను. 1.

గీ॥ హరియులక్ష్మియు నధికంబు సిరులనొసఁగి
నాయురారోగ్యమైశ్వర్య మందఁజేసి
యీవధూవరులనునిలనేపుమీఱఁ
బ్రోచుఁగావుత నూరేండ్లుపాలుపెసంగ. 2.

సీ॥ నీదుసౌభాగ్యము నెలమినివర్ణింప
వేరితరంబగు వేర్వామీఱ
నీదుసుశీలంబు నెలమిని బొగడంగ

శేరితరంబగు శేర్పుమీఱ
నీదువితరణంబు నెలమినిగొనియాడ
శేరితరంబగు శేర్పుమీఱ
నీచాకచక్యంబు నెలమిని వినుతింప
శేరితరంబగు శేర్పుమీఱ

గీ॥ మహినినీవంటి విద్యాభిమానిలేడు
మంత్రిపెగడ భుజంగమమానవేశ!
విబుధసురభూజ! విద్యావివేకభోజ!
ధరణివర్ధిలు మాచంద్ర తారకముగ. 3.

100. గబ్బిట యజ్ఞనారాయణశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము, ఏలూరు తాలూకా రామారావుగూడెము అగ్రహారము. తెలుఁగువాటి వైదికులు. అపస్తంబసూత్రులు. గౌతమగోత్రులు. తండ్రి సూర్యనారాయణగారు. తల్లి అన్నపూర్ణాంబ. ఆంగీరస సంవత్సరము వీరి జననము. గానవిద్యయందు మిక్కిలి ప్రవీణులు. కాకినాడ గానసభమొదలయిన గొప్పచోట్ల గానమొనరించి విశేషబహుమతులొందినవారు. ఆంధ్రభాషయందు రెండు వందల పద్యములుగల వేంకటేశ్వరశతకమును, భద్రాచలసీతారామశతకమును, నూతనమైనవర్ణమెట్లేర్పరచిచెప్పిన యరువది సంఖ్యగల కృతులు, జావళులు, భజనకీర్తనలుగల పుస్తకమును, మఱియు ననేక చాటుపద్యములను రచియించియున్నారు. ఈకవిత్వము వీరు శ్రీరామానుగ్రహమువలన సంపాదించుకొనిరేకాని లక్షణగ్రంథములనంతగాఁ జదివినవారుకారు.

సీ॥ శ్రీమహావిష్ణుమూర్తి దయార్ద్రభావుఁడై
మంచిజ్ఞానమొసంగిమనుచుఁగాక

ముక్తిప్రదాతరై మునులఁ బ్రోచెడి బ్రహ్మ
    ఘనతరాయువు లిచ్చి కాచుఁగాక
చల్లనిదృష్టి సైశ్వర్యంబు లొసఁగుచుఁ
    జేపట్టి శివుఁడు రక్షించుఁగాక
నెలమితో మతియా దేవేంద్రాదిదిక్పతు
    లెల్లసౌఖ్యము లిచ్చి యేలుఁగాక

గీ|| అందముగ నీవధూవరు లైనయట్టి
వర్ధమాన్నాటి సత్కులాభరణుఁడైన
సత్యనారాయణాఖ్యుని సతిని హైమ
వతినిసుమతిని సద్గుణవతిని నెపుడు. 1.

శా|| శ్రీలక్ష్మీశ్వరుఁ డేలుఁగాక యెపుడున్ శ్రీస్థైర్యగాంభీర్యవి
ద్యాలాలిత్యయశస్సుధీబలవిశేషారోగ్య సంపత్తతుల్
చాలఁ బ్రేముడి నిచ్చియద్భుతముగా సౌజన్యసౌందర్యసం
శీలన్ హైమవతీ సతీతిలకమున్ శ్రీసత్యనారాయణున్. 2

సీ|| శ్రీమహీసుర శుభాశీర్వాదములు మీఱ
    వరపురోహిత మంత్రవాక్కులలర
మెచ్చి లౌకికకోటి హెచ్చరికలు సేయ
    ఘనతూర్యమంగళ ధ్వనులు మ్రోయ
ముదమొప్ప గాయకుల్ మృదుగానము లొనర్పఁ
    బాఠకస్తోత్రశోభలు దలిర్ప
సత్కవుల్ తనమహోత్సవకథల్ వర్ణింపఁ
    బరివారజనమెల్లఁ బ్రస్తుతింప

గీ॥ ఆత్మసత్పుత్రియైనట్టి హైమవతిని
సత్యనారాయణునకు రాజాభుజంగ
రావుగారిచ్చి పెండిలిరహినొనర్చె
జానకీరాములకుఁ బెండ్లిజరిగినట్లు 3.

శా॥ శ్రీమంత్రిప్రెగడాన్వయోద్భవయశశ్శీలుండు విద్వత్కవి
స్తోమప్రీతి మనస్కుఁడాంధ్రకవితాధుర్యుండు భూదేవతా
భూమీశుండు భుజంగరాయపతి సత్పుత్రీ వివాహంబుబల్
నేమంబొప్పసురేంద్ర వైభవముగాఁజేసెన్ జనుల్ మెచ్చఁగన్ 4.

101. వెంపటి వేంకటనారాయణగారు.

వీరి జన్మస్థానము భాగవతుల కూచిపూడి. వెలనాటి వైదికులు. హరితసగోత్రము. ఆపస్తంబసూత్రము. తండ్రి నాగేశ్వరముగారు. తల్లి గంగాంబ. ఈశ్వరనామసంవత్సరమున జన్మమునందిరి. నరసాపురము డిస్ట్రిక్టు మున్సబుగారి వలనను, కాకినాడ జంట్రీపాలకొల్లువర్తకులవలనను మచిలీబందరు కలెక్టరు కోర్టువారి వలనను దృశ్యప్రబంధ ప్రదర్శనమున నెన్నికంగాంచి బంగారుపతకములంబొంది యున్నవారు. వీరు రచించిన గ్రంథములు 1, చంద్రకాంత నాటకముఁ 2. గోపీచందననాటకము, 3. జయంతజయపాలీయనాటకము,.4. హరిశ్చంద్రీయనాటకము, 5. సుగ్రీవపట్టాభిషేకనాటకము, 6. లంకాదహనము మొదలైనవి.

శా॥ శ్రీపద్మాయతధారుణీ సతినిఁగూర్మిన్సంతతోత్సాహకే
లీపాండిత్యముచేతఁదన్పుచు బుధాళీధర్మసంత్రాతయా
గోపీచందన చర్చితాంగుఁడగు శ్రీగోపాలకృష్ణుండును
శ్రీపూర్ణస్థితి నీవధూవరుల వాసింబ్రోచుతన్ సత్కృపన్. 1.

చ॥ సిరిపదమొత్తఁజామరముఁజేకొని భారతి వీవ నారదుం
డురుపడితుంబురుండు సుమహోన్నతి వీణియమీటిపాడనుం
దరముగ దేవకాంతలు ముదంబుగ నాడ ఫణీంద్రుశయ్యనే
దొరశయనించెజిష్ణుఁడు వధూవరులన్ గృపఁజూచుఁగావుతన్ 2.

ఉ॥ పాయఁగరాని బాళినలపర్వత వర్యుని పుత్త్రియైనకా
త్యాయనితోడఁబాచికలనాడఁ దొడంగినఁదొల్తపందెమున్
నాయకయుంచు టొప్పునన నవ్వ్రతిశూలధరుండు సత్యనా
రాయణ లక్ష్మియుగ్మము ననారతమున్సిరులిచ్చికాచుతన్ 3.

102. నందివాడ వేంకటశేషకవిగారు.

వీరి నివాసస్థలము చెన్నపురి రాజధానింగల కృష్ణామండల మందలి యేలూరు తాలూకాలోని పానిగూడెమను నామాంతరంబునందగు స్వామిపురము. ఆర్వేల వెలనాటి నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. భారద్వాజగోత్రులు. జనక తండ్రి సుబ్బారాయఁడుగారు. జనకతల్లి అచ్చమాంబ. పాలకతండ్రి మదనయ్యగారు. పాలకతల్లి సూరమాంబ. జగన్నాథకవిగారి కనుజులు. తారణసంవత్సరాశ్వయుజ బహుళ చతుర్దశి జన్మదినము. పానిగూడెమునకుఁగరణముపనిం జూచుచున్నారు. కీర్తిశేషులయిన పండితదాసు శ్రీరామకవీంద్రుని శిష్యులు. వీరు రచించిన గ్రంథములుఁ మిశ్రభాషలో, 1. రామశతకము, 2. శివశతకము, 3. బాలశతకము, 4. నీతితారావళి, 5. భజనకీర్తనలు, మఱియుంగొన్ని చాటుపద్యములు.

శా॥ శ్రీలున్సంతతియుం జిరాయువును సంశ్రేయంబు వాక్ప్రౌఢియున్
బాలున్నీరును బోలెమైత్రియును సత్పాండిత్యమున్సత్యమే
కాలంబార్యజనానువర్తనము సాకల్యంబుగా శ్రీసతీ
పాలుండీవుత నీవధూవరులకున్ భావంబులింపొందఁగన్ 1.

శా॥ మానుల్గొల్వఁగవ్రములై వెలయు జంభద్వేషిముఖ్యాదిదే
వానీకంబులసత్కిరీటముల దివ్యద్రత్నముల్వాణిపీ
ఠాపాదంబున వేఁగరంగి నిజపాదాన్నాళీకముల్ ముంపఁగా
నానందించు విరించనుండిడుతదీర్ఘాయుష్యమీజంటకున్. 2.

శా॥ చూడాగ్రంబునభవ్య దివ్యనదియున్ సొంపొందు బాలేందుఁడున్
జోడుఁనీడక నర్ధదేహమున మెచ్చుల్గాంచు రుద్రాణియున్
మూఁడుకన్నులగల వేల్పుఁబ్రోడసతతంబున్సత్య నారాయణున్
శేడిన్ హైమవతిం బొనర్చుత మహిన్ లీలాప్తభూత్యుక్తులన్ 3.

103. అఖండం భానుమూర్తి శాస్త్రిగారు.

వీరు గోదావరిజిల్లా కాకినాడ తాలూకాలోఁజేరిన సర్పవరము గ్రామమునంగల సంస్కృత పాఠశాలలోఁబాఠములుచెప్పి విద్యార్థులను తయారు చేయుచున్నారు. వీరి తండ్రి రామన్నగారు. తల్లి కామేశ్వరిగారు. వీరు కాశీలో పదిసంవత్సరములు తర్కశాస్త్రమును బాధాంతము గదాధరగ్రంథములు కర్ణాటసీతారామశాస్త్రులుగారి దగ్గఱచదివిరి. కలకత్తా, బరోడా, గద్వాల, కాశీమొదలైన గ్రామములలో పరీక్షనిచ్చియున్నారు. వీరికి "తర్కతీర్థః" అనియుపాధియిచ్చినారు. కలకత్తాలో వేదాంత శాస్త్రము ప్రస్థానత్రయమును, అద్వైతసిద్ధి గౌడబ్రహ్మానందీయమును, ఇంకను వేదాంత గ్రంథములను కాశీలో శ్రీద్రావిడ సుబ్రహ్మణ్య శాస్త్రులవారియొద్ద నధ్యయనము చేసినారు.

శ్లో॥ ఇమావధూవరౌ పాయాద్విధి విష్ణుశివారుణాః
దత్వాదీర్ఘాయు రైశ్వర్యశుభారోగ్యాణిసంతతం. 1.

శ్లో॥ స్వనామధారణాద్ధైమవతీ హైమవతీ వధూం
సత్యనారాయణ స్సత్యనారాయణమవత్విమం. 2.

శ్లో॥ శ్రీసీతాజయలక్ష్మ్యాశ్చ సత్యనారాయణస్యచ
పరస్పరానురాగోస్తు సీతారాఘవయోరివ. 3.

104. దేవరకొండ సోమనాథశాస్త్రిగారు.

వీరి నివాసస్థానము గోదావరి జిల్లా రాజోలు తాలూకాలోని వెలిచేరు. తండ్రి రామబ్రహ్మశాస్త్రిగారు. తల్లి శేషమాంబ. హరితస గోత్రము. ఆపస్తంబసూత్రము. యువసంవత్సర వైశాఖశుద్ధ త్రయోదశి జనన దినము.

శ్లో॥ యస్యాంగనామంగళ దేవతాసా
యస్యాత్మజః చేత్ జగతాంచ స్రష్టా
యస్యాగ్రజోభూత్ సురలోకరాజః
విష్ణుస్స్వయంయో వతుదంపతీసః. 1.

105. దేవరకొండ మాణిక్యముగారు.

క॥ శ్రీచెలువొందెడు గావుత
వాచాలత నొప్పఁగాత వరగుణమతులై
యీచిన్ని దంపతులు భువి
నాచంద్రార్కంబు శోభనలరెడిగాతన్. 1.

సీ॥ ఈవధూవరులకింపెనసి కృపాళుఁడై
రాయువిచ్చెడుగాక యలవిధాత
ఈవధూవరులకే యేవేళలందైన
నారోగ్యమిడుఁగాక యల విధాత
ఈవధూవరులకు నిలమీఁదఁదులలేని
యైశ్వర్యమిడుఁగాక యలవిధాత
ఈవధూవరులకు పెదముదం బొనరింప
నగుసంతునిడుఁగాక యలవిధాత

గీ॥ జననిజనకుఁడు తమ్ముఁగన్గొనివినోద
ములఁజెలంగఁగసంతానములఁజెలంగి
కలిమిమైవారివై వాహికములొనర్చి
యలరువటు పేరిఁబ్రోచుఁగాక లలిధాత. 2.

గీ॥ వద్దమన్నాటి కులవార్ధివనజవైరి
యైనశ్రీసత్యనారాయణాఖ్యునకును
నతనిసతి హైమవతికిని చతురమతిని
మూఁడుమూర్తులు సుఖమిచ్చి ప్రోచుఁగాక 3.

సీ॥ హైమవతీ వివాహాడంబరమువిన్న
గిరిపతికీర్తినగ్గింపరాదు
సీతావివాహప్రసిద్ధి నాలింపంగ
మిథిలాధిపునకున్న మెప్పులడఁగు
చెలఁగిశ్రీవిజయలక్ష్మీ వివాహముగన్న
పాలకడలిగుట్టు బయటబడును
యుమపేరరమపేర నొప్పునీకన్నియ
పెండ్లిపులోముని పెంపడంచు

గీ॥ నహహ! యిటువంటి పరిణయంబవని లేదు
సరసగుణగేయ! రాజాభుజంగరాయ
ధరణినిమబోలు మఱియొక ధన్యతముఁడు
గానఁబడఁడయ్య వినవయ్య కల్లగాదు. 4.

సీ॥ కవులసత్కారంబు గావించునెడనీకుఁ
గల్పవృక్షముసాటి గాదుముమ్మ
అన్నప్రదానంబు నాచరించెడు నెడ
నన్నపూర్ణమ్మ నీయంతగాదు

అందఱి నొకభంగి వరయుచో నికస్వీకు
  వసుధరైనను పాటివచ్చుటరిది
రమణీయమంది రారామ వైభవముల
  జంభాసురారినీ పాటిరాడు

గీ॥ వసుధసిరియున్నచోట వైభవములేదు
విభవముండిన సిరిలేదు విద్యలేదు
ఇన్నియును గల్గెనీపున్నె మేమొకాని
సరసగుణగేయ రాజాభుజంగరాయ. 5.

106. కట్టాపాపయ్య శాస్త్రిగారు.

శ్లో॥ " ప్లవంగవత్సరేదివ్యే మాఘమాసే జనిర్మమ
అసితే ప్రతిపద్యాఖ్యే శుభగ్రమాయుతేదినే
శ్రీమదుత్పలపాకాడు గ్రామేతుకతివత్సరాన్
నీత్వాపరోః రమతరం పట్టణం విజయాభిధం,
ప్రవిశన్ పాఠశాలాయాం కావ్యనాటకగ్రంథాదీనపఠం స్మృతిసం
గ్రహంపురాణాంచ కేషాంచిదచ్చిదగ్రాత్ష "

శ్లో॥ కల్యాణానామవాపః కవినగభిదురః వాంఛితార్థప్రదాతా
భూపుత్రీనేత్రయుగ్మోత్పల వికసన సంపూర్ణచంద్రః కృపావాన్
శత్రూణాంకాలతుల్యః సురనగసదృశోభక్తజాలస్యరామః
దంపత్యోస్సర్వకామాన్ ప్రదిశతుసతతంతాత వాక్యానువర్తీ.1.

శ్లో॥ శ్రీవాణీరుచిరాస్య పద్మమిహిరః పద్మోద్భవః శర్మదః
శ్రీవిష్ణుః కమలాపతి శ్శశికళాలంకార భృచ్ఛంకరః
దీర్ఘాయుష్యమహీపతిత్వ మహదైశ్వర్య ప్రదానక్షమాః
దంపత్యోశ్శుభదాభవంతు ఘుతరాంతాస్తాస్సదాదేవతాః. 2.

శ్లో॥ ఏకోగురు ర్నా కనుతే స్వభాయాంకళావివేకః కవిలేక ఏవ
భుజంగదేవస్య సదస్యనేషాః కళావదః స్సద్గురవః కవీంద్రాః 3.

శ్లో॥ బుధానాంబంధూనాం సపదివసతాం సర్వసుహృదాం
వివాహేస్మిన్ దివ్యాన్ వివిధబహుమానాన్ ప్రవితరన్
తరాంశ్రీమన్మంత్రి ప్రెగడఫణిరాట్ప్రభువరో
రసారామాకల్పంజయతు జగదానందజనకః 4.

107. ఆకెళ్లసోమనాథ శాస్త్రిగారు.

శ్లో॥ సకలజన నుతీనాం పాత్రముద్యద్గుణానాం
అపిచవినవనీరో పండితగ్రామణీనాం
అతధనదవిరాజత్సంపదా మాకరోయం
జయతిజగతిరాజ భుజంగరాట్పార్థివేంద్రః. 1.

శ్లో॥ తస్యపుత్త్రిమహాలక్ష్మి సత్యనారాయణోవరం
అన్యోన్యాసక్తమనసౌజీయాస్తాసంపదాన్వితా. 2.

108. పాపరాజు వెంకటకృష్ణరాయశర్మగారు.

వీరు శ్రీయాంజనేయ చరణారవింద సేవాభిరతులును, గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకా యెల్లమంద పురవాసులును, నార్వేల నియోగులు. కాశ్యపసగోత్రాపస్తంబ సూత్రపవిత్రులు. ఇరువది యెనిమిది సంవత్సరముల ప్రాయమిప్పటికి గలవారు. భక్తిరసప్రధానముగు కోటిలింగ శతకము, శ్రీజనార్దన శతకమును రచించిన సజ్జనవిధేయులు. ప్రస్తుతము కొవ్వలిగ్రామ పాఠశాలోపాధ్యాయులు. వేంకట్రాయ భద్రమాంబలకైదవ కుమారులును, చుక్కమాంబ, దమ్మక్కమ్మ శ్రీరామరాయహనుమంతరాయ కాళిదాస లక్ష్మణమంత్రుల సోదరులు.

శా॥ శ్రీరంజిల్లుసనంద నాదిముని లాశ్చరిగార రంగస్థలిన్
ధీరాగ్రేసరులైన వేల్పులను సందేహంబులేకుండఁగా
నారాధించిన యట్టిలీకవులునే డానంద భావంబులోఁ
బ్రేరేపించి వరాగ్రగణ్యులను సంప్రీతేచ్ఛవర్ణింతురా. 1.

శా॥ శ్రీనారాయణపాదసేవకరులున్ శ్రీలక్ష్మిచింతామణీ
గానాకారిణి శారదాంబ ధరగంగా దేవియున్ గౌరియున్
ధేనువ్రాతము దేవతాగణములున్ దీవింత్రునాగాంగనల్
సానందంబుగ నీవధూవరులకుద్యత్కీర్తిసంధిల్లఁగన్. 2.

సీ॥ శ్రీదేవిభూదేవి శృంగార సురటుల
వింజామరల్ పీమవింతగాను
సూర్యచంద్రాదులే సోదరులైనిల్చి
తమకార్యములవలెఁదలఁచఁగాత
హరిహరుల్ జంటగానానందములఁజేసి
పరగసంతోషముల్ సాగనిచ్చి
సురపతిగణపతుల్ సొంపుపెంపులమీఱి
కల్యాణరంగంబుఁగాచుచుండె

గీ॥ రంగుమీఱంగఁబండిత రాజకవులు
మంగళంబుగఁ గళ్యాణమంటపమునఁ
గొల్వుదీరినదంపతుల్ కోర్కెలెల్ల
నిచ్చిరక్షింప నీశ్వరు డెంతుమదిని
ప్రకటగుణసాంద్ర శ్రీభుజంగకవిచంద్ర ! 3.

సీ॥ పంచభూతంబు లీపలుమాటలిఁక నేల
నాయురారోగ్యభాగ్యంబులిచ్చు

సురబృందమదియెల్ల సొంపుసేమందునో
బలధైర్యముల పెంపు బాగనిచ్చు
ముని బృందములకీవిముమ్మారు సేమందు
మూలమంత్రంబులముద్దుఁదెల్పి
శాస్త్రవేత్తలపెంపు శాంతమే మందునో
ధర్మంబులేదెల్పి ధాన్యమిచ్చు

గీ॥ సత్యనారాయణాఖ్యుని సౌరుఁదెల్ప
ధాత్రినను పార్వతీధవునకైనఁ
దరముగాదమ్మ సీతాంబ ధరణిలోనఁ
దనరుమీకీర్తిచంద్రార్కతారకముగ. 4.

సీ॥ సత్యంబునకు హరిశ్చంద్రుండు సరివచ్చుఁ
జంద్రుండు సొగసుకు సమమువచ్చు
సుగుణసంపత్తిని సూర్యుండు సరివచ్చు
ధాటికి బలరాము సాటినొందు
పాండిత్యగరిమకుఫాలాక్షుఁడనవచ్చు
దానంబునంగర్ణు ధాటినొందు
కవితారసముఁజూపఁగాళి దాసనవచ్చు
ధర్మరాజుతో కీర్తిదనరవచ్చు

గీ॥ బుడమిలోమంత్రిప్రెగ్గడ భూసురాగ్ర
ణీభుజంగరాట్సుతయుఁదానింపుమీఱ
నిన్నువరియించెఁగైకొమ్మ నింద్రతుల్య
రమ్యగుణముఖ్య సత్యనారాయణాఖ్య 5

109. రాచర్ల వెంకటకృష్ణారావుగారు.

వీరి కాపురస్థలము గోదావరి జిల్లాయందలి గూటాల. తల్లిదండ్రులు నరసాంబా వేంకటరత్నార్యులు. వైదికులు. త్రిలింగనాడులు. ఆ 1894 సంవత్సరము నవంబరు 24 తేదిని జన్మించిరి. వీరు వ్రాసిన గ్రంథములు:—ప్రచండరాఘవము, శ్రీకృష్ణరాయ విజారము మొదలగునవి.

శా॥ శ్రీరంజిల్లసుధాబ్ధిలోఁ బొడమి రాజీవారి తోఁబుట్టువై
ధీరప్రజ్ఞభుజంగరాయ ఘనమద్ధిన్వేవలిన్ జూపిదృ
క్సీరేజంబులఁ గల్మలీను జయలక్ష్మింగొన్న నారాయణుం
డారోగ్యాదికముల్ వధూవరుల కత్యంతంబుఁ గూర్చుం గృపన్ 1.

ఉ॥ గోముననఁబన్ను గూర్చియతిఘోరతపం బొనరించు నార్యనా
సోమముఖిన్ మృగాక్షినతి సుందరగాత్ర విభూతిఁ గాంచి యా
హైమవతంబు నెంచిజడయందముఁ జూచి భుజంగరాయక
న్యామణిగా వరించు హరుఁడల్లవధూవరులం గృపంగనున్. 2.

చ॥ జిలిబిలితేనె మాటలను జిల్కకుఁ బల్కులు నేర్పువీణతం
త్రులు బిగియించి పాడుమ శ్రుతుల్ గమనించి భుజంగనాధు మే
ల్కొలుపుచు సత్యమే తనకు లోకముగాఁ గలముద్దులాడి ము
ద్దులదొరసత్యరూపుఁడు వధూవరులన్ దయనేలుఁగావుతన్. 3.

సీ॥ సద్గుణసంఘాత జనపాలసంభూత
కవితవిఖ్యాత మంగళము నీకు
విశ్రాణనోపేత విప్రకన్యాపూత
ఘననామసీతమంగళము నీకు
లలితతనూజాత లసదుత్తమప్రీత
కరజలజాతమంగళము నీకు

ప్రణుతబుధవ్రాతవర కటాక్షసమేత
కలుషవిఖ్యాత! మంగళము నీకు

సీ॥ శ్రీభుజంగరాయల తపశ్శ్రీఫలంబ
పుత్త్రపౌత్త్రాభివృద్ధిలోఁ బొలుపుగాంచి
సత్యవర్తనగమనించి సాధ్వివగుమఁ
జిరతరాయువు లొందు లక్ష్మీకటాక్ష! 4.

గీ॥ పరులఁగన్నట్టి బాలనీపాలఁబడియె
జవ్వనం బెల్లనీకుఁదాజన్నెగట్టె
నిన్నె సత్యంబుగాఁగోరెఁగన్నె మిన్న
బాళిమైనేలు కరుణాల వాలయింక. 5.

110. బొండాడ సూర్యనారాయణగారు.

వీరి నివాసస్థలము, విశాఖపట్టణము. తెలగాలు. తండ్రి కోదండ రామస్వామిగారు. తల్లివీరమాంబ. ఆ 1878 సంవత్సరము జూలై నెలలో జన్మించిరి. ప్రస్తుతము గంజాముజిల్లా బర్హాంపురము ఎగ్జిక్యూటివు ఇంజనీయరు ఆఫీసు హెడ్డుగుమస్తాగానున్నారు. వీరు రచించిన గ్రంథములు:—శ్రీచన్న కేశవశతకము, శ్రీజనార్దనచరిత్రము, శ్రీవేంకటేశశతకము, పట్టాభిషేక సంభాషణ మొదలైనవి.

సీ॥ శ్రీపద్మలోచనుల్ శ్రీపార్వతీశ్వరుల్
వాణీపితామహుల్ వసుధలోనఁ
గరుణతో నిర్వధూవరులకు దీర్ఘాయు
రారోగ్యసౌఖ్యాదులందఁజేసి
సతతంబుశ్రీ హైమవతిని, శ్రీవేంకట
సత్యనారాయణు సత్యవచను

రక్షింత్రు గావుతఁ బ్రఖ్యాతిబంధుమి
త్రాదులౌననుచుండనంత, ప్రథిత

గీ॥ పుత్త్రపౌత్త్రాదులనుగాంచి భూరిభాగ్య
గరిమశోభిల్లహర్షసాగరమునందు
నలశచీజంభభేదులట్లలరి, యెపుడు
వరలుచుండెదరిన్వధూవరులు కరము. 1.

ఆ॥ పెండ్లికొమరునందుఁ బెండ్లికూఁతురు మిన్న
యందు విష్ణుకళయు హరిసతిధూటి
కళయునుండు ననుచు గ్రంథరాజములలోఁ
బెద్దవారు నుడువవింటిమి గద. 2.

ఉ॥ కావునసద్వివాహములఁగన్నులు పండువుగాఁగఁజూడఁగాఁ
బోవుజనావళుల్ శుభముఁబొందుట చోద్యమె? మేల్మికార్యముల్
భావుకలీలనై జరుపువారలి ధన్యులుగారె? వారలన్
గావముకుందుఁ డెల్లపుడు గంకణమున్ ధరియింపఁడే? కృపన్ 3.

ఉ॥ వారని పేర్మితోడ సిరివల్లభుఁ డెప్పుడుఁ బ్రోచుఁ గావుతన్
సారవిచారుని న్విబుధపారస నూరునిధీరునిన్మహో
దారుని శూరునిన్ దురితదానవశౌరి విచారశేముషీ
దూరుభుజంగరాట్టు బహుదూరుని నార్యజనోపకారినిన్. 4.

కం॥ ఏలూరిపుణ్యమేమో
వాలాయంబితని కీర్తిసరదీప్తులచే
మేలొంది యూరులన్నిటి
నేలెడిఁగద కాకయున్న నేలూరగునే! 5.

111. నూతలపాటి వసంతముగారు.

క॥ శ్రీయును శౌర్యము ధైర్యము
నాయువుఁబూర్ణముగనొసఁగి యానందముతో
న్వాయువు ప్రాణముగాఁగల
యాయీశ్వరుఁ బ్రోచు పతిని ననవరతంబున్. 1.

క॥ భోగమునవింద్రుకంటెను
రాగముకిన్నరులకంటె హారిగనొప్పున్
త్యాగముపూర్వేశకంటెను
నాగేంద్రులకంటెఁగాంతి నయముగనొప్పున్. 2.

క॥ మన్మధునికంటెసేర్పరి
మన్ననయావిష్ణు కంటె మతిమిక్కుటపశా
సన్నముగు నడుము మిక్కిలి
వెన్నునిదిలకించు దేహమేర్పడియుండన్. 3.

క॥ హైమవతిఁబోలు బాలయు
దమయంతిని బోలుచక్కదనములయంగున్
ఆమన్మథ భార్యనుతా
నామంబుగణించు నన్ని విషయములంగున్. 4.

క॥ ఈదంపతులను దేవత
లందఱును బ్రోచుననవరతం బిద్ధరలోన్
మీదండన లేకుండఁగ
వేదంబుల తెల్పిబ్రోవు వేదాధ్యయనా 5.

క॥ హరిహర బ్రహ్మములందఱు
నరరాజగునట్టి మంత్రిప్రగడ భుజగరా

యురుమహీభర్తను శేనిని
నరపదిమోములవేలుపు రక్షించుధరన్. 6.

క॥ నూతలపాటివసంతము
ఖ్యాతిగనీపద్యములను గట్టైనుతప్పుల్
చాతుర్యవిహీనతచే
మాతప్పులు దిద్దుఁడయ్య నరనాధమణీ. 7.

112. ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులుగారు.

వీరి నివాసస్థలము కృష్ణామండలములోని విజయరాయి అనుగ్రామము. వైష్ణవబ్రాహ్మణులు. శ్రీవత్సగోత్రులు. ఆపస్తంబసూత్రులు. తండ్రి అప్పన్ నైనారాచార్యులుగారు. తల్లి కృష్ణమాంబ. సర్వజిద్వత్సర వైశాఖ బహుళ పంచమి జన్మదినము. వీరికి ఆంధ్రగీర్వాణములయందు మంచి సాహిత్యము కలదు. సంస్కృత వ్యాకరణమునఁ బ్రవేశముకలదు. రెండు భాషలయందును గవిత్వము చెప్పఁగలవారు. వీ రాంధ్రమున, 1 సంస్కృత శబ్దప్రవేశము, 2. సంస్కృతశబ్దసుబోధము, అనువ్యాకరణ గ్రంథములును, 3. సావిత్రీవిజయము అను నాటకమును రచించిరి.

శ్లో॥ శ్రీమన్మైత్రధిలరాజదత్త మమితానందాస్పదంజానకీ
పాణింమంగళరంజితం సపులకం గృహ్ణన్ ముదారాఘవః
శ్రీమద్ధైమవతీ కరంభుజగరాడ్దత్తంశుభైరావృతం
స్వీకుర్వంతమతి ప్రభంసమవతాచ్ఛ్రీ సత్యనారాయణం. 1.

శ్లో॥ లక్ష్మీతాండవరంగ మందిర తలేశ్రీవత్సమన్యాటివం
శాబ్దౌజాతమమందసుందరమముం పూర్ణేందు మానందదం
శ్రీమద్వేంకట సత్యపూర్వక లసన్నారాయణాభిఖ్యకం
బాలంహైమవతీ యుతంకమలజాదేవీసదారక్షతాత్ 2.

శ్లో॥ మంత్రిప్రెగ్గడ వంశదీపకమణే ర్భాషాంబికాసేవకాత్
రాజోత్తంసభుజంగరాయ సుధియో జాతాంసుశీలాన్వితాం
బాలాంహైమవతీం సతీంసువర సంయుక్తాంవవోఢామిమాం
సీతాహైమవతీం తథావిజయలక్ష్మీ చానతాన్నిత్యశః. 3.

శ్లో॥ దేవీవారిజ సంభవా సకలదేవా ధీశ్వరః కేశవ
శ్రీగౌరీశ దధీశ్వరశ్చ మహితా వాణీచధాతా తథా
అస్యైమంగళదాస్సు రాస్సతతమిద్ధా యుష్యమారోగ్యసం
పత్తింసద్ధనధాన్య వృద్ధిమతులాందత్తాత్రధాసుప్రజాః 4.

శ్లో॥ దేవాస్తోషము దీరయంతు సకలా భూదేవతాశీః క్రియా
నిత్యాసత్యఫల ప్రదావిజయతాం మాంగళ్యముజ్జృంభతాం
గేహేస్మిన్ననయోర్ధ నంచభవతాదప్పాధికాస్సుప్రజా
ఆరంభాశ్చ సదాయతి ప్రచురతామాలంబిషీరన్ సదా. 5.

ఉ॥ శ్రీయుతుఁడై పయోధి నతిశీతల శుభ్రభుజంగశయ్యపైఁ
గాయముఁజేర్చి భక్తజనకామితముల్ సమకూర్చుచుండునా
కాయజుదండ్రి గోరికల గల్గున ట్లెను గూర్పియిచ్చుచుం
బాయక గాచుఁగాత మనబాలకదంపతులన్ ముదంబునన్. 6.

ఉ॥ శ్రీలసమానమై వెలుఁగఁజేకొని జానకిపాణిపంకజం
బాలలితాంగి తోడమణి భాసుర పీఠమునన్ ముదంబులో
లీలసుఖోపవిష్టుఁడగు శ్రీరఘురాముఁడు సంపదిద్ధయా
లాలసుఁడైవధూవరుల రంజిలఁజేయుతనిష్టదాతయై 7.

ఉ॥ యామునసైకతంబుల నహర్నిశముం దగసంప్రవృద్ధమై
ప్రేమలు పొంగఁగా సరసరీతులఁగ్రీడలనుండు రాధికా

కాముకుఁడీవధూవరులఁ గాచి పరస్పరమందు తోషముల్
కామమువిూఱఁ జేరి యొసఁగం బొసఁగించి రయానఁ బ్రోచుతన్ 8.

ఉ॥ భూములనుండు నప్పుడల పూతవరాహము వారులందుశో
భామలమీనముం గిరుల భాసురరూపుఁడు నారసింహుఁడున్
సామయికంబుగా నితరసర్వవసుంధర వాసుదేవుఁడున్
సేమముఁగూర్పఁగానగుచు శ్రీపతియీ మిథునంబునోముతన్ 9.

ఉ॥ శ్రీసుతుఁడారతీసతిని శ్రీలు జెలంగఁగఁ బెండ్లియై సదా
భాసురమూర్తులౌ విబుధ వర్యులమధ్య మెలంగఁ జూచియా
శ్రీసతియున్ దదీశుఁడును జేరలఁబోలెడు కంటికోనలం
బూసల పేర్లు నానిడుచు పూతసుదృష్టులు వీరిఁగాచుతన్. 10.

113. మరింగంటి చక్రాచార్యులుగారు.

వీరి నివాసస్థానము కృష్ణాజిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట. నర్సారావుపేట రాజాగారి యాస్థాన విద్వాంసులగు శ్రీమత్తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకటరామ నృసింహాచార్యులవారి శిష్యులు.

క॥ శ్రీరామకరుణచేతను
భోరాజామంత్రి పెగడ భుజగేశ్వరయీ
వారాసియుక్త ధరణిని
ధారాళము వెలయునీదు ధామయశంబుల్. i.

క॥ హరియును హరుఁడు విధాతయుఁ
దిరముగ లక్ష్మియు సరస్వతియు శాంభవియున్
వరనూత్న వధూవరులను
మురియుచుఁ బాలింత్రు గాత మోదముతోడన్. 2.

గీ॥ ఆయురారోగ్యమైశ్వర్య మష్టపుత్త్రి
బహుధనంబులు భోగముల్ బలుతెరఁగుల
ముదమునసమానరాజ్యముల్ పొసఁగనిచ్చి
సురలురక్షింతు రీవధూవరుల నెపుడు. 3.

క॥ ఏలూరు పట్టణంబున
వాలాయము జరుగునీవివాహాంచితు శ్రీ
లీలాయుత దంపతులను
హేలాగతి నేలు యాదవేంద్రుఁడు పేర్మిన్.

114. నందూరు శేషాచార్యులుగారు.

వీరి నివాసస్థలము కానుమోలుపురము. శ్రీవైష్ణవ బ్రాహ్మణులు. అపస్తంబసూత్రులు. కౌశికసగోత్రులు. తండ్రినరసింహాచార్యులుగారు. తల్లి లక్ష్మణాంబ. వికృతిసంవత్సర నిజభాద్రపద శుద్ధ ౧౦ మంగళవారము జన్మదినము. వీరాంధ్రమునందే ప్రవీణతగలవారు. సంగీతమునందుఁగూడ నించుక పరిచితిగలదు. వీరు రచించినగ్రంథము :—1. రుక్మిణీపరిణయనాటకము. ఈనాముల వగైరా జీవనముగలవారు.

సీ॥ వైకుంఠవాసుని వక్షస్థలంబున
నిందిర యొందాక యింపుమీఱు
పశుపతిమేనిలోభాగంబుఁ గొన్నయా
పార్వతి యొందాక పరిఢవిల్లు
పద్మగర్భుని ముఖపద్మంబుచెంతను
భారతి యొందాక ప్రబలుచుండు
పాతాళమువనుండి ఫణిరాజుసొంపుగా
నిలభార మెందాక నెసఁగుచుండు

గీ॥ పృథివినందాకరయైశ్వర్యవృద్ధిఁజేసి
పాడిపంటయు భాగ్యంబుబాగుమీఱ
హైమవతిసత్య నారాయణాఖ్యులకును
దనరఁజేయుతనాచంద్ర తారకముగ.

115. కొదమగుండ్ల కేశవాచార్యులుగారు.

వీరినివాసస్థానము నెల్లూరుజిల్లాలోని కాంచనూరివారి అగ్రహారము. బంధకవిత్వమునందు నేర్పరులు.

నాగబంధము.

చ॥ నరఖగరాజవీర హరవారణ రక్షరమావధూసహా
పరకులభావతార రతపాతకహ్వ్రజ సుందరీరతా
స్థిరభువనేశఘోరశరదీర హరస్తుతభాగభాహరీ
పరమదహారహీంగశర పారదసద్యశశైలధారణా. 1.

ఉ॥ శ్రీకమలామనోబ్జవిలసీకృత భానువిలాసమూర్తివై
పీకతొయేలురాజ్యపురి వీధ్యవిశత్సువిలాసమూర్తివై.
శ్రీకరమంత్రిపెగ్గకుల సింధుశశాంకుభుజంగరావు ను
శ్లోకునకిష్టకామ్యము ఘసింపఁగృపామతిఁ బ్రోతె శ్రీపతీ 2.

ఉ॥ శ్రీధరుఁడార్తిభంజనుఁడు సింధుమదాంధవిదారి భక్తహృ
ద్వృందమిళిందభాక్ త్రిదశబృంద సదానుతనందనందనా
నందవిలాసుకంజనయ నాంచిత హేమవతీసతీద్యకున్
సాదరమొందరాజ కులసాత్వికుఁ దమ్మునినిచ్చుఁగావుతన్. 3.

116. సేనాధిపత్యం వేంకటనరసింహాచార్యులుగారు.

వీరి నివాసస్థానము ఖాశింకోట. జనకులు శేషాచార్యులుగారు. యువ సంవత్సర శ్రావణ శుద్ధవిదియా గురువారము జన్మదినము. వీరు జానకీపతి శతకమును వ్రాసియున్నారు.

శా॥ శ్రీరాజాబిరుదాభిరాముఁడయి యక్షీణప్రతాపాఢ్యుఁడై
పారాపార విచారధైర్యఖనియై సంగీత సాహిత్యవి
స్తారోదారనిరూఢతత్వనిధియై ధర్మస్వభావప్రభా
గారుండైన భుజంగరాయ విభుసింగాకుత్థ్సుఁడేలుంగృపన్. 1.

క॥ భాసురలీలన్ హైమవ
తీసీతావిజయలక్ష్మి దివ్యవివాహం
బాసీతాకళ్యాణము
వాసింగను గాత భక్తవత్సలు కరుణన్ 2.

మ॥ వరభూపాల కిరీటరత్నవిలసత్పాదాంబు జద్వంద్వుఁడీ
శ్వరకోదండ విఖండనుండు ధరణీ జాతాసమేతుండుభా
స్కరవంశోద్భవమండనుండు కరుణాస్వాంతుండు శ్రీరాజశే
ఖరుఁడౌరాఘవుఁడివ్వధూవరుల వేడ్కంబ్రోవుతన్ నిచ్చలున్ 3.

చ॥ ప్రమథగణంబు లెల్లెడలఁబ్రస్తుతులుందగఁజేయుచుండఁగా
నమరవరుల్ మునుల్ గొలువనద్రిజకున్ ఘనరామతత్వమున్
ప్రమదముమీఱఁదెల్పినిజ భక్తులకోర్కులనెల్లఁదీర్చుశ్రీ
హిమగిరి కన్యకారమణుఁడేలుత దంపతులం గృపామతిన్. 4.

సీ॥ సరసిజాప్తునిరాణి ఛాయాసమానవై
విఖ్యాతినలరుమా విజయలక్ష్మి

అత్రిమానినుపత్ని యనసూయ పోలిక
విఖ్యాతినలరుమా విజయ లక్ష్మి
పురుహూతుసతిశచి పోలుపునరాజిలి
విఖ్యాతినలరుమా విజయలక్ష్మి
శ్రీరామదేవి యాశ్రీజానకీ భాతి
విఖ్యాతినలరుమా విజయలక్ష్మి

గీ॥ వినుతచరితవుగమ్ము శ్రీవిజయలక్ష్మి
వినతులౌపుత్త్రులను గనువిజయలక్ష్మి
విమలకీర్తిని నలరుమా విజయలక్ష్మి
విజయలక్ష్మిని బోలుమా విజయలక్ష్మి. 5.

గీ॥ వడ్లమన్నాటి వంశపావనుఁడు ఘనుఁడు
ప్రథితవేంకట సత్యనారాయణుండు
శ్రీవిజయలక్ష్మి హైమవతీవధూటి
తోడసౌఖ్యంబులను దులఁదూఁగుఁగాత. 6.

117. కందాడ నరసింహాచార్యులుగారు.

క॥ "శ్రీకందాళ కులాబ్ధివి
భాకరరామానుజార్య పాపాత్రలని
ర్భీకులుత త్తనయులు నా
శ్రీకర శ్రీ శ్రీనివాసు శేఖరులరయన్. 1

క॥ శ్రీమంగళగిరియనునొక
భూమాన్వితదివ్యదేశ భూషణమొప్పన్
శ్రీమన్నరహరినిచ్చలు
కామితములొసంగు పానకము గ్రోలునటన్. 2.

క॥ ఆసులలితదివ్యస్థలి
వాసులుకందాడవారు వాధూలులునై
భాసిల్లుచుందు రెపుడును
భాసురతీర్థకార పరమగురువులై." 3.

చ॥ మెల్లనిలేటమాటలును మేలొనగూర్చుమనంబు నెల్లరం
జల్లఁగఁ జూచుచూడ్కియును జాలినవిద్యయు సచ్చరిత్రముం
గొల్లగనచ్చునై సకల కుంభినినిండిన కీర్తియున్ రమా
వల్లభుసత్కటాక్షమున వాటిలెనమ్మక చెల్లమీకిలన్. 1.

శ్లో॥ ధనకనకసమృద్ధిః ధాన్యమైశ్వర్యవృద్ధిః
యువతిజనసమృద్ధిః పుత్త్రపౌత్రాభివృద్ధిః
పరిజన పరివృద్ధిః కౌశలంధర్మవృద్ధిః
తవభవతుసమస్తం శాశ్వతం మంగళంచ 2.

118. కోగంటి లక్ష్మీనరసింహాచార్యులుగారు.

వీరు శ్రీరామానుజ మతస్థులు. శ్రీవత్ససగోత్రులు. వేంకటాచార్య పుత్త్రులు. శరీరమాత్రభేదముగలవారై శ్రీమాన్ శ్రీ సముద్రాల అప్పలాచార్యులవారును వీరును గలిసి యొకచో భాషాభ్యాసము గావించి యొకచో నవధానక్రమము గ్రహించి ప్రస్తుతము గ్రంథరచనకుంగడంగియున్న వారు. వీరి నివాసము కాకినాడ జగన్నాథపురము. వీరి యశోలతలోకము నావసింప నిప్పుడిప్పుడె జివురుపెట్టుచు సాగుచున్నది. వీరి విషయమై శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రిగారును, కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారును సదభిప్రాయములను వెల్లడించి యున్నారు. శృంగారకవి సర్వారాయఁడుగారియొద్ద వీరు విద్యాభ్యాసము చేసియుండిరి.

శ్లో॥ శ్రీమద్ధైమవతీభుజంగతనయా శ్రీ సత్యనారాయణా
భిఖ్యాతార్జున నవ్యదంపతి దిదృక్షా కౌతుకాదాగతైః
కృష్ణోయచ్ఛతు భూరిసంపదధి కారోగ్యాద్యమీభ్యాంముదా
విప్రాశీర్వచనాత్మకోభుజగ రాడ్గేహస్థితాభ్యాంసదా 1.

మ॥ తలిదండ్రుల్ ధనదీయసత్క్రియల మోదంబందగానత్తమా
మలుగర్వింపఁగ బంధుమిత్రములు సమ్మానింపగా మెచ్చఁగాఁ
జెలియీ హైమవతీకుజా విజయలక్ష్మీ దేవితోఁగూడిభా
సిలుమాచంద్రదినేశతారకముగా శ్రీసత్యనారాయణా. 2.

మ॥ కులధర్మంబులు నిత్యధర్మములుగా క్రమ్మిధ్యగాఁబెద్దవా
రలవాక్యంబులు వేదవాక్యములుగా రాజాంకుఁడివ్వేల్పుగాఁ
జెలియీ హైమవతీకుజా విజయలక్ష్మీదేవితోఁగూడిభా
సిలుమాచంద్రదినేశతారకముగా శ్రీసత్యనారాయణా. 3.

మ॥ పినవాఁడంచునుదోడివారలు, బుధుల్ విద్వాంసుఁడేయంచు, వై
తనికుల్ కేవలధర్మరాజనుచుఁ, బుత్త్రిప్రాయుఁడంచుంబరాం
గనలేవేళనునిన్ను మెచ్చుకొనమెల్లం జాలుమీమించుమిం
చినయీ హైమవతీ సతీయుతుఁడవై శ్రీసత్యనారాయణా. 4.

మ॥ బలిమిన్ బంధుసుహృజ్జనాదరమునన్ భద్రక్రియా దక్షతం
జెలిమిన్ శాంతమునన్ దయారసమునన్ శిష్టవ్రతాసక్తిని
శ్చలభక్తిందగుదానధర్మములనా చంద్రార్కమున్ మించిభా
సిలెడున్ హైమవతీకుజావిజయ లక్ష్మీదేవి ప్రాణేశుతోన్. 5.

మ॥ వెలయుంగాత సమస్తసౌఖ్యములతో విజ్ఞానసంపత్తిలోఁ
జెలఁగుంగాతనుబుత్త్రరత్నములతో శ్రీమించుభాగ్యమ్ముతో

నలరుంగావుత కీర్తిచంద్రకళలతో నాచంద్రతారార్కమున్
మెలఁగుంగావుత భర్తతో విజయలక్ష్మీదేవి ఛాయాకృతిన్. 6.

119. చిలకమర్తి యెంబెరుమానాచార్యులుగారు.

వీరి ప్రస్తుత నివాసస్థలము ఏలూరు. జననము రక్తాక్షిసంవత్సర శ్రావణ బ॥ ౧౧ శుక్రవారము. విద్యాప్రారంభము యువసంవత్సర చైత్రమాసములో వీరితండ్రిగారియొద్ద భారవికావ్యమును జదువుకొని మాఘకావ్యమును, నైషధమును పురాణపండమల్లయ్య శాస్త్రిగారియొద్దఁ జదివిరి. బ్రహ్మశ్రీవాజపేయ యాజుల సోమనాథశాస్త్రులవారియొద్ద సిద్ధాంతకౌముదిఁ జదివి యనంతరము లౌకిక వ్యాపారవశ్యతనుబట్టి వైద్యవిద్యయందు వైద్యశాస్త్రాభి ముఖ్యములగు చరకాదిభావ ప్రకాశాంతము వఱకుఁగల గ్రంథములను, సింధూరాది రసోను కల్కరసాయనాది తంత్రముల నభ్యసించియున్నారు. వీరిపూర్వికులు ఆశ్వలాయన ఋషితుల్యులు. ఆశ్వలాయన సూత్రులు. వీరి పితృపితామహప్రపితామహులు రంగాచార్యులవారను పట్టాభిరామాచార్యులవారు. తండ్రి పట్టాభిరామాచార్యులవారు. శ్రీవైష్ణవబ్రాహ్మణులు. జన్మస్థానము కృష్ణాజిల్లా తణుకుతాలూకా తాడిపల్లు.

ఉ॥ శ్రీయువతీలలామయనఁ జెల్వువహించిభుజంగరాయగ
ర్భాయతరత్నమైయలరు హైమవతిన్వరియించె సత్యనా
రాయణుఁడీవధూవరుల ప్రాభవమొప్పఁగ నేలుసత్యనా
రాయణుఁడెల్లభంగులఁజిరాయువొసంగుమ సర్వకాలమున్. 1.

120. నల్లాన్‌చక్రవర్తుల పట్టాభిరామాచార్యులుగారు.

వీరి నివాసము గుండుగొలను. ప్రస్తుతము ఏలూరు. శ్రీవైష్ణవులు. ఆపస్తంబసూత్రులు. కౌశికగోత్రులు. కీలకనామసంవత్సర ఆషాఢశుద్ధ ౫

బుధవారము జననదినము. ఆంధ్రగీర్వాణములయందును, యజుర్వేదము నందును, స్వమత గ్రంథములయందును పాండిత్యముగలవారు. ఇదివరలో చేసిన తెలుఁగు గ్రంథములు:—శ్రీరంగనాథజనార్దన మాహాత్మ్యము, సప్త గ్రహకూట చరిత్రము, మొదలగునవి.

సీ|| శ్రీరమారమణుఁడా శ్రితజనావనధుర్యుఁ
డభయంబొసంగు మీకనవరతము
పశ్యల్లలాటుండు భక్తసంత్రాణుండు
విజయంబొసంగెడు వేడ్కతోడ
వాక్సతీజాని సద్వాక్యజాలములైన
శాస్త్రచయంబుల సర్వమొసఁగు
హైమవతీవాణులబ్జాలయయుమిమ్ము
ననయంబుఁబ్రోచెద రతిముదమున

గీ|| మంత్రిపెగడకులాంబుధి మహితచంద్ర
భూతలేంద్రాధినాథ భుజంగరాయ!
విబుధసంసదియందు నీవినయమహిమ
నెంచశక్యంబెయహిలోక నేతకైన. 1.

ఆ|| రాజరాడ్భుజంగరావు పుత్రిక హైమ
వతియనంగనొప్పు వారిజాక్షి
ననుగుభర్తయైన యాసత్యనారాయ
ణాఖ్యవరునకొసఁగె నసురులలర. 2.

క|| వారివివాహోత్సవమున
వారిజభవభవసమురారి వర్గంబెల్లన్
సారమతి నాశిషోక్తుల
వారలనాశీర్వదించి వచ్చిరివేడ్కన్. 3.

ఆ॥ అవనిసురలు వారియాస్థానమందున
వేదవాగ్ధురీవివేక ఫణితి
నఖిలసంపదలను వాయురారోగ్యులై
చంద్రసూర్యులట్లు చందమొంది. 4.

ఆ॥ ఉండఁడనుచుఁ బల్కనుత్సాహమునవార
లొసఁగినట్టి శాల్వులసదృశముగఁ
గొనుచు వేగిరంత కోర్కెలుసమకూర
బ్రహ్మవాదులెల్ల సమ్మదమున. 5.

121. మల్యాల వెంకటరావుగారు.

గీతమాలిక.

పరమభక్తితత్పరుఁడైన ప్రభువరుండు
రాజబిరుదాంకితుఁడు కవిరాజరాజు
మంత్రిపెగ్గడ వంశసంభవుఁడునైన
శ్రీభుజంగరాట్ప్రభునకుఁ జెన్నుమీఱ
నుదయమందితిననుమాట మదినినిల్పి
పుట్టినింటికి మఱియునీమెట్టినింటి
కినియశంబును గీర్తియు ఘనులుపొగడ
నూర్జితంబుగసమకూర్ప నుత్సహించి
పరమపావనచరిత్రవై పరిఢవిల్లి
“కరముబట్టెడువేళ నా కాంతుతోడ
ధర్మమునకుసంతతికిని నిర్మలంపు
బ్రహ్మచర్యసంపత్తికిఁ బరువిఁగోర
ననివచించితి” వనుమాట ననవరతము

స్మరణఁజేయుచుఁ బతిపూజసలుపుచున్న
హైమవతియను పేరు నీకమరియుంట
నిక్కముగు హైమవతియని నీదుమగఁడు
తలచుకొనునట్లుచరియించు ధన్యచరిత!
సత్యనారాయణుండునీ సఖుఁడుగాన
నాతఁడును బేరునకుఁదగి యమరుఁగాదె
యిరువు రనురాగమునను జరించునట్లు
లాయురారోగ్యవంతులై యమరునట్లు
దీవనలొసంగి కాపాడు దివ్యమూర్తి
కరుణతోడుతఁ బ్రోచు శ్రీకాంతుఁడెపుడు.

122. పుత్రేపు నాగభూషణముగారు.

వీరి నివాసస్థలము ఏలూరు. తండ్రి వేంకటసుబ్బరాజు మంత్రిగారు. తల్లి శేషమాంబ. ఉపాధ్యాయులు. వయస్సు ఇప్పటికి 22 సంవత్సరములు. ఆర్వేల నియోగులు. వెలనాటిశాఖ. ఆపస్తంబసూత్రము. యజుర్వేదము. పరాశర్యసగోత్రులు. వీరిచే రచియింపఁబడిన గ్రంథములు:—1. రసభావనాయికా సాంప్రదాయము, 2. దాసపోషక శతకము, (అచ్చుతయారైనవి) 3. అభినయచూడామణి, 4. శ్రీనివాస కళ్యాణము, 5. బిల్హణీయము, (ఇవి రెండును నాటకములు) 6. బల్ టిక్కురురావు ఫార్సు, 7. డంబాచారి ఫార్సు, 8. శ్రీయాళోపాఖ్యానము, 9. సీతాకళ్యాణము, 10, మార్కండేయచరిత్ర, 11. విప్రనారాయణచరిత్ర, (హరికథలు) 12. నాగభూషణశతకము, 13. భర్తయోగరహస్యము, 14, సామాన్య సాంప్రదాయము. 15. భరతరసకుసుమము. 16. భరతనృత్యావళి.

శా॥ శ్రీకారుణ్య గుణాభివృద్ధియశమున్ క్షేమంబు ప్రేమంబునున్
రాకానందము నాయురున్నతియు సామ్రాజ్యంబు పూజ్యంబుసం

స్తోకంబున్ శశిభానులుండు వఱకున్ శోభాయమానంబుగా
శ్రీకన్యామణిప్రోచు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్. 1.

శా॥ శ్రీకళ్యాణసమస్త వైభవములన్ శ్రేయంబు న్యాయంబును
శ్లోకత్వంబును నిత్యసత్యనియతిన్ సుజ్ఞానమున్ మానమున్
సాకల్యంబభివృద్ధిఁజేయుచు మహాసంతోషముల్ గూర్చియా
శ్రీకంఠుండును ప్రోచు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్ 2

శా॥ త్యాగంబుంగుల శీలధర్మము మహాధైర్యంబు స్థైర్యంబునున్
రాగంబున్ ఘనశాంతవృత్తి జయమున్ రమ్యంబు సౌమ్యంబునున్
భోగంబున్ వరపుత్త్రసంతతియు సంపూర్ణంబుగానిచ్చియా
శ్రీగౌరీసతిప్రోచు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్. 3.

శా॥ ప్రాపైబాంధవకోటి విప్రగణముల్ పౌరోహితుల్ స్నేహితుల్
దాపైపండితసత్కవీంద్ర తతులుందండోపతండంబుగాఁ
గాపైనిత్యము గొల్చుచుండఁగ మహాకళ్యాణముల్ గూర్చియా
శ్రీపద్మాక్షుఁడు ప్రోచు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్. 4.

శా॥ సేవింపంగను యాచకావళి భటుల్ శ్రేష్ఠంబుగా నెప్పుడున్
దీవింపంగను వంది మాగధబుధుల్ దివ్యప్రకారంబులన్
జీవింపంగను భూతలంబునఁ జిరంజీవిత్వమున్ గూర్చియా
శ్రీవాగీశ్వరి ప్రోచు హైమవతినిన్ శ్రీసత్యనారాయణున్ 5.

123. గుడిగుంట లక్ష్మీపతిగారు.

ఉ త్ప ల మా లి క

శ్రీయనువాణిచేరిన విశేషయశమ్ము ప్రతిష్ఠనమ్ములన్
ప్రోయఁగ సర్వమంగళ సమున్నతినొందెడి పూన్కి సత్యనా

రాయణరావు హైమవతిరాజ ముఖిన్ నిగమోక్తప్రక్రియన్
జాయగఁదాకర గ్రహణసల్పి సుమంగళసూత్రధారిణిన్.
జేయఁగ వేదమంత్ర విధిజేరినయట్టి త్రయస్త్రికోటిసం
ఖ్యాయతవేల్పులైహికసుఖమ్ములనెల్ల నొసంగుచున్ సదా
శ్రేయము సత్యభాషణము శీలసుభూత దయాప్రశస్తిదీ
ర్ఘాయువులిచ్చి దంపతుల రక్షణజేతురహర్నిశమ్ములన్ 1.

సీ|| తొలిపల్కు విధినిదాఁబోయ్యాలిబెండ్లాడె
బ్రహ్మప్రోచును సతీపతులనెపుడు
ధర్మసంసిద్ధికై తరుణినిజేపట్టె
మాపతిప్రోచుదంపతుల నెపుడు
అష్టసంపదలకైయతివను గైకొనె
ధూర్జటిప్రోచు వధూవరులను
సంపూర్ణతజెలంగ సతిగూడెభూతసం
తతిప్రోచు జాయాధిపతుల నెపుడు

గీ|| హైమవతి సౌఖ్యములఁ గూర్చునల్లపతికి
సత్యనారాయణుఁడు ప్రోచుసతిననిశము
హైమవతి సత్యనారాయణాఖ్యనంప
తులకుసుఖములు కరతలామలకమిలను. 2.

సీ|| సర్వమంగళములు సమకూరుననుటకు
సర్వమంగళయుత సతియెసాక్షి
సతిపతు లనురాగయుతులౌదు రనుటకు
సమరూపప్రాయశీలములెసాక్షి
బహుసుపుత్రధనమ్ముఁబడయుదు రనుటకు
ననుకూలదాంపత్యమగుటెసాక్షి

ఇహపరసుఖపూర్తి సైనయుందురనుటకు
జ్ఞానసత్పాత్రి సంగతియెసాక్షి

గీ॥ ఇట్టిసాక్ష్యములెన్నెని యేకరీతి
భావిఫలనిశ్చయాహ్లాదపటిమఁగొలుప
హైమవతి సత్యనారాయణాఖ్యదంప
తులు మహాభోగములను వర్ధిలుదురిలను
వర్ణమన్నాఁటి వంశదీపకులనంగ
మంత్రిప్రెగడ సువంశపావనులనంగ. 3.

క॥ ధర్మార్థకామమోక్షము
లర్మిలినొసఁగూర్చి చిరతరాయుష్యమ్మున్
నిర్మలదేహారోగ్యము
చర్మాంబరధరుఁడొసంగు సతిపతులకిలన్. 4.

మ॥ శ్రుతులందల్పెడిసుస్వరోక్త మహాదాశీర్వాదమంత్రాన్వయో
న్నతిచే సత్ఫలదాయకమ్మయి మహానందమ్ముఁజేకూర్పదం
పతులత్యుత్తమ ధర్మమార్గహితులై వర్తించి సచ్చింతనా
రతినిండేలి సుఖింపుచుందురతి దీర్ఘాయుష్యతన్ ధీరతన్. 5.

124. శ్రీపతి నరసింహారావుగారు.

సీ॥ శ్రీరాజరాజ రంజితపండితసమాజ
అర్థికల్పకభూజ యాంధ్రభోజ
మంత్రిప్రెగడవంశ మహితోదధిశశాంక
కవిపండితప్రశంస ఖలవినాశ
నిజరూపజితమార సుజనసంఘాధార
యలఘుమహోదార యబ్ధిధీర

అవధారుదేవనే నాశీర్వదించెద
నీవధూవరుల నాకిమ్ము ముదల

గీ॥ నీదయామృతనిష్యంది నీకృతావ
గాహనంబునగాదె యీ దేహయాత్ర
గడుపుచున్నాఁడదిన మొక్క గడియఁబోలె
సరసజనభాగధేయ భుజంగరాయ. 1.

ఉ॥ ఆయతకీర్తిశంకరుఁడు నార్య సరస్వతి యున్న జాండుల
శ్రీమయుతుఁడైన శ్రీహరియు క్షేమదమైన కటాక్షవీక్షలన్
యేయెడ నీవధూవరుల నీక్షణ సేయుచుఁ బుత్రపౌత్రది
వ్యాయురఖండసౌఖ్యముల నర్థిలఁజేయుత నెల్లకాలమున్. 2.

125. మల్లాది వేంకటసుబ్బారావుగారు.

వీరి నివాసస్థలము గోదావరిజిల్లా ధవళేశ్వరము. జననము, 25-12-1894 సంవత్సరము. వెలనాటి వైదికులు. తాత అచ్చన్నశాస్త్రిగారు. తండ్రి సీతారామయ్యగారు. తల్లి సుభద్రాంబ. వీరిచే రచియింపఁబడిన గ్రంథములు:—1. చంద్రహాస చరిత్ర, 2. అగస్త్యేశ్వర శతకము, 8. మాయావతి మొదలగునవి. ప్రస్తుతము స్కూలు పైనలు విద్యార్థులు.

శా॥ శ్రీతన్వీన్ గుతుకమ్ముతోడ విజయ శ్రీలొప్పఁ బెండ్లాడి మేల్
చాతుర్యమ్మున భూమినేలి శుభముల్పొందించు నాతండు శ్రీ
సీతాహైమవతీసతీవిజయ లక్ష్మీసత్యనారాయణుం
బ్రీతింగాంచి యొసంగుఁగాత సతమున్ దీర్ఘాయురారోగ్యముల్. 1.

మ॥ నిరతైశ్వర్యముతో ధరాస్థలినిఁ గాంతింబొల్చి యెల్లప్పుడు
న్ధురకీర్తింగని యివ్వధూవరులు సంతోషానురాగంబులం

బరగన్నిత్యసుఖంబులంబడసి సద్భావంబులుంగల్గిసం
చరణంబుంలొనరింత్రుగాత యవనీస్థానంబులోభిల్లఁగన్. 2

ఉ. పాయని ప్రేమతోనువ్విమల భావములుంగలుగంగ సత్యనా
రాయణమూర్తి హైమవతులల్లనఁ జక్కని వర్తనంబులై
సేయఁగ సద్గుణంబులను జేర్చి ప్రతీతికి నెక్కి తాముసు
శ్రీయలరించిమించఁగఁ జరింతురుగాక ధరాతలంబునన్. 3

గీ॥ పతిదలంపఁగఁదనకు దైవంబటంచుఁ
బత్నిఁదలఁపఁగఁదనకెల్లఁ బ్రాణమనుచు
హైమవతియును సత్యనారాయణుండు
నెఱిఁగి వర్తింత్రుగాత తామెల్లయపుడు. 4

సీ॥ ఘనకార్యములఁజేసి మునుకీర్తిఁగొనిధరా
స్థలిమించినట్టివారలఁ దలంచి
సన్మార్గములకు సాస్థానంబులైన సౌ
శీల్యాదిగుణముల సేకరించి
పుడమిమంచివిగాఁగఁ బూర్వార్జితములైన
యాచారపద్ధతు లభ్యసించి
గరిమతో మంత్రిపెగడ వల్లమువ్వాటి
వంశమ్ములకుఁగీర్తి ప్రతిభనించి

గీ॥ పుత్త్రపౌత్త్రాభివృద్ధిచేఁ బొలుపుఁగాంచి
ధన్యమతులైన యువ్వధూవరులునైన
హైమవతియును సత్యనారాయణుండు
శ్రీకరంబగుయశమునార్జింత్రుగాత. 5

ఉ॥ అందముగా వివాహసమయంబున మున్నొకయప్పుడున్ముదం
బందుచుఁ బండితోత్తముల నందఱఁ బిల్వఁగఁ బంచివారినిం
బందరునందుఁ గూడఁగనొనర్చిన సంగతి విన్నవారమా
చందము మాకునిచ్చుటను జక్కఁగఁ గాంచఁగ నయ్యె వేడుకన్. 6.

మ॥ కవిగ్రుపుండిటుఁ డైపధానియయి భూకాంతుండునైయార్యసం
స్తవనీయుండ భుజంగరాణ్ణృపతి విద్యాపోషకుండీతఁడం
చు వచింపంగవు వెల్లవారిఁ బిలిచెన్ శోభాయమానంబుగా
భువినిట్లేగద కీర్తినింపుదురు సమ్మోదమ్మునన్సజ్జనుల్. 7.

గీ॥ ఇచట నేలూరుపురమున కేగుదెంచి
కోవిదుల్గూడి మాటాడుకొనుటయెల్లఁ
బరగు భవదీయ సత్కృపాపరతఁ గాదె
సరసగుణసముదాయ భుజంగరాయ. 8.

గీ॥ వద్దమన్నాటివారికిఁ బ్రతిభ గాంచి
వరలుమంత్రిప్రెగడ వంశభవులకిపుడు
కలిగియుండినవిఖ్యాంపు కతనఁ జేసి
సర్వజనులకు హృదయముల్సంతసిల్లె. 9.

గీ॥ తనరువసురాయసుకవి ఛాత్రప్రధాన
ఆశుకవితానిధాన యష్టావధాన
శోభ మల్లాదివేంకట సుబ్బరాయ
రచితమైనవిధనశేశ్వరంబు మాది. 10.

126. న్యాసావజ్ఝుల సత్యనారాయణమూర్తిగారు.

వీరి నివాసస్థలము ఖాశింకోట. వికృతినామసంవత్సర మార్గశీర్ష శుద్ధ ద్వాదశి జన్మదినము. తండ్రి జగన్నాధముగారు. శ్రీవత్ససగోత్రులు. వీరిచే

రచింపఁబడిన గ్రంథములు:—1. చక్రీశతకము, 2. అమూల్యరత్నము (నవల) 3. మోహిని (చరిత్రవిషయిక నవల.)

సీ॥ పతియూరంబునవిల్చు భాగ్యమ్ముమహీనాక
    చేకూరెననిసంతసించుసాధ్వి
యవతారములతోడ నవతరింపఁగవాక
    చేకూరెననిహాళిఁ జెందుసాధ్వి
ధనమూలమీజగత్తనిలోకు లెంచుసా
    సిరితానెయగుటకు మురియుసాధ్వి
ముల్లోకములునేలు వల్లభుహరితాను
    పొందినందులకు నుప్పొంగుసాధ్వి

గీ॥ వరుఁడు శ్రీవడ్లమన్నాటి వంశభవుఁడు
ప్రథితవేంకట సత్యనారాయణునకు
వధువుసౌభాగ్యవతి హైమవతికినెపుడు
శ్రీలొసంగుచుఁ బ్రేమతో నేలుఁగాత. 1.

సీ॥ ఏశేమముదముతో నీశ్వరానుగ్రహం
    బందియర్ధాంగియై యలరుచుండు
నేకాంతబూచుల యొకిమీనిపదపద్మ
    ములఁగొల్చి మెప్పించికులుకుచుండు
నేనారిపతిభక్తినే నమ్మిజన్మంపు
    నేటకానికిఁ బ్రేమఁ బెంచుచుండు
నేచానతనప్రేమకీడెద్దియనితెల్పు
    గరళకంఠునిముద్దు లారయుచుండు

గీ|| హాయిగా నేలువాఁపె బ్రహ్మోయముపొసఁగి
వరుఁడు శ్రీవడ్లమన్నాటి వంశభవుఁడు
ప్రథితవేంకట సత్యనారాయణునకు
వధువుసౌభాగ్యవతి హైమవతికి నెపుడు. 1.

సీ|| నిల్పియుండెనుగదా నెమ్మితో నాభర్త
తలవాకిలిల్లుగా నెలవొసంగి
ఇచ్చియుండెనుగదా యింపు నాపైనుంచి
హంసరాజమును వాహనము గాఁగఁ
గూర్చియుండెనుగదా కూర్మి నాపైనుంచి
సిరికోడలనునామ మరయనాకు
చెలఁగియుంటినిగదా చెల్వొందు ప్రేమచే
సకలవిద్యలకును స్థానముగను

గీ|| అనుచు మురిపెడి వాణివిద్యలనొసంగు
వరుఁడు శ్రీవడ్లమన్నాటి వంశభవుఁడు
ప్రథితవేంకట సత్యనారాయణునకు
వధువుసౌభాగ్యవతి హైమవతికి నెపుడు. 2.

సీ|| మద్రాసుఁ బాలించు మహితుండు పెంట్లండు
ప్రభునిరీతినివారి పత్నిరీతి
భరతఖండపురాజప్రతినిధి హార్డింజి
ప్రభునిరీతినివారి పత్నిరీతి
ఘనుఁడు హిందూదేశ కార్యదర్శివరుండు క్రూ
ప్రభునిరీతినివారి పత్నిరీతి
రాజరాజేంద్రుఁడై రాజిల్లు శ్రీజార్జి
ప్రభునిరీతినివారి పత్నిరీతి

గీ॥ నేలఁగావుత దేవుండు శ్రీలొసంగ
వరుఁడు శ్రీవడ్లమన్నాటి వంశభవుఁడు
ప్రథితవేంకటసత్య నారాయణునకు
వధువు సౌభాగ్యవతి హైమవతికి నెపుడు. 4.

సీ॥ కనుల వైకుంఠంబుఁ గావించినారలే
దంపతుల్ పెండ్లి సందర్భమందు
నవనిజా కళ్యాణ మనిపించినారలే
దంపతుల్ పెండ్లి సందర్భమందు
స్వర్గసౌఖ్యము స్ఫురింపఁగఁ జేసినారలే
దంపతుల్ పెండ్లి సందర్భమందు
సర్వమ్ము నకు వేళి సమకూర్చినారలే
దంపతుల్ పెండ్లి సందర్భమందు

గీ॥ వారికిడు దేవుఁడాయువు వర్షశతము
వరుఁడు శ్రీవడ్లమన్నాటి వంశభవుఁడు
ప్రథితవేంకటసత్య నారాయణునకు
వధువు సౌభాగ్యవతి హైమవతికి నెపుడు. 5.

127. నిడుముక్కుల కనకయ్యదాసుగారు.

వీరి నివాసస్థలము ఏలూరుపురము. ఆఱువేలనియోగులు. ఆపస్తంబ సూత్రులు. కౌండిన్యసగోత్రులు. తండ్రి జానకిరామయ్యగారు. తల్లి సుబ్బమాంబ. యువసంవత్సర భాద్రపదశుద్ధ పంచమి జన్మదినము. వీరాంధ్రభాషయందు సముచిత ప్రవేశముగలవారు. మఱియు హరికథాకథన ప్రవీణులు. కవితారచనాభిలాషులు. వీరిచే రచియింపఁబడిన హరికథాసంబంధ చాటుధారలు, కథలుకొన్ని గలవు. వీరు స్వకీయమైన ఎలిమెంటరీ పాఠశాలా ప్రధానోపాధ్యాయులై యున్నారు.

సీ|| పూలునందావియఁ బొదవిన యట్లుండు
రీవధూవరులునిం పెసఁగపొసఁగ
నీరునుబాలతోఁజేరిన యట్లుండు
రీవధూవరులునిం పెసఁగపొసఁగ
హేమంబురత్నంబులెనసిన యట్లుండు
రీవధూవరులునిం పెసఁగపొసఁగ
రతిమన్మథునిఁగూడి రంజిల్లునట్లుండు
రీవధూవరులునిం పెసఁగపొసఁగ

గీ|| హరిహరాదులు కృపఁజూచి హైమవతిని
సత్యనారాయణంబును సత్యముగను
బ్రోచిరక్షించుశుద్ధిని బుద్ధినిచ్చి
ధరనువర్ధిల్లఁజేయును తథ్యముగను. 1.

సీ|| బీదసాదలనెల్ల ప్రీతితోరక్షింప
నీదంపతులబుద్ధి హెచ్చుఁగాత
కవిగాయకులనెల్ల సవినయంబుగఁబ్రోవ
నీదంపతులబుద్ధి హెచ్చుఁగాత
కులబంధువులనెల్లఁ గూర్మితోఁగాపాడ
నీదంపతులబుద్ధి హెచ్చుఁగాత
ఘనవిప్రవరులను గరుణతోఁ బోషింప
నీదంపతులబుద్ధి హెచ్చుఁగాత

గీ|| హరిహరాదులు కృపఁజూచి హైమవతిని
సత్యనారాయణమ్మును సత్యముగను
బ్రోచిరక్షించిశుద్ధిని బుద్ధినిచ్చి
ధరనువర్ధిల్లఁజేయును తథ్యముగను. 2.

128. త్రివ్వేడి రామకవిగారు.

వీరు **ఆఱువేలనియోగి** శాఖాబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. వారి తసగోత్రులు. తండ్రి లక్ష్మీనారాయణగారు. తల్లి నాగమాంబ. జనన కాలము విభవసంవత్సర శ్రీరామజయంతి. వీరు ఆంధ్రమున ధారాళముగఁ గవిత్వముఁ జెప్పువారు. భీమవరము తాలూకా ఆరేడు స్వగ్రామము. వీరు రచించిన గ్రంథములు.—1. ఇళోపాఖ్యానము, 2. దేవాసుర నాటకము, కాండపంచకము, అష్టమస్కంధకథ. 3 సత్యభామా విలాసము, (యక్షగానములు) 4. చిత్రరాఘవము (పద్యకావ్యము) 5. అభినవమోహిని (నాటకము) 6. పరశురామనాటకము, 7. గాంగేయోపాఖ్యానము, 8. ప్రహ్లాదనాటకము, 9. దురోదరోపాఖ్యానము (పద్యకావ్యము.)

శా॥ సీతారాములుమామహేశ్వరులు లక్ష్మీకేశవుల్ రోహిణీ
శీతాంశుల్ యమునామురారులు రతీచేతోద్భవుల్ సంతత
ఖ్యాతిందామరతంపరైకులము పొంగందమ్ములంబోల్చి సం
ప్రీతింగూర్చుచరీవధూవరులకున్ శ్రేయంబులెల్లప్పుడున్. 1.

క॥ ఈభాషాచతురాస్యుల
శోభనదంపతులనతుల సుగుణాన్వితులన్
శ్రీభాషాచతురాస్యులు
ప్రాభవమునఁగాతు రెపుడు భద్రప్రదులై. 2.

క॥ హైమవతీసర్వజ్ఞుల
నీమహనీయోరుమతుల నీదంపతులన్
హైమవతీసర్వజ్ఞులు
నేమరకనుగాచుచుందు రెంతయుఁబ్రీతిన్. 3.

సీ॥ పరధైర్యగుణహిమవంతుఁడౌ రాజాభు
జంగరావమల విశాలయశుని
వరకుమారికి హైమవతియనుకన్యక
నద్దమున్నాటి సద్వంశజలధి
చంద్రుఁడౌ వేంకట సత్యనారాయణ
రావునకునుదగు రాజసముఁన
నలరునీసత్య నారాయణశ్రీ హైమ
వతికినిడగును శుభంబులోలుకు

గీ॥ మమతరాజాభుజంగరాణ్మంత్రి మాళి
పట్టియగుహైమవతిఁజెట్టఁ బట్టెబట్టి
యితఁడుసర్వజ్ఞుఁడయ్యెనీ యిర్వురకును
గూర్చినవిధాతశుభములఁ గూర్చుఁగాత. 4.

గీ॥ అవనినీమంగళాదేవి యైనహైమ
వతికిసత్య నారాయణస్వామియనఁగఁ
బరగుసర్వజ్ఞునకును దాంపత్యమెలమిఁ
గూర్చినవిధాతశుభములఁ గూర్చుఁగాత. 5.

129. సత్యవోలు అప్పారావుగారు.

వీరాఱువేల నియోగులు. జన్మస్థానము రామచంద్రపురము తాలూకా జన్నాడయను గ్రామమైనను జిన్నతనమునుండియు వీరు రాజమహేంద్ర వరమున వాసముఁ జేయుచుండిరి. తండ్రి శేషయ్యగారు. తల్లి సర్వమ్మ. క్రీస్తుశకము 1887-వ సంవత్సరమున జన్మించిరి. కోటిలింగశతకము, పున్నాబాయియను చిత్రవచనకావ్యము, నీతిబోధయను నీతిశతకమును, సుమనోల్లాసమను పద్యకావ్యమును రచించిరి. మఱియు భారతమునుండియు, భాగ

వతము, రామాయణములు మున్నగు పూర్వకవులచే రచియింపఁబడిన పురాణములు, ప్రబంధములు మున్నగువానినుండియు నీతిబోధకములయిన పద్దముల నెత్తి "ఆర్యసూక్తిముక్తావళి" యని పేరిడి యొకగ్రంథమును బ్రచురించిరి. వీరు ప్రకృతము మానవసేవయను మాసపత్త్రికకు సంపాదకులైయున్నారు.

సీ॥ బెల్లముజిలకఱ్ఱపెట్టి మూర్ధంబున
    బాసాడికరమును బట్టినావు
ప్రతిదేవతలునిన్ను బళిబళీయని మెచ్చఁ
    గంధరంబునఁదాలి గట్టినావు
మానినీమణులెల్లమదిని సంతోషింప
    నింపుగాఁదలఁబ్రాలు నింపినావు
పావనచరితయౌ బాలవెన్నంటిరా
    నగ్నిదేవునిసాక్షి యడిగినావు

గీ॥ హైమతినీదుకులకాంత యైనదింక
నెల్లవేళలదయతోడ నేలుమయ్య
వర్ణమన్నాటిసద్వంశ వార్ధిచంద్ర
రమ్యగుణసాంద్రసత్య నారాయణేంద్ర! 1.

సీ॥ నియమవ్రతుండవై నీతిదొఱంగక
    బ్రహ్మచర్యముసల్పు భార్యతోడ
సత్యశీలుండవై సద్ధర్మములనేర్చి
    నెఱపుముసత్కర్మ నియతితోడ
ధర్మస్వరూపంబు దాల్చినవాఁడవై
    కాపాడుదీనుల కరుణతోడ
పరమశాంతుండవై నిరతంబుమనమునఁ
    బరమాత్మసేవింపు భక్తితోడ

గీ॥ ధనమువిద్యయుఁగల్గిన ధన్యులమని
మాన్యులగువారుతలఁపరు మానసమున
వారిపథమునఁజనుట యీవలయునయ్య
రమ్యగుణసాంద్ర సత్యనారాయణేంద్ర ! 2.

సీ॥ సకలశాస్త్రంబుల సారమెఱింగిన
పండితులకుఁగీర్తి ప్రబలునింక
దేశభాషలలోనఁ దేజరిల్లినమహా
కవులకువిఖ్యాతి గలుగునింక
సంగీతవిద్యా విశారదులగువారు
గౌరవంబెల్లెడఁ గాంతురింక
గతులనేర్చినయట్టి గరిడీలుపగ్గమై
వంచిసన్మానింపఁ బడుదురింక

గీ॥ విబుధవరులార ! పెండిలివేళలందు
ఆంధ్రభాషావిశారదుఁ డమలమతియు
సత్కవియునైనయట్టి భుజంగరాయ
ప్రభువతంసము సభనిల్పవలెఁగాన. 3.

130. పాపరాజు కోదండరామశర్మగారు.

వీరినివాసస్థలము గుంటూరుజిల్లా నర్సారావుపేటతాలూకా యల్లమంద్రగ్రామము ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రులు. కాశ్యపసగోత్రులు తండ్రి సుబ్బయ్యగారు. తల్లి వీరలక్ష్మాంబ శ్రీముఖనామసంవత్సర వైశాఖ బహుళదర్శిసోమవారము, రోహిణి, సింహలగ్నమందు జన్మించిరి. ఆంధ్ర గీర్వాణసాహిత్య ఆశుధారకవిత్వములయందు పేశలులు. షోడశకర్మాధికారులు. ప్రేమరి, సర్వి, ప్యాసయినవారు. వీరు రచించిన గ్రంథములు:—విజ

యవిలాసనాటకము, 2. రుక్మిణీ కళ్యాణనాటకము, 3. శ్రుతకీర్తి మహారాజు చరిత్రము, 4. మఱియుఁగొన్ని చిల్లరవి.

శా॥ శ్రీక్షోణీతనయా కుచాగ్రరచిత శ్రీగంధపంకోల్లస
ద్వక్షోభాగుఁడు సానురాగుఁడు దయాభావుండు రాముండు భ
క్తక్షేమంకరమూర్తి దాశరథి కోదండోజ్జ్వలత్పాణిసం
రక్షించున్ దయనీవధూవరుల సన్మానింప సత్ప్రార్థులన్. 1.

సీ॥ శ్రీభారతీరమా శిఖరీశపుత్రిక
లాత్మసీమంతినులగుదురెవరు
వారసమార సేనానులజసంబు
లాత్మనందనులుగా నగుదురెవరు
అమరులు కపికుల ప్రమథగణంబుల
లాప్తబృందములుగా నమరిరెవరు
ఘనసత్య వైకుంఠ కైలాసలోకముల్
రాజధానులనఁగ బ్రబలె నెవ్వ

గీ॥ రట్టియాదిమదంపతు లనవరతము
హైమవతిసీత విజయలక్ష్మాంబమణికి
సత్యనారాయణునకును శాశ్వతముగఁ
జిరతరైశ్వర్య మిచ్చి ప్రోచెదరుగాత. 2.

ఉ॥ భానుఁడు కాంతినిచ్చి సితభానుఁడు సంతసమిచ్చి ధారుణీ
సూనుఁడు రాజ్యమిచ్చి శశిసూనుఁడు చారువివేకమిచ్చి ప్ర
జ్ఞానిధి భూమమిచ్చి శివజాతుఁడు వర్ణనశక్తినిచ్చి స
న్మానితవృత్తిఁ బ్రోచెదరు మాన్యులదంపతులన్ శుభోన్నతిన్. 3.

మ॥ కనిపౌఁడున్ విని గ్రుడ్డికన్నఁడువగాఁగాఁ గూర్చైన శేకుండుటం
దినమాహారముగాలియేయుగుటచే దీనత్వభావంబుచె
తనధోలోకము జేరి వక్రగతి చేతంగుంది రూపంబుమా
నినిజానందముఁజూపఁబూని తనసందేహంబుల న్మాన్పుకో
గననంతుండు భవత్స్వరూపమున శృంగార ప్రభావైఖరిన్
జననంబందె భుజంగరాజుఁడయి రాజశ్రేష్ఠరూపంబునం
దనుమానం బొకయింత లేదనని విద్యాప్రౌఢిరూపించెడిన్. 4.

క॥ శ్రీమావిలాసినులకవి
ధామంబులనించి సంతతముఁ బ్రోచెడిని
కీమహిసరియెవ్వరురా
జామంత్రి ప్రెగడ నరభుజంగనరేంద్రా! 5.

131. తిమ్మరాజు వెంకట గవరరాజశర్మగారు.

ఉ॥ "ధీరుఁడతిమ్మరాజు ఘనతేజుఁడ వేంకటరాయమంత్రికిన్
నీరజనేత్ర కాంతమకు నిశ్చలచిత్తుఁడఁగౌరరాజు గూ
డూరు పురంబునందు నినుఁడోయను కౌశికగోత్రమందు నే
శ్రీరమభక్తుఁడై వెలయ శ్రీముఖవత్సరమందుఁ బుట్టితిన్. 1.
చైత్రబహుళ చతుర్దశి. యజుర్వేదము. అపస్తంబసూత్రము.

ఉ॥ ఊపముంగాంచియు సర్వశక్తియుతుఁడౌయోగీశ్వరేశున్ హరిన్
జపలత్వం బెడబాసి కాంతసురునిన్ స్వాంతంబునన్నమ్మియున్
నిపుణత్వంబును గల్గుసాధన మొగిన్ నిర్వాణమున్బొందఁగన్
తపముల్సల్పుదు దేహిదేహములనో ధారేయ భేదింపఁగన్. 2.

సీ॥ స మా లి క.

ఆంధ్రపాండిత్యంబు నావంతయును లేదు
ప్రావిద్యజదివిన ప్రజ్ఞలేదు
సౌమ్యవత్సరమందు సద్గురు కృపచేత
బోధనుగాంచితిఁ బుణ్యచరిత
దేవునుపాసించు దీక్షనుజేయంగ
శక్తియెంతయొ గల్గెము కినొంప
ప్రథమవత్సరమందు ప్రళయంబులౌ వ్యాధు
లెల్లనుమాన్పితి బెల్లుగాను
మరువత్సరంబున మాయభూతంబులఁ
బారంగఁదోలితి భద్రముగను
వర్షత్రయంబటు భాసిల్లుచుండంగ
సురను శుద్ధిగఁజేయు చోద్యమబ్బె
నాల్గవయేటను నరహరి కృపచేత
కలినయ్య వ్రాసితి గ్రంథమొకటి

గీ॥ అన్నిమతముల సారంబు లనువుగాను
గూర్పఁగల్గితిమదిలోని కోర్కెలెల్లఁ
బాసినర్వేశుదరిజేరు పథముదెలిపి
సర్వమతసారమల్లదె సదయులార!” 3.

శా॥ శ్రీవిశ్వేశయనంత యవ్యయుఁడ యక్షీణుండయధ్యాత్మకా
భావాతీతభవాబ్ధి పూతభరణా బ్రహ్మాండతేజోమయా
జీవాధార శమస్వరూపసుగుణా చిద్రూపసర్వాత్మకా
భావంబుప్పతిలంగ సత్యమును సద్భావుండవై ప్రోవుమా 1.

మ॥ అమలత్వంబును జెంది నిశ్చలతతో నానందరూపంబుతో
కమనీయంబగు తేజముంగలిగి శ్రీకాంతాయనం జెలుచున్
శమచేనిన్మదివేఁడు భక్తులకు వేస్వాంతంబు శాంతింపనీ
తిమిరంబుం దొలఁగించి ప్రోచుయుపతీ దీపించు హైమాపతిన్ 2.

ఉ॥ రాజసచక్రవర్తుల బ్రహ్మయొనర్చును వేదవేత్తగా
భాజనమైన భోగములు బాగుగనిచ్చును విష్ణుదేవుఁడున్
యాజివసిష్ఠశంకరులు నద్భుతతేజమునంపఁజేయఁదా
రాజిలుచుండు సత్యమిలరక్తిని గూడియుధీరచిత్తుఁడై 3.

కవిరాజ విరాజితము.

అనయమువాణిని హైమవతంబను నంబుధి పుత్త్రియహర్నిశముల్
ఘనమగు పార్వతి కామ్యములిచ్చును గౌరవమందఁగగణ్యులచే
జననిశిరోమణి సాధ్వియరుంధతి సంతసమందఁగసాధ్వియనన్
మననమొసంగును మాన్యచరిత్రకు మంగళమయ్యెడుమార్గములన్ 4.

సీ॥ మతమిద్దియనిగని మతినిల్పఁగనులేక
మతదూరులైనట్టి మందమతుల
కులభేదములగల్గు మూలంబు నెఱుఁగక
కులమేటిదనియెడి కూళమతుల
జంగమంబులయందు లింగభేదమెమాత్ర
మెఱుఁగంగఁజాలిన హీనమతుల
పరమార్గమును జూపు బ్రహ్మవిద్యను నెదఁ
బాటింపనేరని పాపమతులఁ

గీ॥ బాలనము సేయుచుండెడి భవ్యచరిత
భక్తుఁడను ప్రార్థనముసేతు రక్తితోడ

శ్రోత్రదంపతులకో నీవుకోర్కెలిచ్చి
యలరనాశీర్వదింపుమా యబ్జనేత్ర! 6.

132. గుత్తిభాస్కర రామచంద్ర రావుగారు.

వీరి నివాసస్థలము అనంతపురముజిల్లా గుత్తి. తండ్రి రామకృష్ణమాచార్యులుగారు. తల్లి వేంకటలక్ష్మమాంబ. స్మార్తబ్రాహ్మణులు. మురికినాడులు. ఇనాముదారులు. గౌతమసగోత్రము. ఆపస్తంబసూత్రము. యజుర్వేదము. నలుగురు సోదరులలో వీరు తృతీయులు. ఆంధ్రము, గీర్వాణము, కన్నడము, ఈభాషలయందు సమానమగు పాండిత్యమును గవితా ధోరణియుంగలవారు. వీరు రచించిన గ్రంథములు:—1. మాలతి, 2. ప్రకృతిశాస్త్రనీతి గీత పంచాశతి, 3. ప్రఫుల్లాపట్టాభిషేకము, మాతామహుఁడు పూర్వకవి రత్నము. పెదతండ్రి మృత్యుంజయులు, శివ్వన్నజము.

శ్లో॥ అమోఘకల్యాణ గుణాభిరామా
భుజంగరాడ్భూష విభూషితాంగీ
గౌరీచగౌర్యైవిజయశ్రియైశ్రియం
సభర్తృకాయైముదమాదదాతు. 1.

గీ॥ సత్యమెటనుండు విజయమచ్చట నెయుండు
నెచటనారాయణుండుండు నచటలక్ష్మి
కనుక శ్రీసత్యనారాయణునకు విజయ
లక్ష్మియేర్పడె నెడపనల్పకుఁదరంబె. 2.

గీ॥ మంత్రిపెగడ భుజంగిరాణ్మౌళికోలము
వల్లమన్నాటి వంశము వన్నెమీఱ
సత్యనారాయణుని మనస్సరసిజాత
సీమవిహరింపు విజయలక్ష్మిలలామ. 3.

ఉ॥ వంకరటింకరల్ నడలు వచ్చియురాన్ని సుధామృదూక్తులా
టంకములేక పంకజ విటంకములందు భుజంగరాజ ప
ర్యంకమునందు బాల్యదశపోయిని యుచ్చితి వింక భర్తతో
లంకెగఁగూడి యావిజయలక్ష్మి వె నామను మేండ్లునూఱెలన్. 4.

చ॥ అతిదయనగ్ర భాగమున హైమవతీ సతిసీత లెందునీ
కతులితకీర్తిసంపదలు పోయిఘటిల్లఁగ “ బెండ్లికూఁతురా!
సతతసుమంగలీభవ, ప్రశస్తసుపుత్త్రవతీచ ” యంచుఁబ
ల్వితరణదీవనల్జడిగ వేలకువేల్గురి పింత్రుకావుతన్. 5.

ఉ॥ ప్రాయము కాయమున్ యశమపాయములేక వెలుంగనెప్డుదీ
ర్ఘాయువు, సత్సుతోదయము, హాయి, వివేకము, మైత్రియుప్పసు
శ్రీయుతవైభవీయన నశేషజనంబు మనుండు సత్యనా
రాయణరాయఁడా విజయలక్ష్మమ పూవును దావితీరునన్

శ్లో॥ ఏతాప్రసిద్ధావిబుధాశ్చలక్ష్మీ
నారాయణౌతౌహి వివాహఏషః
భుజంగరాడ్భోగసహస్రలీలా
శాలాక్వచాన్యత్రహితం పదంనః.

133. మల్లంపల్లి కోటీశ్వర శాస్త్రిగారు.

వీరి నివాసస్థానము కృష్ణామండలములోని యేలూరు పురము. తండ్రి పద్యాంధ్ర వ్యాకరణ శివలీలాపంచవింశత్యాద్యనేక కృతికర్తలగు మల్లికార్జున శాస్త్రిగారు. తల్లిసుందరమ్మ. ఇప్పటి కిరువదిసంవత్సరముల ప్రాయము. హరితసగోత్రము. ఆపస్తంబ సూత్రము. శైవబ్రాహ్మణులు. ఏలూరు మిషన్ హైస్కూలులో నాంధ్ర ప్రధానోపాధ్యాయులు.

ఉపజాతి॥ పాయా దుమా యాః పతిరిందుమౌళి

శుభాని నిత్యం దయయా దదాతు
శ్రీసత్యనారాయణ నామధేయం
వరం వధూం హైమవతీ సమాఖ్యాం. 1.

క॥ శ్రీమార్కండేయేశుఁడు
హైమవతీ ప్రాణనాథుఁడనిశంబుఁగృపన్.
క్షేమంబులొసఁగి ప్రోచున్
హైమవతీ వధువు సత్యనారాయణునిన్. 2.

134. శివలెంక నాగభూషణముగారు.

వీర నివాసస్థలము ఏలూరునకు సమీపముననున్న వంగూరు. శైవ బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రము. సాలంకాయనస గోత్రము. తండ్రి కనకయ్య అయ్యవార్లంగారు. తల్లిమహాలక్ష్మమ్మ. ఆంగీరస సంవత్సర చైత్ర బ ౫ ఆదివారము (1872 సం॥ ఏప్రిల్ 28 తేది) జననము. 20 సంవత్సరములనుండి స్కూలుమాస్టరుగానున్నారు. 1898 సం॥ జరిగిన ప్రాక్టికల్ టెస్టు పరీక్షలోఁ జెన్నపురిరాజధానియందు ఫస్టుగాప్యాసుఅయి కొందఱు విద్యార్థులను లోయరు సెకండరీ పరీక్షకుఁగూడ తర్ఫీయతు చేసినారు. శనివారపుపేట సమస్థానపులోయరుసెకండరీ స్కూలునందు రెండవ సహోపాధ్యాయులుగాఁ గొంతకాలము పనిచేసి ప్రస్తుతము చోదిమెళ్లబోర్డుస్కూలు హెడ్మాస్టరుగా నున్నారు. ఆగమశాస్త్రమునందుఁ బ్రవేశముండుటచే, బలివె, యేలూరు మొదలగు చోట్లనున్న శివాలయములకు వీరు స్థానాచార్యులుగా నుండి కళ్యాణోత్సవములు చేయించుదురు. వీరికి పదకవిత్వమునం దెక్కువ అభిలాష. 1910 సం॥ డిశంబరులో గుంటూరు కాలేజిలో జరిగిన "ఎడ్యుకేషన్ యొగ్జిబిషను కమిటీ" కి, ఆహ్వానింపఁబడినపుడు, ఆసభకు వెళ్లి శ్రీచక్రవర్తిగారి మీఁదను, డైరక్టరుగారి మీఁదను, ప్రసిడెంటుగారి మీఁదను, కృతులిచ్చిరి. వీరుకొన్ని శివభజన కీర్తనలు రచించి వీరి పితామహులగు మల్లనా

రాధ్యులవారు రచించిన శివతరంగములు మొదలైన వానితోఁజేర్చి "శ్రీశివ భజనకీర్తనలు" అనుపేర నచ్చొత్తించి ప్రకటించిరి.

మంగళహారతి.

జంఝూటిరాగము-ఆదితాళము.

హారతి శ్రీమతి । హైమవతీసతికి ।
హారతి వేంకట సత్య । నారాయణరావునకు ॥ హారతి.

1. అష్టపుత్త్రిలను । ఇష్టకామముల
సృష్టికర్తసం । తుష్టిగనొసఁగుతన్. హారతి.

2. ఇమ్మహి నెప్పుడు । కమ్మవిల్తునిజనని
సమ్మతినీవ్వరిసద । నమ్మునవసియించున్. హారతి.

3. చిరకాలముపీరు । స్థిరతరకీర్తులై
పరిపరివిధములఁ । బ్రస్తుతినొందుతన్. హారతి.

4. నాగభూషణుని । వేగరక్షించెడి
భోగిభూషణుఁడు । భోగములొసఁగుతన్. హారతి.

135. పోతరాజు విశ్వనాథకవిగారు.

వీరి నివాసము నరసారావుపేట తాలూకా, ఏరుమూరు. ఆఱువేల నియోగులు. ఆపస్తంబసూత్రులు. శ్రీవత్స సగోత్రులు. తండ్రి రామకవి గారు. తల్లిసంజీవమాంబ. జన్మదినము విళంబి నామసంవత్సర శ్రావణ శుద్ధ త్రయోదశి. శ్రీమిన్నికంటి గురునాథకవిగారితోఁ గలిసి జంటకవులై "గురు విశ్వనాథకవులు" అనునామమున వ్యవహరింపఁ బడుచున్నారు. విద్యావిష యిక విమర్శనలు వ్రాయుచుందురు. వీరు రచించిన గ్రంథములు:—1. సోమసేనవిజయము, 2. హనుమచ్ఛతకము, 3. చాటుపద్యములు.

గీ॥ సిరియును విజయలక్ష్మియుఁ జేరి మలర
భోగభాగ్యాయురారోగ్యముల నొసంగి
హైమవతితోడ సత్యనారాయణాఖ్యు
స్థిరకృపాదృష్టి నెపుడుఁ జూచెదరు గాక. 1.

క॥ కనకాంబరుండు శ్రీహరి
ఘనకరుణా యుక్తుఁడగుచుఁ గాచుత నెపుడున్
గణనీయ హైమవతినిం
దనుజాతోపముని సత్యనారాయణునిన్. 2.

136. పుల్లాభట్ల సత్యనారాయణమూర్తిగారు.

వీరి నివాసము పూవులసానెపల్లె యగ్రహారము. ఏలూరు తాలూకా కృష్ణాజిల్లా. అపస్తంబసూత్రులు. తెలుగాణి వైదికులు. తండ్రి శ్రీరామావధానులుగారు. తల్లి రామాంబ. వికృతి సంవత్సర భాద్రపద శుద్ధ ౧౫ జననదినము. కృష్ణయజుర్వేదము నంగును, నేత్రావధానము సల్పుట యందును, పిల్లన గ్రోవితో శ్రుత్యుచ్చారణ మాచరించుట యందును సమర్థతగలవారు. తెనుఁగున సాహిత్యముకలదు. తెనుఁగునఁ గవిత్వము ధారాళముగఁ జెప్పు ప్రజ్ఞయునున్నది. మఱియుఁ దెనుఁగునఁ బరశురామవిజయమును, వృకాసురచరిత్రమును, కృష్ణాపవాదమును, నాటకములుగను మఱికొన్ని చిన్నగ్రంథములును విరచించిరి. ప్రస్తుతము ఎర్నగూడెము తాలూకా అమ్మపాలెము గ్రామమున వ్రటయూర్యాన్ ఆఫీసరుగా నున్నారు.

ఉ॥ శ్రీగిరిజాసతీవరుఁడుఁ జిన్మయుఁ డాఢ్యుఁడు నిందుమౌళి స
ర్వాగమవేదితుండు రజతాచలవాసుఁడు వందితుండు స
ద్యోగపదాబ్ధి రక్షణుఁడు ధూర్జటి నంది తురంగుఁ డీశుఁడున్
భోగిశుభూషణుండు దయఁ బ్రోవుత దంపతులన్ శుభంబుగన్ 1.

ఉ॥ శ్రీకరమంగళా కరనిశీధవ శేఖరసత్కృపార
త్నాకరకాలకంధర సదాశివమూర్తి పరాత్పరాశివా
ప్రాకటవైభవాసుగుణ రాజిత పూజిత భక్తపోషణా
వేకరుణించి పూర్ణముగఁబెండ్లి కుమారునిఁ గన్నెనోముమా. 2.

ఉ॥ శ్రీయుతకీర్తిశాలిగుణ శీలుఁడు సజ్జనపాదసేవక
ధ్యేయుఁడు సత్యవాక్య పరుఁడింగిత వంతుఁడునైన సత్యనా
రాయణమూర్తి హైమవతిరంగుగఁ గైకొనెఁ బత్నిగాఁగభ
ద్రాయితరూపులై యిరువురాయువుగల్గి సుఖింతురెప్పుడున్ 3.

ఉ॥ పాడియుఁబంటలు సుతులు వాహనము ల్పరిచారకుల్సదా
కూడునుగుడ్డలుంగలిగి క్షోణితలంబున భోగభాగ్యులై
పీడని ప్రేమతోడుతను వృద్ధినిబొందఁగ నెన్నొదీవనల్
నేడిడుచుంటి దంపతులు నిత్యసుసౌఖ్యము గొందు రంతయున్ 4.

గీ॥ హైమవతికింక సోదరులీమహీస్థ
లమునను జనింపఁగావలెలలితగుణులు
గావలెను ధర్మనిరతులుగా వలెనును
మంతులై ఘనవంతులై మనఁగవలెను. 5.

137. పరవస్తు గోవిందస్వామిగారు.

వీరినివాసస్థలము విశాఖపట్టణముజిల్లా దేవాడ. శ్రీవైష్ణవులు, గార్గ్యులు, ఆపస్తంబసూత్రులు. శ్రీనివాస వరదాచార్యులయ్యవార్లంగారి పుత్త్రులు. ఇప్పటికి వయస్సు 22 సంవత్సరములు. సంస్కృతాంధ్రోభయ వ్యాకరణ విశిష్టకావ్యాలంకార శాస్త్రజ్ఞులు. అభిమానవిద్య వేదాంతశాస్త్రము. విజయనగరమునఁ బ్రచురింపఁబడు "ఆనందవర్ధని" యను మాసపత్త్రికకు సంపాదకులు.

రులు. జ్యోతిష నవనీతగ్రంథకర్త అప్పన్నశాస్త్రిగారు, వికృతిసంవత్సర మాఘశుద్ధ పంచమి జన్మదినము. మెట్రిక్యులేషనువఱకు నాంగ్లేయభాష నభ్యసించిరి. వీరిచే రచింపఁబడిన గ్రంథములు :—1. శ్రీరామజనన హరికథ, 2, శ్రీరామనక్షత్రమాల. 3. గ్రహచారశతకము. వారాణ విద్యాభ్యాస మొనర్చెడికాలమందు నేర్చిన విద్యయేగాని యింతవఱకు నేరియొద్దను శుశ్రూషజేసి యెఱుంగరు. ఆనంద వాణీనిలయమను నొకపుస్తక భాండాగారము వీరిచే కానుకోలున స్వగృహమునందే నెలకొల్పఁబడియున్నది. సుమారు 100 గ్రంథములవఱకునుండి యున్నవి.

శా॥ శ్రీరంజిల్లఁగ వామభాగమున శ్రీసీతామహాదేవితోఁ
గారుణ్యాకరులైన తమ్ములుమువుర్ కల్యాణముల్ దెల్పఁగా
గారాబంబుగ వాయునందనుఁడు మీపాదంబులనొత్తఁగా
తారాసూనుఁడు జాంబవంతుఁడును మీదర్పంబుల మెచ్చఁగా
కూర్మిన్ దాసులఁగాచు రాముఁడెలమిన్ కోర్కుల్ దగందీర్చుతన్.

ఉ॥ గాధితనూజుయాగమును గాచినదోర్బలశాలి రాతినిన్
సాదరమొప్ప నాతినిగఁజేసిన భక్తులజీవనుండుతా
సాధుజనావనం డెలమి సౌఖ్యముశీలము నాయువెప్పుడున్
మోదముమీఱ కాముఁడిల మేదినిమిమ్ములఁ బ్రోచుఁగావుతన్. 2.

సీ॥ భర్తముఖంబుపైఁబరగు చుండెడివాణి
యెలమిని మీకిచ్చు నెల్లవిద్య
భర్తశిరంబుపైఁ బరగుచుండెడిగంగ
యెలమినిమీకిచ్చు నెల్లపదవి
భర్తవక్షంబుపైఁ బరగుచుండెడిలక్ష్మి
యెలమినిమీకిచ్చు నెల్లసిరులు
భర్తదేహంబులోఁ బాలుగొన్నట్టియా
పార్వతిమీకిచ్చుఁ బాడిపంట

గీ॥ సకలసిరులునుశుభములు జరుగునటుల
వేదముల్ తెచ్చి విధునకు వేగనిచ్చు
నజునిజనకుండు మీకిచ్చు నాయువెపుడు
పుత్త్రిపౌత్త్రప్రవృద్ధిగాఁ బుడమిలోన. 8.

110. మొటపర్తి సోమయ్యగారు

వీరు కృష్ణాజిల్లా యేలూరుతాలూకా దెందులూరు గ్రామకాపురస్థులు. తండ్రి సుబ్బన్నగారు. తల్లిసీతమాంబ. సువర్ణఫలగోత్రము, కమ్మవారు. ఖరనామసంవత్సర శ్రావణశుద్ధ 3 శనివారము జన్మదినము. బ్ర॥ చింతలపాటి లక్ష్మీనృసింహశాస్త్రులవారి శిష్యులు.

మత్తేభ మాలిక.

సరసాగ్రేసరులార నేఁటమహోత్సాహంబున న్మేదినీ
సురభూనాయికవైశ్య పాదభవులన్ సూక్త్యర్థభావస్ఫుర
ద్వరపాండిత్యవిశేషసంభవ కవిత్వాడంబసంభావనా
పరులన్ బంధులమిత్త్రులన్ సుమతులం బాండిత్యధౌరేయులన్
వరకన్యోపయమోరు కాలమునకున్ భాషాభివృద్ధింగనన్
గరిమంబిల్వఁగనంపితత్కృతపచో గాంభీర్యపద్యావళీ
చరితాహ్లాదమనఃప్రకాశ కరరాజామంత్రిప్రశస్తాన్వయో
ద్ధరసామ్రాజ్యభుజంగరాయలు మహోద్దండార్థ కీర్తిప్రభా
కరులైయాంధ్రకవిత్వభామిని కలంకారమ్ముఁజేకూర్చియు
ద్ధరనత్యంతమహోపకార రచనాదక్షాత్ములైరున్నతిన్. 1.

ఉ॥ శ్రీయును శ్రేయమాయువు సుశీలతయుం బ్రియమున్నమంబులే
ప్రాయమువిద్యయున్సుఖము బాడియుఁ బంటయుఁబుత్త్రపుత్త్రిక-

దాయమునిచ్చిదంపతులఁ దద్దయువర్ధిలఁజేయుమాధవుం
డాయతవైభవస్థితు లపారమునొందఁగ నిర్థరాస్థలిన్. 2.

141. ఈక్రిందియాశీర్వచనపద్యములు వ్రాసినవారు వివాహ సమయమునఁజదివి పద్యముల కాకితమిచ్చునపుడు వారి సంతకమును, అడుగునఁజేయకుండ నిచ్చుటచే నామము తెలియలేదు. ముందుకూర్పు వేళకు తెలిసిన యెడల చేర్చి ముద్రించడ మగును.

141

ఉ॥ శారదమేఘబృంద హరిసామజహంస శశాంకహీరనీ
హారనిశాపకాంతమణి హారసుమౌక్తిక హాసమల్లి కా
చారుయశః ప్రకాశపరిపూరితభూరిదిగంతరుండునా
ధీరవరుండు పెంపెసఁగె ధీనిధివీరభుజంగరాయడన్, 1.

గీ॥ నిగమసారజ్ఞ వరమంత్రి పెగడ వంశ
జలధిద్విజరాజ ధీరభుజంగరాయ
నీదుశాంతము ధర్మము నీదుయశము
జగతివ్యాపించియుండె సజ్జనులుపొగడ. 2.

సీ॥ వరులగుసంగీత పాఠకులోకచెంతఁ
ప్రౌఢిమమీఱఁగఁ బరిఢవిల్ల
ఆశుకవిత్వమండలరఁగఁ బ్రఖ్యాతిఁ
బొందినకవివరుల్ పొలుపుమీఱ
నొకవంకనకలంక సకలశాస్త్రజ్ఞులు
నొకవంక వేదపాఠకగణంబు

నాకచోటవేదాంత నికరవాక్యార్థంబు
లోకదారినాటక ప్రకటనములు

గీ|| విదితమైయున్న కళ్యాణవేదియందు
హైమవతి సంయుతుండయి యమరియున్న
సత్యనారాయణుని శోభసభికులెన్న
వశముగాదని యెంచుఁడీవాసిమీఱ. 3.

గీ|| రాజితుండైన సత్యనారాయణునకు
సత్యభామను బోలిన సాధుపుత్రి
నొసఁగి వైవాహికంబు నీవొనరఁజేసి
రంగుమీఱంగనుంటి భుజంగరాయ. 4.

గీ|| హేమగాత్రియునైయున్న హైమవతియు
సత్యనారాయణుండను సాధుమంత్రి
యనఁగఁబతిసతులిరువుర ననయమునను
శౌరిదయఁజూచిరక్షించు సిరులనొసఁగి. 5.

గీ|| నాణెమలరంగ పడ్లమన్నాటివంశ
జలజభాస్కర శృంగారఫలరసజ్ఞ
సత్యనారాయణాఖ్యుని సతినిగూడి
పుత్రపౌత్రాభివృద్ధిచేఁ బొదలుమెపుడు. 6.

శ్లో|| శ్రుత్వాభవంతం కవితాధురంధరం
శ్రుత్వాభవద్దర్శన లోలుపంమనః
గత్వాగృహంతేసతతం శుభావహం
దృష్ట్వాభుజంగాఖ్య మహాంహిహృష్టః. 7.

142. ఈక్రింది యాశీర్వచనపద్యములు వ్రాసినవారు వివాహ సమయమునఁ జదివినపద్యముల కాకితమిచ్చినవుడు వారి సంతకమును, అడుగునఁ జేయకుండ నిచ్చుటచే నామము తెలియలేదు. ముందుకూర్పువేళకుఁ దెలిసినయెడల చేర్చిముద్రించడమగును.

శ్లో॥ మంత్రిపెద్దకులాబ్ధీందుర్భుజంగ నృపతేస్సుతాం
నామ్నా హైమవతీం సత్యనారాయణవరాయచ
దత్వాసర్వవిభూషైశ్చభూషితాం వంశవృద్ధయే
తస్మాద్బ్రహ్మేంద్ర ముఖ్యాశ్చదేవతాస్సముపేయుషః. i.
ఆశిషంపుత్త్రపౌత్రాదిం కామయంతోదదాత్తయోః

శ్లో॥ యావద్గంగాతరంగాన్వహతి సురనదీ యావదాచక్రవాళం
యావత్క్షోణీధరేంద్రా భువనతలగ తా స్త్రశీతాంశుమాళి
ర్ద్యాత్తావచ్చపుత్రాచ్ఛుభ విభవగుణాన్సర్వదాసంపదంవాం
సర్వైర్విద్వాంససంఘైస్సముదిత వచసైస్వీయజామాతృపుత్త్ర్యోః.

శ్లో॥ నిశ్శేషమంబరతలంయదిపత్రికాస్యా
త్సప్తార్ణవీయదిసమేత్యమషీభవిత్రీ
వక్తాసహస్రవదనః తవపుత్రికాయా
వైవాహికీవిభవమత్ర విభేదదక్షః. 3.

శ్లో॥ శ్రీమాన్ వామార్ధజానిర్జలజ భవగురుస్సర్వ స్వర్లోకవాసా
స్సంఘీభూయావనీంద్ర ప్రథితగుణనిధేః పుత్రికాంశ్రీసమానాం
కృత్వానారాయణస్య ప్రథితగుణగణే వర్ణమున్నాటివంశే
పంజాతస్యాస్యవోఢాంసకల గుణగణాచారితార్థా బభూవుః. 4.

143. మంత్రిప్రెగడ వెంకటరమణయ్యగారు

వీరినివాసస్థానము పీఠికాపురము. మొదట హేలాపురంబనం బరగు వేలూరు వాస్తవ్యులే. వీరి ప్రపితామహులగు జగ్గరాజుగారికి పీఠికాపుర సంస్థానాధిపతులగు శ్రీరాజానీలాద్రిరావు బహద్దరువారుసంస్థాన ప్రధానోద్యోగంబు (సూపరింటెండెంటు) నొసంగి వారిరాజధానియగు పీఠికాపురంబునకుఁ దీసికొని వచ్చిరి. పితృపితామహులకుఁగూడఁ దత్సంస్థాన ప్రధానోద్యోగంబుల నొసంగఁబడుటచే వీరుపీఠికాపుర వాస్తవ్యులని ప్రస్తుతము చెప్పఁబడినది. వీరు అమాత్యకులులు, అనఁగా నాఱువేల నియోగులు. తండ్రి సాంబశివరావుగారు. తల్లి శంకరమ్మగారు. వీరి పెదతండ్రిగారు జగ్గరాజుగారు పోషకజనని జగ్గరాజుగారిభార్య వియ్యమాంబగారు. హరితసగోత్రము. వీరాంగ్లేయభాషయందుఁ బ్రవేశపరీక్ష (మెట్రిక్యులేషన్) వఱకు నభ్యసించిరి. వీరికి కవిత్వమందుఁ బ్రజ్ఞకలదు. లౌకిక వ్యాపారలీనులయినను గవిత్వాభిమానముగలగు వీరికి బాల్యమునుండియు నాంధ్ర గీర్వాణములందభిరుచియు నభిమానంబును గలదు. వీరికిఁ బలువిధములగు వంశములం గూర్చియుపన్యాసంబొనర్చు నేర్పుఁగూడఁగలదు. వీరు ప్రస్తుతము పీఠికాపుర సంస్థానోద్యోగంబునంబట్టి చామర్లకోటలో నివాసంబుగనుండిరి. వయస్సిప్పటికి 50 సంవత్సరములు.

ఉ॥ శ్రీరమణీప్రియుండు సరసీరుహలోచనుఁడైన భక్తమం
దారుఁడు రామచంద్రుఁడు ముదంబునుఁ బాయువు పుత్త్రపౌత్త్రులన్
భూరిమణీమయంబులగు భూషణరాసులొసంగుచుండగన్
భూరికృపన్వధూవరులఁ బ్రోచెడుగావుత సార్వకాలమున్. 1.

చ॥ సిరిమగఁడాయుమాధవుఁడు శీతమయూఖుఁడినుండుభారతీ
వరుఁడుధనంబుబుద్ధియును వాణిశమంబును సౌఖ్యసంపదల్

కరముగరంగుసన్మతియుఁ గాంతిచిరాయువులున్ భుజంగరా
డ్వరునికుమారికల్లునకు వాంఛితభంగినొసంగి బ్రోవుతన్. 2.

చ॥ పతికనురక్తిభావమునఁ బంకజనాభుని పాదభక్తిస
న్మతియుతులౌ సఖీమణుల మాటలసక్తిశరీరశక్తియున్
సతతముకీర్తివాక్యముల సారతరంబగు యుక్తినిచ్చుచున్
సతిపతిఁబ్రోవు హైమవతి సమ్మదమొప్పఁగ సత్యమూర్తితోన్. 3.

144. వింజమూరి సూర్యనారాయణగారు.

వీరినివాసస్థలము పీఠికాపురము. తెలుగాణివైదికులు. ఆపస్తంబ సూత్రము. గౌతమసగోత్రము. తండ్రి మీనయ్యశాస్త్రిగారు. తల్లి గంగమాంబ. యువసంవత్సర శ్రావణమాసమున జన్మించిరి. వీరు సంగీతసాహిత్యముల యందు నేర్పుగలిగి రెండిటియందును గవిత్వముచెప్పు నలవాటుగలవారు. వీణనువాయించుటలోఁ జాలపరిశ్రమచేసి యున్నారు. వీరు రచించినగ్రంథములు :—నీతిదర్పణము మొదలైనవి.

సీ॥ తల్లిదండ్రులొనర్చు దానధర్మంబులు
　　నెడఁబాయకేప్రొద్దు నిచ్చుశుభము
వేదశాస్త్రజ్ఞానవిద్వాంస దీవనల్
　　బాలచంద్రునిరీతిఁ బ్రబలఁజేయు
కవిపుంగవులమాట జనదాటకేప్రొద్దు
　　తోడునీడుగనాట లాడుమమ్మ
ముత్తైదువులచేత ముట్టికట్టినయట్టి
　　గళముమంగళసూచఁ జెలఁగుమమ్మ

గీ॥ తల్లిదండ్రులకన్నులు చల్లజేసి
ప్రియునితోఁగూడి యత్తింటఁ బేరువడసి.

పుత్త్రపౌత్త్రాదిసంపదఁ బొందవమ్మ.
సుగుణములఁజల్లి శుభములనెగడుతల్లి. 1.

సీ|| సుజ్జనగూర్లంచుఁ గూర్చుండుటలుకాదు
కలదులేదనుదానిఁ దెలియవలయు
చెమ్మచెక్కలటంచుఁ జేరియెత్తుటలుకాదు
పూవుపీవనచేతఁ బూనవలయు
గచ్చకాయలురువ్వి గంతువేయుటలుకా
దత్తమామల ప్రేమ లందవలయు
నాటపాటలమీఁద నాహ్లాదమునకాదు
మించభృత్యులనాద రించవలయు

గీ|| సత్కులమునందుజన్మించి సహజమైన
రూపగుణములనైశ్వర్య రూఢిఁజెంది
భర్తతోఁగూడి పుత్త్రులఁ బడయుమమ్మ
రాజబహదూరు సుభుబంగ రాయతనయ. 2.

చ|| మగనిఁ నతిక్రమించి పలుమాటలనాడకుమమ్మ భర్తయే
జగమనియెంచుమమ్మ కడుసౌఖ్యముఁజెంది సుపుత్త్రపౌత్త్రులం
బొగడఁగరానిసంపదలఁ బొందెదవమ్మ పరాకులేక నా
దగుపలుకాలకించు కులధన్యవు హైమవతీ మతల్లిరో. 3.

సీ|| కలిమిగల్గెనటంచు గర్వించఁబోకమ్మ
మించఁబీదలనాద రించుమమ్మ
పుట్టుభోగినినంచుఁ బొంగిపొర్లకుమమ్మ
తలికిసంతసమూనఁ బలుకుమమ్మ

అత్తమామలమనంబంటి చరించుము
  గర్వించిమాటల గసరకమ్మ
ఇంతకంతకుగోప మెంచిపండకుమమ్మ
  పుట్టింటనెఁ బ్రేమఁ బూనవమ్మ

గీ॥ పాలలోముంచినీచేయి భర్తచేతఁ
బెట్టినంతనెయత్తింటి పట్టినమ్మ
అత్తమామలెతలిదండ్రులనుచు నెపుడుఁ
దలఁచిమెలఁగిన సుఖములు గలుగునమ్మ.

సీ॥ ఒకవేళమీయత్తయొకటి రెండేమన్న
  మోముచిట్లింపకంగ ముడుచకమ్మ
మామగారొక వేళమన్నించినంతనె
  సహవాసులతో చెప్పఁజనదుసుమ్మ
గారాబమున భర్తచేరదీసినయంత
  పరియాచకములాడ వలదుసుమ్మ
బంధుబృందములింటఁ బ్రబలియుండినవేళఁ
  దలలోని నాల్కవై మెలఁగుమమ్మ

గీ॥ వంటవారలు దాసీలుబంటులున్న
సంతసింపక చేతనై నంతవఱకుఁ
బనియుపాటలు నొనరించి భర్తమదికిఁ
బ్రియములొనగూర్చి ధరలోనఁ బేరుఁగనుము. 5.

ఉ॥ మగనికినెద్ది యిష్టమదిమక్కువతో నొనరించి సర్వదా
నగుమొగముప్పతిల్ల సుగుణంబులలోకులు సంతసింపసాం
పుగఁజరియించుమమ్మ కృతపుణ్యవు ధన్యవుతల్లిరీతిగా

నెగడిన పుత్త్రలాభమున నిత్యశుభంబులఁ జెందుమమ్మ యా
నగసుతసత్కృపా మహిమనయ్యయ విచక్షణనీకొసంగుతన్ 6.

ఉ॥ కోరిక లెల్లఁ దీర్చి బుధకోటుల దీవనలంది భర్తతోఁ
గూరిమిమీఱఁగాఁ గొడుకుఁగొమ్మరయుఁ గల్గినతల్లిదండ్రులే
తీరునసంత సించెదరొ తేటపడన్నగజాత సత్కృపన్
దీరుఁగదమ్మ కోరికలు దీర్తువు హైమవతీ మతల్లిరో! 7.

సీ॥ కొడుకు నెత్తుకు ముద్దుఁగొనుచున్న నీతల్లి
దండ్రు లెంతటిలోక ధన్యులమ్మ
తాతగారియొడినిఁ గూఁతునుంచెడి వేళ
నమ్మగారిది సౌఖ్యమనఁగదమ్మ
తమ్ములతోఁగూడి తగవులాడెడి వేళఁ
జూచువారలకెంత శోభయమ్మ
కూఁతుబిడ్డలటంచుఁగూక లేయుంటమాని
భుజము నెక్కుట యెంతభోగమమ్మ

గీ॥ కూఁతురుండిన యింటింటఁ గోర్కెలివియొ
కానఁబిసరుల ముచ్చట్లు మానసమునఁ
దలఁచి పతిసేవఁ బాయక మెలఁగినంత
పుత్త్రపౌత్రుల సౌభాగ్యగాత్రివమ్మ. 8.

సీ॥ కైలాసమున నిమ్ముఁగనుట కష్టమటంచు
సగము మేనిమ్మని జగడమాడు
తలనిద్దఱిని దాచి మెలఁగఁ జాలరటంచు
సగము మేనిమ్మని జగడమాడు
సెద్దుపైనిద్దఱు నెటుల నెక్కెదరంచు
సగము మేనిమ్మని జగడమాడు

భక్తులఁగనమీతో బరువెత్తలేనంచు
సగముమేనిమ్మని జగడమాడు

గీ॥ సవతిపోరునుబడఁ జాలసగముమేను
నీయకుండిన నేనింట నిలుననన్నఁ
గౌఁగిఁటను బట్టి ప్రియమున గారవించు
నీశ్వరుఁడు మీకు సంపత్తు లిచ్చుఁగాక. 9.

145. కాశీనాధుని వీరమల్లయారాధ్యులుగారు.

వీరు కృష్ణామండలియందలి గుడివాడ సీమలోనియలకుర్రు గ్రామవాస్తవ్యులు. శైవబ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రులు. ఆత్రేయస గోత్రులు. తండ్రి లింగయారాధ్యులుగారు. తల్లికాంతమాంబిక. ఈయనపాలక జననీజనకులు కాశీనాధుని వీరమల్లయ్య, మాచమాంబికలు. విక్రమసంవత్సర శ్రావణ బహుళ విదియ జన్మదినము. వీరికి హూణవిద్యాభ్యాస కాలమునం దలవడిన కించిత్స్వభాషాజ్ఞానమును స్వయంకృషిచే వృద్ధిపఱచుకొని పండిత జనసాంగత్యముచేతఁ దమదైవదత్తమగు కవితాధారను గ్రమక్రమముగా శుద్ధపఱచుకొనిరి. వీరు రచించిన గ్రంథములు;—1. హరిశ్చంద్ర, 2. ఉషాపరిణయ, 3, తారాచంద్రీయ, 4. కన్యకాపరమేశ్వరీవిలాస, 5. గయోపాఖ్యాన 6. కుశలవపట్టాభిషేక, 7. లంకాదహననాటకములును, 8. మేనకాకౌశిక సంవాదము, 9. తెనాలిరామలింగని కట్టుకథలు, 10. సీతామనోహరప్రహసనము, 11. పూర్వహైందవస్త్రీలచరిత్రములు, 12. వ్యవహారబోధిని మున్నగునవియు.

శా॥ గౌరీనామముచేత దక్షగృహమున్ గారించి శ్రీపార్వతీ
దేవ్యాఖ్యన్ గిరిరాట్తనూజయయితద్గేహంబుఁ బాలించి, భూ

దారుండైన భుజంగరాణ్మణి కపత్యంబై విరాజద్యశ
స్ఫారుంజేయ జనించు హైమవతి యుద్వాహంబు శోభిల్లుతన్ 1.

క॥ బంగరునమణిఁ గూర్చినపగిదినిన్ను
నష్టమన్నాటి కులవార్ధిబాలవిధుఁడు
సత్యనారాయణాహ్వయు సాధ్విఁజేసె
జనకుఁ డుభయవంశోన్నతిఁ గనఁగఁగోరి. 2.

చ॥ గొనముల తీరుచేత, పదగుంఫనచేత, వినీతిచేత, వా
సినిగను వర్ణగౌరవముచేత, సుధీజనవేద్యమైభవ
జ్జనకుని కీర్తినల్దెసలఁజాటెను నీకవితాసహోదరిన్
మనమున నెంచి కీర్తినిడుమా సడి హైమవతీ తలోదరీ ! 3.

సీ॥ కవిజనాశీర్వాదకలన మీయిద్దఱి
కాయురారోగ్యమ్ములబ్బుఁగాత
మీతల్లిదండ్రుల మేలుపుణ్యముచేత
ధనధాన్యవృద్ధి మెన్నయగుఁగాత
మత్తమామల భాగ్యవృత్తిచే మీకుప
త్పుత్రలాభప్రాప్తి పొడముఁగాత
సుముహూర్తబలవిశేషముచేత మీయిర్వు
రకుస్నేహబంధంబు ప్రబలుఁగాత

గీ॥ మెల్లసుఖసంపదలకు మీయిల్లునిలయ
మగునుగావుత శ్రీమనోహరుని కృపను
వనిత ! మంత్రిప్రెగడ వంశవనధిపద్మ
జాత ! విజయలక్ష్మి ! గుణోపేతసీత ! 4.

ధీరుఁడైభక్తమంధ్వారుఁడైముల్లోక
శంకరుండగు బాలచంద్రమౌళి
తాతయైపద్మ సంజాతయై యుత్పత్తి
నేతయైయొప్పువాణీశ్వరుండు
మిత్రుఁడైపద్మినీ మిత్రుఁడైసన్నుతి
పాత్రుఁడైకగు కశ్యపప్రసూతి

గీ॥ రైనహరిహరచతురాన నార్కు లెపుడు
భోగభాగ్యచిరాయు సంపూర్ణతేజ
ములనొసఁగుఁగాత ! ననదంపతులకువేడ్క
హైమవతి సత్యనారాయణాహ్వయులకు. 1.

సీ॥ గురుకవిబుధులతో సరిమించు ద్విజరాజ
వరులునాశీః పరంపరలు సేయ
నినశశికాంతుల నెనలేనిగ్గాన్లైటు
లాశాంతములనెల్ల నావరింప
తుంబురు నారదాదులమించి గాయకుల్
నవరసంబులను గానములు సేయ
శచిగౌరి యనసూయశారదలవఁబుణ్య
సతులుకర్పూర హారతులనీయ

గీ॥ మంత్రిప్రెగడ భుజంగ రాణ్మౌళిశరధి
హైమవతి సీతవిజయలక్ష్మమ్మ సాధ్వి
సత్యనారాయణుండు సాక్షాద్రమేశు
లైరికళ్యాణ విభవమెంతని నచింతు. 2.

క॥ నలిమలసుత, కలుములసతి
పలుకులచెలికీర్తి భోగప్రాభవవిద్యల్

చెలఁగఁగ నవదంపతులకు
కలకాలము నిచ్చి ప్రోచుఁగాత ధరిత్రిన్. 3.

సీ॥ శ్రీమంత్రి ప్రెగడాబ్ధిసోముఁడౌ రాజాభు
జంగరాట్సుతయనఁ జెలఁగినావు
సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాఫల
ప్రాయమై జనియించి ప్రబలినావు
సాటిబాలికలతోఁ దోటివిద్యార్థిని
గాఁ దెల్వి తేటలు గాంచినావు
సత్యనారాయణస్వామి జేపట్టి
బంధుగులను యశంబందినావు

గీ॥ హైమవతి సీతవిజయలక్ష్మమ్మ తల్లి
తల్లిభావిచిరాయు పుత్త్రికులఁ గాంచు
మమ్మ దీర్ఘసుమాంగళ్యమై సుకీర్తి
నెవయుమమ్మ ప్రపౌత్త్రుల నెత్తుమమ్మ. 4.

సీ॥ శ్రీమహాలక్ష్మి విష్ణులరీతిఁ దనరి
భారతీహిరణ్యగర్భుల ప్రతిభమించి
శచిమహాసాధ్వి పాకశాసనులనంగ
హైమవతి శంకరుల సుగుణానురక్తి
హైమవతితోడ సౌఖ్యములందు మయ్య
నిత్యమగుఁగాక మీదుదాంపత్యమెపుడు
పద్మమన్నాటి సద్వంశవార్ధిసోమ!
రమ్యగుణ సాంద్ర సత్యనారాయణేంద్ర! 5.

ఉ॥ శ్రీయుతులౌ సుపుత్త్రికలజేయాలుపల్వురుగల్గుఁగాక! దీ
ర్ఘాయువుగల్గుఁగాక! సుతలందఱు దీర్ఘసుమంగళా ధ్యలై

కాయజుఁబోలు పుత్త్రులను గాంతురుగాక! త్వదీయసంతతుల్
తోయజబాంధవాబ్దముగ లోకములో నుతికెక్కుఁగాక! శ్రీ
భాయుతమంత్రి ప్రెగ్గడ కులాంబుధిచంద్ర! భుజంగరాణ్మణీ! 6.

148. శ్రీరాజామంత్రి ప్రెగడ భుజంగరావు

బహద్దరు జమీందారుగారు

వీరి నివాసస్థానము ఏలూరు. హారితసగోత్రోద్భవులు. ఆపస్తంబసూత్రులు. ఆరువేల నియోగులు. లక్కవరము, వెల్లమొదలయిన యెస్టేట్ల జమీందారులు. జనక తండ్రి మంత్రిప్రెగడ మల్లయామాత్యవర్యులు. జనకతల్లి వేంకమాంబగారు. దత్తతజనకులు శ్రీరాజామల్లికార్జున ప్రసాదరాయబహద్దర్ జమీందారువారు, దత్తతజనని విజయలక్ష్మాంబగారు. దిగ్గజములవంటి పండితుల సభలోవీరు, అష్టావధాన మొనర్చి జయముంగాంచి మహామహోపాధ్యాయబిరుదాంకితులగు బ్రహ్మశ్రీకొక్కొండ వేంకట రత్నము పంతులుగారిచే మిక్కిలి గౌరవింపఁబడిరి. వీరు వేగాయమ్మపేట జమీందారిణి వారగు శ్రీరాజావాడ్రేవు రంగనాయకమ్మగారి మనుమరాలి నిల్లాలుగా గ్రహించి శ్రితజన సంతానముం బోనిసత్సంతానముం బడసిరి. ఏలూరునందును, బెజవాడ యందును మార్గస్థుల కన్నసదుపాయము నిమిత్తము ధర్మసత్రములు స్థాపించిరి. మఱియు గుంటూరులో కుగ్గురుదొరసానిగారి స్త్రీరోగ చికిత్సాశాలాసమీపమున రుగ్ణజన సౌకర్యార్థమై శ్రీవారిధర్మపత్నియగు శ్రీచిన్నమ్మారావుగారి పేరట నొకవిశాలమగు వాసగృహమును నిర్మించిరి. ఇందు నలుబది కుటుంబములవారనోన్య సమ్మర్దము లేకుండఁగాపురము చేయవచ్చును. వీరుతమ ప్రథమపుత్త్రికారత్నమగు చి॥ సౌ॥ శ్రీహైమవతీ సీతా విజయలక్ష్మియను నీ వధూపరిణయోత్సవ సమయమున ననేక కవిపల్లజుల నాహ్వానముచేసి చాల గౌరవముచేసిరి. విద్యావిషయమున లోకోపకారహృదయులై ధనవ్యయమని

యాలోచింపక యొకముద్రాక్షరశాలను నెలకొల్పి కుంజావాణియను మాసపత్త్రికా ముఖమున ననేక సనాతనాధునిక గ్రంథరాజముల ముద్రింపించి ప్రకటనఁగావించి కీర్తిఁగాంచిరి. వీరిజననకాలము. ధాతృనామ సంవత్సర చైత్ర బ ౫ గురువారము.

వీరు రచించిన గ్రంథములు.

పద్యకావ్యములు :—

1. వసంతకుసుమము (శ్రీవిక్టోరియా మహారాజ్ఞిచరిత్రము)
2. వారకాంత.
3. శివగీతలు.
4. చారుమతి.
5. సుశీల.
6. సర్వమంగళాశతకము.
7. మార్కండేయశతకము.
8. మత్తయిసువార్త.
9. లూకాసువార్త.
10. యోహానుసువార్త.
11. మార్కుసువార్త.
12. సత్రైస్త్య సవశతకము.
13. నీతివాక్యరత్నావళి.
14. క్రీస్తుమతసారము.
15. మధుపవిహారము.
16. గలతీయులు.
17. రోమీయులు.

18. అపొస్తలుల కార్యములు.
19. శివపురాణము.
20. కస్తూరితిలకము.
21. జార్జిపట్టాభిషేక వర్ణనము.
22. విక్టోరియా తారావళి (శ్రీవిక్టోరియా మహారాజ్ఞిగారి డైమండు జూబ్లీకాలమున వ్రాసినది)
23. మార్కండేయ చరిత్రము.
24. మార్కండేయ తారావళి.
25. శంకరతారావళి.
26. విక్టోరియా స్వర్గయాత్ర.
27. అష్టావధానము.

నాటకములు :—

28. నలనాటకము.
29. శశిరేఖానాటకము.
30. చిత్రహరిశ్చంద్ర.
31. పాండవాజ్ఞాతవాసము.
32. శ్రీకృష్ణనాటకము.
33. చమత్కారస్నేహ ప్రహసవము.
34. విధవావివాహ ప్రహసనము.
35. నిరపవాద ప్రహసనము.
36. మహాయోగ రహస్యప్రహసనము.

వచనకావ్యములు :—

37. మనోరమ (నవల.)
38. విజయాంక సాహసము (నవల.)

39 రాజహంస (నవల)

40. వాసంతిక (నవల.)

41. వచన నైషధము.

42. ప్రార్థనావిధానము.

43. క్రైస్తవగూఢార్థ ప్రదీపిక.

44. మోహనలేఖావళి.

45. స్వప్నసాయము.

46. శిశుసంజీవని.

47. గానామృతము.

48. సంస్కృతభాషా వాఙ్మయము.

49. బాలనీతికథలు.

50. యుక్తికథలు.

English :—

51. Inner Doctrines of Christianity.

52. The Power of Christ.

53. Baptism.

కృతినొందిన గ్రంథములు :—

1. ఆంధ్ర పరాశరస్మృతి.

2. ధర్మజ రాజసూయము.

3. భుజగరాజమణి శతకము.

4. అశ్వలక్షణసారము.

5. భుజంగనృపాలశేఖర శతకము.

6. కవిరాజసందర్శనము.

7. కనకవల్లి (నవల.)

8. హనుమద్విజయము (సంస్కృతము.)

9. మత్స్యపురాణము.

వీరు ప్రచురపరచిన పురాతనగ్రంథములు :—

1. మంజువాణి :—మాసపత్రిక. దీనిని సుమారు పదిసంవత్సరములు ముద్రించిరి.

2. సర్వలక్షణ సారసంగ్రహము.

3. అహోబల పండితీయము.

4. శకటరేఫ నిర్ణయము.

5. ఆంధ్ర చంద్రాలోకము.

6. రాజవాహనవిజయము.

7. కృష్ణరాయవిజయము.

8. అచలాత్మజా పరిణయము.

9. రామేశ్వరమాహాత్మ్యము.

10. దిలీపచరిత్రము.

11. వైజయంతీవిలాసము.

12. పారిజాతాపహరణము.

13. చిత్రసీమ.

14. ఆంధ్రలోకోక్తి చంద్రిక.

15. సంస్కృత లోకోక్తి చంద్రిక.

ఇట్లు విన్నవించు,

క్రొత్తపల్లి - సుందరరామయ్య.

రాజావారి యాశీర్వచన పద్యములు.

ఉ॥ ఏలుతమిన్వధూవరుల నేసుజనప్రియకారిలోకమున్
మేలుగనాత్మబోధమున మేలుకొనంగ నొనర్చుచుండునా
వేలుపువేల్పనందగిన విశ్రుతసచ్చరితుండువీరిపై
జాలుగసత్కృపారసము సాగఁగఁజేయుచు నెల్లవేళలన్. 1.

క॥ చెప్పఁగలదేమియున్నది
యిప్పుడమిన్మేటులయిన యింతులలోనన్
మెప్పుంబడయుచుఁబతితో
నొప్పులకుప్పవయి మెలఁగుచుండుమతల్లీ! 2.

ఉ॥ ఏలికవైననీవెచుమ యిష్టసఖుండవు నైననీవెమా
బాలికకట్లుగావునను బ్రాణపదంబుగఁ జూడుమయ్యస
చ్ఛీలముమీఱమేమిపుడు చెప్పితిమింతియె కాకనీవుఁద
త్పాలనరీతిఁగాంచిహిత భావమునంజను పీయకుండువే. 3.

క॥ ఇందునునందునుసుఖముల్
బొందుపడన్మిగులమీకుఁ బురుషోత్తముఁడా
నందమున రెండుచేతుల
నందిచ్చినకరణిఁదోఁప నమరంజేయున్. 4.

గీ॥ శుభపరంపరలిచ్చు నీశుండుమీకుఁ
జిరతరాయువులొసఁగును జిన్మయుండు
సిరులుసంపదలిచ్చు నశేషనేత
యొండొరులఁ బ్రీతియిడుమీకు నురుమహిముఁడు. 5.

క॥ మఱియాపరిశుద్ధాత్ముల
వరతనయుఁడుధర్మహితుఁడు ప్రాజ్ఞుండమితా
దరముననేలుతనీకవ
భరమేలోకంబులేలు వానికినిదియున్. 6.

క॥ సతియుఁబతియుజక్కవకవ
గతిఁబావురములపగిదిని గాఢానురతిం
గృతకృత్యులగుటజనస
మ్మతమీశ్వరునిమతమవని మంగళయుతమున్. 7.

క. ఏమతములుబోధించిన
భామినులనవజ్ఞసేయ వలదనియేకా
ధీమహితులకిహపరములఁ
దేమానినులర్హలని మదిన్మఱవకుఁడీ. 8.

చ॥ కుతుకముమీఱమీరు గవఁగూడిసుఖింపుఁడటంచు హెచ్చరిం
చితినదిసాజమెక్కరకు జీవమునిచ్చిన దేవుఁ బ్రేమతో

సతతముఁగొల్పుటొండు తనసాటిగజీవులఁ బ్రోచుటొండునీ
క్షితిఁబరధర్మముల్ సుగతిఁజెందుటకియ్యవి యాలవాలముల్. 9.

సీ॥ ఇహసౌఖ్యములనెల్ల నేర్పడఘటియింపఁ
దల్లిమించినవారు ధరణిలేరు
పరసౌఖ్యములనునిర్బంధించి సమకూర్ప
గురునిమించిన వారగుపడరిలను
క్లేశంబుఁబాపిసుఖింపఁ జేయుటకన్న
మిత్రులమీఱరీ ధాత్రినెవరు
దుష్టులశిక్షింప శిష్టులరక్షింప
భూజానిమీఱిన పురుషుఁడునహి

గీ॥ సతికిఁబతియునుభర్తకు జాయదలఁపఁ
దల్లిగురుడునుమిత్రుండు ధరణిపతియు
నైతనర్చుటకంటెయోగ్యంబులేదు
మీరలీగతిమెలఁగుఁడీ ధీరులగుచు. 10.

శ్రీ

హైమవతీ పరిణయము.

రెండవ భాగము.

వివాహా సమయమునకు రాఁజాలక ఆశీర్వచనములఁ బంపిన కవుల చరిత్రాదులు.

శ్రీ

హైమవతీ పరిణయము.

రెండవ భాగము.

149. ఇమ్మానేని వేంకటగోవిందరావు నాయనివారు.

వీరు, ఇమ్మానేని బాపనయ్య నాయనవారికుమారులు. ఆది వెలమ కులోద్భవులు. పూర్వదఋషి గోత్రజులు. ఆంధ్రభాషా విహంగంబున కీరు పక్షంబులంబోలు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నశర్మగారికిని, బ్రహ్మశ్రీ కం॥ వీరేశలింగము పంతులవారికిని మిత్రులును, మైలాపూరు సెంతోము కాలేజి ప్రధానాంధ్రోపాధ్యాయులుగనుండి ఖ్యాతిఁగాంచి కీర్తిశేషులయిన బ్రహ్మశ్రీ వనము-గురుస్వామి శాస్త్రులవారియొద్ద నాంధ్ర సంస్కృతంబుల నభ్యసించి, వేదాంత విచారముచేసిరి. వీరు సెంతోము కాలేజిలో మెట్రిక్యులేషను, యఫ్. ఏ. పరీక్షలనిచ్చి ద్వితీయ సన్మానపుస్తకముల పడసిరి. 1901 సంవత్సరమున ప్రెసిడెన్సీ కాలేజిలోఁజేరి, బి. ఏ. ఆంధ్రభాషా శాఖయందుఁ జేరియున్నవారు. వీరిప్పుడు చెన్నపట్టణము పోలీసు ఇన్స్పెక్టరు జనరలు ఆఫీసులో నుద్యోగములో 1904 లాగాయతు నున్నారు. వీరప్పుడప్పుడు రచించుపద్యములు వార్తాపత్రికల మూలమున వెలువడు చుండును. వీరిటీవల నానాగొంది సంస్థాన యువరాజులుంగారి వర్ధంతి మహోత్సవ సమయమున రచించిన పద్యములు "ఆంధ్రప్రకాశిక" యందుఁ గానవగును. వీరు, ఆంధ్రవర్ణ దర్పణమనుపేర నొక గ్రంథమును, భాషాపరిణామ మనుగ్రంథమును వ్రాయుచున్నారు, వీరు, ఆనాగొంది మహారాజులుంగారి యాస్థానపండిత మండలి కలంకార భూతులైయున్నారు.

శా॥ శ్రీకల్యాణగుణాకరుండు కరుణాసింధుండు పూజ్యుండున
స్తోకప్రాజ్ఞుఁడు పూర్ణుఁడచ్యుతుఁడు చిద్రూపుండుమాన్యుండు భూ
లోకఖ్యాతుభుజంగరాట్సుతను సుశ్లోకన్ సురూపాన్వితన్
శ్రీకిన్ నాథుని సేఁ కెంతయును ధాత్రింజేయుతం బాత్రఁగన్. 1.

ఉ॥ కాయజుతండ్రిసద్ధన నికాయముకంజ భవోత్తముండునీ
ర్ఘాయువుశంకరుండు వరకామితసర్వసుఖంబులన్ మహో
పాయసువిద్యనిచ్చి ప్రతి భారతిభారతి బ్రోచుఁగాత, నా
రాయణరావునున్ సుగుణరంజితి హైమవతీసతీమణిన్. 2.

ఉ॥ కోమలవల్లి హైమవతి కుంకుమశోభిత లోకమాతశో
భామలసర్వమంగళ సమంచితశోభన మంజువాగ్విలా
సామృత వైఖరీగరిమ సత్యప్రవర్తన సత్కులీనకున్
హైమవతీసతీమణి కహర్నిశమున్ గలుగంగఁజేయుతన్. 3.

ఉ॥ నిత్యులుబ్రహ్మవిష్ణు శివనిర్మలమూర్తులు సర్వలోకసం
స్తుత్యులువాణిలక్ష్మి శివసొంపగుమోముర మర్ధదేహమా
న్నత్యమునంద్రిమూర్తి సురనాథులపత్యము నానుకూల్యదాం
పత్యమొసంగిబ్రోచుత కృపామతిదంపతులన్ గుణాఢ్యులన్. 4.

ఉ॥ శ్రీయుతమానిహృత్కమల సీమనివాసి యనంతసత్యనా
రాయణమూర్తిదీనజన రక్షణదక్షు దిగంతకీర్తి, యా
మ్నాయకలాకలాపు, బుధమండను, రామయసూను, సత్యనా
రాయణరావుకిచ్చుత చిరాయువు, ధీ, వినయోక్తిసంపదల్. 5.

150. శ్రీవిక్రమ దేవవర్మగారు.

వీరి నివాసస్థలము విశాఖపట్టణము. వీరిప్పటి శ్రీజయపురము మహారాజుగారి కనిష్ఠపితృవ్యపుత్త్రులు. క్షత్రియులు. కాత్యాయన సూత్రము. భారద్వాజ గోత్రము. తండ్రిగారు శ్రీకృష్ణచంద్ర దేవమహారాజుగారు. తల్లిగారు శ్రీరేఖాదేవిగారు. శుక్లసంవత్సర జ్యేష్ఠబహుళ తృతీయాగత చతుర్థీ భానువాసరరాత్రి (1869 సం॥ జూను తే 28ది) మేషలగ్నమున జననము. మాతృభాష ఉత్కలము. వీరు స్వప్రయత్నము వలననే సంస్కృతోత్కలాంధ్రాంగ్లేయభాషలను నేర్చినవారు. వీరు సంస్కృతమునఁగొన్ని యష్టకములను ఉత్కల భాషయందు రాధామాధవ నాటకమును, ఆంధ్రమున శ్రీనివాస కళ్యాణనాటకమును, మానవతీ చరితనాటకమును, నీతిగీతితతిని, కృష్ణార్జున చరిత్రమను ద్వ్యర్థిప్రబంధమునకుఁ డీకను రచియించియున్నవారు. వీరికి జయపురసంస్థానమునుండి మాసమునకు, ఎనిమిది వందల రూపాయలును, రావికమతమను గ్రామమువలన సంవత్సరమునకు రెండువేల రూపాయలును లభించును.

ఆ॥ శ్రీమతీశుఁడమర సేవితపాదుఁడు
శ్రీకరుండు మంగళాకరుండు
ప్రేమహైమవతిని వేంకటసత్యనా
రాయణుఁ జిరసుఖులఁ జేయుఁగాక. 1.

ఆ॥ అంగభవుని మాతమంగళదేవత
కలశజలధి తనయకమల నిలయ
ప్రేమహైమవతిని వేంకటసత్యనా
రాయణుఁ జిరసుఖులఁ జేయుఁగాక. 2.

ఆ॥ సర్వమంగళయును జంద్రచూడుండును
వాణియును సరోజభవుఁడు నెనఁగు
ప్రేమ హైమవతిని వేంకటసత్యనా
రాయణుఁ జిరసుఖులఁ జేయుదురిల. 3.

ఆ॥ సూర్యశశికుజజ్ఞసురగురు కవిభాను
పుత్త్రిరాహుకేతువులు గడంగి
ప్రేమ హైమవతిని వేంకటసత్యనా
రాయణుఁ జిరసుఖులఁ జేయుదురిల. 4.

ఆ॥ శక్రరోహితాశ్వశమన రాత్రించర
వరుణవాయు ధనద గిరిశులొప్ప
ప్రేమ హైమవతిని వేంకటసత్యనా
రాయణుఁ జిరసుఖులఁ జేయుదురిల. 5.

151. ఈశ్వర సత్యనారాయణ శర్మగారు.

వీరి జన్మభూమి విశాఖపట్టణపు జిల్లాలోని చోడవరము. నివాసస్థలము గంజాముజిల్లాలోని శ్రీకాకుళము. వెలనాటి వైదికులు. ఆపస్తంబ సూత్రము. హారితసగోత్రము. తండ్రి సీతారామయ్యగారు. తల్లి కామేశ్వరమ్మ. వ్యయసంవత్సర ఆశ్వయుజ షష్ఠి జన్మదినము. ఆంధ్రగీర్వాణముల యందుఁ జక్కనిసాహిత్యము కలవారు. హూణభాషలో మెట్రిక్యులేషను పరీక్షఁజదివియుఁ గులక్రమాగత విద్యయగుటచే నాయుర్వేదాభ్యాసముం జలిపి వాసిఁగనుచున్నవారు. రచించిన గ్రంథములు:—1. శ్రీకూర్మక్షేత్రమాహాత్మ్యము, 2. సత్యదేవ చరిత్రమను నామాంతరముగల సత్యనారాయణ మాహాత్మ్యము, 3. రఘుదేవరాజీయనాటకము, 4. జానకీశ్వరశతకము, 5.

భాస్కరనక్షత్రమాల మొదలగు జిల్లరలు. రచనతోనున్న గ్రంథములు.:— 1 హారీతసంహిత (వైద్యగ్రంథము. ఆంధ్రీకరణము) 2. వైద్యపద నిఘంటువు. (అకారాద్యక్షరక్రమము) 3. హార్షవల్లీ. (అరుసవల్లి) క్షేత్రమాహాత్మ్యము.

మ॥ గుణబద్ధంబయి, రమ్యనాయకమునై, గోమంతమై, లోకభూ
షణమై, నిర్మలమై, వరాక్షమయి, విశ్వప్రస్తుతామోదకా
రణమై, కప్రపుదండ పోలికను భద్రగ్రంథియై, యొల్లెడం
బ్రణుతింగాంచుత నీవధూవరుల దాంపత్యంబు దేవీకృపన్. 1.

152. పేరి పేరయ్యశాస్త్రిగారు.

" శ్లో॥ పేర్యన్వయే జనిరముష్యకులం ద్విజానాం
తత్రాపి వైదికపరిష్కృకులే ప్రసూతిః
గోత్రస్తుగోతమ సుతస్యహి పేరయాఖ్యా
శాఖా యజుస్సక వైదిక కర్మహేతుః. 1.

శ్లో॥ వాత్సమ్మ నిర్మితమపద్యభి దస్యసూత్రం
పేర్భట్టనామక పితాజననీచ లక్ష్మీః
జన్మాత్తయోర్జసిత భూతతిథౌ ప్రదోషే
సద్గ్రావిడో స్వవసతి ర్భువిపీఠికాపూః. 2.

శ్లో॥ అశ్వత్థపాదభిజనో స్యనిరస్తదోషో
హోమప్రధూమసురభీకృత సద్విదోషః
ఆచార్యశిష్యముఖ నిస్సృత వేదఘోషో
వేదోక్తకర్మకర సద్విజచారుభూపః 3.

శ్లో॥ అత్రత్యపూర్వకృత కర్మవిపాకజన్మ
జాలాదిసంస్మృతి మహీరుహభేదదక్షః
యస్మాదయం నమభవద్భువి తత్ప్రసిద్ధా
మశ్వత్థపాడితి పరామభిధాంజగామ. 4.

శ్లో॥ యస్యైకతో నిజతరఙ్గితత్రపధుష్టా
సన్మానవౌఘ ఘనదోష నిరాసిపటూ
కల్లోలినీ గురువసిష్ఠ మునేస్సుతేష్టా
ఘాత్యన్యతః ఖగపజాపటినీ సుస్పృష్టా. 5.

శ్లో॥ యత్రోషితాః కమలనాభ మహాప్రసాదా
దాప్తార్ద్ధి వృత్త్న మలనాపి రమాకటాక్షాః
సైధేష్టసిద్ధకమలాసన సన్నినాప్తాః
దత్తోహమేన కమలాగ్రజదేశనాయై. 6.

శ్లో॥ కాలాతురీయకృతి శిక్షణ హేతుతోస్య
శ్రీకాకినాడ్ప్రితకలాభవనే దశాబ్దాః
అత్రాపిస ప్తచగతాః పురతఃకిమమ్బా
జ్యేష్ఠాని యోజయతి కర్మనృశంసశీలా. 7.

శ్లో॥ సద్గ్రంథజాల సమపత్ర రసావిభూతాః
సారస్య పూరితమనః కమలావిభూతాః
దుశ్శబ్దజాలగిరిభేద పవిప్రకాణ్డా
స్సచ్ఛబ్ద తన్తువయనేజవినః కవీంద్రాః. 8.

శ్లో॥ వాయంకవిః కనయితానచ కోశకర్తా
నహ్యాస్తతో భువి కవీశపదాభిధేయః

అజ్ఞాతమాతనవ పల్లవదూర సజ్ఞః
కాకః కథంపికవిహంగ పదాభిధేయం. 9.

శ్లో॥ యద్యస్త్యయం కవిపదానభిధేయ ఏవా
ప్రజ్ఞస్తథాపిగణితః కవిరాజపఙ్క్తౌ
లోకేమణిప్రవరగుమ్ఫిత మాలికాయా
మధ్యేక్షిపన్తినను కాచమణేన్ లతాజ్ఞ్యః. 10.

శ్లో॥ యోమాదృశానపి పదార్థవిచారశూన్యాన్
చక్రేకపేన హాహాపణ్డితమానినశ్చ
సోయంపరాత్పర తరః పరమాదిదేవః
శ్రీయాద్వ్యసన్తతిలకా సుమదృబ్ధదామ్నా. 11.

శ్లో॥ ఆయుర్ద్రారణి జోదదాతు వివిధైరాజ్యాదిభిస్తోషిత
స్సీతా హైమవతీసతీమణియుజా నారాయణేనానిశమ్
అష్టైశ్వర్యమనూన మాయురధికం వర్చస్తథా బ్రహ్మణో
దేయాన్మంగళ సంహతి శ్రుతిరతిం వస్త్రై వ్యవయాయస్థిరామ్. 1.

శ్లో॥ ఇన్ద్రోద్రిదుశ్చ్యవనోదినః పరిబృఢశ్శచ్యాయుతో భార్యయా
దాయాద్విఘ్న తతింకరగ్రహం భవాందేయాన్మహప్రాభవమ్
రాయఃపుష్టిమనన్యభూపతిగతాం చాన్యోన్యరాగోన్నతిం
సీతాహైమవతీయుతాయ విభవేనారాయణాయానిశమ్. 2.

శ్లో॥ దేవోదేవగురుశ్చబుద్ధి మతులాంసద్గోచరాం సాత్వికీం
నృత్యానతశత భూరిసత్ఫలసుపస్సత్పుష్పిణీ వీరుధః
దేయాదాత్మభువః కరగ్రహం మహప్రోద్వేష యోరేతయో
ర్దంపత్యో రనిశం భుజఙ్గనృపతిక్రీడ త్సుస్ఠ్వపుత్త్రయోః. 3.

శ్లో॥ యస్యాంమహేంద్రాది సురాశ్చపుత్రకా
జనింగతా లోకహితప్రథిత్సనః
దిశ్యాత్ససూప్సాదితి రాత్త సత్క్రియా
యుతావిమౌరోజతు సుప్రజాస్త్వయా. 4.

153. కాశీ కృష్ణాచార్యులుగారు.

వీరు 1878 సంవత్సరము నవంబరు 10 తేదిని బందరులో జన్మించిరి. వీరిని గన్నతల్లి అక్కపిచ్చమాంబగారు. తండ్రి లక్ష్మీనృసింహాచార్యులవారు. గుంటూరు వాస్తవ్యులయిన కాశీవేదవ్యాసాచార్యులవారికి దత్తపుత్త్రులు. ద్వైతమతస్థులు. శ్రీ "మ" అగరాపురపు శ్రీనివాసాచార్యులవారు వీరి సాహిత్యగురువులు. కీర్తిశేషులగు శ్రీ "మ" మహీశూరు భీమాచార్యుల వారును, బ్ర" గుమ్మలూరి సంగమేశ్వర శాస్త్రులవారును వీరి న్యాయశాస్త్ర గురువులు. వీరు ప్రస్తుతము గుంటూరు టౌను హైస్కూలులో ప్రధాన సంస్కృతోపాధ్యాయులుగా నుండిరి.

శ్లో॥ శ్రీనాథః శ్రియుమాయురంబుజ భవశ్శర్వశ్చసర్వేశితా
మారోగ్యంద్యుమణిర్ముదం హిమకరో మాంగళ్య మంగారకః
జ్ఞోజ్ఞత్వం గురుతాంగురుస్సు కవితాంకావ్యస్థిరత్వం శనీ
రాహుశ్శంద్వజి సింధ్వజః ప్రదిశతాద్వాం నూతనౌదంపతీ. 1.

శా॥ శ్రీమంతంబగు గౌరిపెండ్లి తరిజేజేలందఱుంజేరిని
స్సీమానందము మంగళాష్టక ముఖాశీస్సుల్మోదవొట్టంగా
నేమంత్రధ్వనిలో నొరుల్వినని యుక్లైమోప్రసంగించుగా
రీవృత్యుం జయులిత్తురెహికమహా శ్రేయమ్ము మీకిప్పుడున్ 2.

సీ॥ కడుపుచల్ల దనంబుగల దానవనుటకో
యమ్మనీ నామధేయమ్ముసాక్షి

ఆడితప్పని దానవనిపల్కుఁదాళినీ
మెడనుగట్టిన పెండ్లి కొడుకు సాక్షి
అఖిలభోగములచే నలరారుదనఁగమ
హాభోగియైననీయయ్యసాక్షి
వ్యవహార సర్వస్వబహువేత్తయవుదన
మహితనీజనక వంశంబుసాక్షి

గీ॥ వివిధవిద్యా సరస్వతి వవుదువనఁగ
నిచటి పండితమండలి యెల్లసాక్షి
ఇట్టినిన్నె ముదీవించి యిప్పటికిని
బుతవచస్కుల మనుకీర్తి సెనయఁగలము. 3.

ఉ॥ నీమహిమాధికత్వమున నీపతినూతన రాజశేఖరుం
డామహనీయయు నామమహిమాతిశయంబున నీవు, శ్రీవి, ద్యై
యీమహిమీర లిర్వురు నుమేశరమాజగదీశులట్లుని
స్సీమసమస్తసౌఖ్యములచే నలరారుచు నుండ్రుగావుతన్. 4.

గీ॥ ఐతివివాది, సత్యనారాయణుఁడవు
కన్యమహిమను రాజశేఖరుఁడవైతి
వందుచే నెప్డునీవు మేనాసవారి
విభవమందుచు నుందువో పెండ్లి కొడుక. 5.

154. అయ్యగారి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

వీరి నివాసస్థానము కృష్ణారాయని పెదపూడి. తండ్రి ఉమామహేశ్వరశాస్త్రిగారు.

శ్లో॥ భజేహంవ్యాఘ్రాధీశం సదసివర జాంబూనదమయే
పురః పీఠేరమ్యే సుఖమభి విషణ్ణాంచగిరిజాం
ప్రనృత్యంతం శ్రీమద్భుజగ విభుకన్యాదయితయో
ర్వివాహుంకళ్యాణం విధిహరి సురేంద్రాది వినుతం. 1.

శ్లో॥ పురావిధాతుర్దై తావదత్ప్రియం
మనోహరాంగో కురుసద్యువానో
పృష్ట్యాతథాంగీకృత దారవాక్య
స్సంసక్తమేతిన్మిధునంచకార. 2.

గీ॥ ప్రణవరూపకమైనట్టి పఙ్జరమునఁ
గీరబాలికరైయొప్పుగిరిజ నెపుడు
భక్తితోడుతఁ బ్రణుతింతుఁ భావమందు
ధరణిసౌభాగ్య మొసఁగ నీదంపతులకు. 3.

శ్లో॥ ఉమామహేశపుత్రేణ సుబ్రహ్మణ్యాఖ్యశాస్త్రిణా
ఏతశ్లోకత్రయం విద్వదాదరార్త్రిక్రియతేముదా. 4.

155. నాదెళ్ల పురుషోత్తమ శాస్త్రిగారు.

వీరి నివాసస్థలము మచిలీపట్టణము. వెలనాటివైదికులు. ఆపస్తంబ సూత్రము. హారితసగోత్రము. తండ్రి కామావధానులుగారు. తల్లిసుబ్బమాంబ. రుధిరోద్గారి సంవత్సర వైశాఖ శుద్ధ పంచమీ గురువాసరము జన్మదినము. వీరనవద్య సంస్కృతాంధ్ర హిందూస్థాన భాషా సాహిత్యంబును, ఆంగ్లేయ పారసీక భాషాపరిజ్ఞాతృత్వమును, జ్యోతిశ్శాస్త్ర పరిశ్రమ ముంగలిగి యనర్గళ బంధగర్భ కవితా చమత్కృతింబట్టి సరస చతుర్విధ కవితా ధురంధరులను, బిరుదమున్వడసిరి. పలుమారు లష్టావధానాదికంబుల

నొనరించియుం గీర్తిఁగాంచిరి. 10 సంవత్సరములు బుధవిధేయినీ పత్త్రికా ప్రకటన మొనర్చియు, 22 ఏండ్లు బందరు హిందూ బ్రాంచిస్కూలునందు ప్రధానోపాధ్యాయులుగ నుండియుఁ బ్రస్తుతము హిందూబాలుర పాఠశాల కధ్యక్షులుగా నున్నారు.—1. అద్భుతోత్తరరామాయణము, 2. గురుభక్తి ప్రభావము, 3. కృష్ణానదీ మాహాత్మ్యము, 4. ఆంధ్రీకృతాష్టావక్ర గీతా, 5. సోమేశ్వరీయము, 6. మాహేంద్ర పురాణము, మున్నగు 15 ఆంధ్ర ప్రబంధములును, 8 తెలుఁగు నాటకములును, 12 హిందూస్థాన భాషా నాటకములును, ఇంకననేక విద్యార్థిబాలకానుకూల గ్రంథములును రచించిరి.

ఉ॥ శ్రీయుతు హైమవాహోన్నతి నెసింపఁ ఘటింపుమధీశ సత్యనా
రాయణుఁ డన్వయవ్యథువు హైమవతిన్ ధరణీస్థలంబునం
గాయజునిన్ రతిం గమలగర్భుని వాణిం బురందరున్ శచిం
బాయని సౌరునం జెలఁగు పాండితిభోగమునందుఁ బోలఁగన్. 1.

చతుర్ముఖి కందము.

గుణరాశి సత్య - నారా ।
యణునిన్ వర హైమవతిని, న్యాయవి, వరణన్
గణియించు మీభు - వనజన ।
మణులన్ సరిలేరనంగ, మనుప, న్వరదా. 2.

భుజంగప్రయాతము.

అజా! సత్యనారాయణాభిఖ్యతోడన్
భుజంగాత్మజం గూర్చి పోషింపుమీడన్
నిజానూనసద్భక్తి నిన్నుం దలంపన్
భజింతున్ హితంబున్ శుభం బుల్వహింపన్. 3.

శా॥ కవ్యుత్తంస! భుజంగరాయ! భవదుత్కాంతంబు ధీమజ్జన
స్తవ్యంబై కౌవసాగుఁగాఫురవరేంద్రా! దావనీ జన్మమున్
భవ్యంబయ్యెవటన్న ఖ్యాతిగని శోభన్నిదు కబ్బంబుదే
శవ్యాప్తంబయి హర్షదంబగుచు నాచంద్రార్కమొప్పారుతన్. 4.

ఉ॥ శ్రీయలరార నెల్లపుడ శేవసుఖంబులఁ గాంచిసిక్యశో
భాయుతసుందరాంగియయు స్వభావవినమ్రయునాగసత్కవి
స్తూయగుణప్రయుక్త యగుచుందవరారెడిఁగాత సత్యనా
రాయణమూర్తిఁగూడి యనురక్తిని హైమవతీలలామతాన్. 5.

చ॥ కలరిల నెందరేని నృపకాంతులుదారులు మిమ్మమించిప్రో
జ్వలదురుదేశదేశ పరిపాలనముం బొనరించునట్టినే
తలనొకరైననిట్లు కవితాదరముంగనిరే? కపిట్బర
త్రలఁబ్రచురింప నెంచిరి నరాధిప! సత్కవి పీఠయాటచేన్. 6.

156. మయిలవరపు వెంకటరామయ్యగారు.

వీరి నివాసస్థలము గుంటూరు. జన్మస్థానము గుంటూరుతాలూకా లోని కర్లపూడియను గ్రామము. తెలుఁగు నాటివైదికులు. ఆపస్తంబ సూత్రము. భారద్వాజస గోత్రము. తండ్రిసంగీత విద్వత్ప్రపంచమున, అనంతరామయ్యగారు, అను నామాంతరముగల హనుమయ్యగారు. తల్లి లక్ష్మీ నరసమ్మగారు. సర్వజిత్సంవత్సర జ్యేష్ఠశుద్ధ ఏకాదశి. (అనఁగా 1887 సం॥ 2 వ జూను) జన్మదినము. వీరు 1907 సంవత్సరమున బి.ఏ. పరీక్షలోను, 1913 సంవత్సరమున యల్. టి. పరీక్షలోను కృతార్థులైరి. వీరు ప్రస్తుతము, విశాఖపట్టణములోని సి. బి. యమ్. హైస్కూలులో సహోపాధ్యాయులు. వీరిచే రచింపఁబడిన గ్రంథములు:— 1 విశ్వేశ్వర కవివిరచితమని ప్రచురింపఁబడిన పండితారాధ్యలక్షణము, 2. కొన్ని చిల్లరవి.

శా॥ శ్రీవాణీవిభుఁడంచు, శ్రీశుఁడనుచున్, శ్రీకంఠరుండంచు, యెహో
వా యంచును, గ్రీస్తుయేసుఁడనుచున్, హోలిస్పిరిట్టంచు, సం
భావింపంబడుఁ బెక్కునామముల నెవ్వండవ్యయ స్ఫూర్తి, నా
దేవుండీయుత నీవధూవరులకున్ దీర్ఘాయురారోగ్యముల్. 1.

ఉ॥ ఏయకలంకమూర్తి జగదీశుఁడనంతుఁ డఖండుఁడాద్యుఁడ
త్యాయతశక్తి మంతుఁడుదయామతితాఁగలఁడో యతండుదీ
ర్ఘాయువపారసంపదయు నాతతశుభ్రయశస్సు సత్యనా
రాయణరావు హైమవతులందఁగఁజేయుత నెల్లకాలమున్. 2.

ఉ॥ వారిజసంభవుండు తనవాక్కున, విష్ణుఁ డురంబునందు, నా
ర్యారమణీ హృదీశుఁడు నిజార్ధ శరీరమునందు మాత్రమే
చేరిచిరాత్మజాయల, నిసీ! యిదియేటికి? నీవధూవరుల్
వారలె వీరు పేరమతివారలు నొసరణిం జెలంగుతన్. 3.

మ॥ వరవంశోద్భవు, లాపయి న్సుగుణసంపత్సూచకోద్వర్తనుల్,
మతివిద్యాపరు, లందుపైనతుల సంపద్దీప్తు లౌనీవధూ
వరులెంతేనియు ధన్యతం బొనరవిద్వల్లోక్త యాశీస్సులం
గలవేయింక శుభంబులున్ బహుళ సౌఖ్యంబుల్ సదావీరికిన్. 4

చ॥ దొరకెధరామరారులకుఁ దోరముగాఁగను భోజనాల్ కవీ
శ్వరులకలాల్ చిగిర్చె, బుధవర్యులకాదరణంబు హెచ్చె నే
సరసుని కూఁతు పెండ్లిని, శశ్వదుదారుఁడతండు ; వానియా
దరణమె యీవధూవరనితాంత సుఖప్రదమైరహించుతన్. 5.

157. రెంటాల వేంకటసుబ్బారావు పంతులుగారు.

ఉత్పలమాలిక.

శ్రీలలితుండు ధర్మగుణ శీలుఁడు మంత్రి భుజంగరాయఁడి
ల్లాలిఁ గ్రహించు నాఁడెలుఁగ డల్లుఁడు వేంకట సత్యమూర్తికిన్
బాలసుశీల హైమవతిఁ బత్నిఁగ దానొనగూర్చె నాఁటియాం
దోళము; నూత్న మేయిది? తనూజయనందన దేహముందుఁ బెం
జీలిక కాదె, చింతయు విచిత్రమె? దాఁటఁగ నెట్టిమేటికిం
బోలునె? తండ్రికిన్ ఋణవిముక్తి యొసంగిన ముద్దుపట్టినో
వేలుపులార! దీనల కృష్టిసమృద్ధిఁగఁ జల్లికావరే!
బాలవధూవరుల్ కృపకుఁ బాత్రులు వీరల్క బెంచిప్రోవరే!

158. కొప్పరపు వేంకటనరసింహ కవిగారు.

వీరి నివాసస్థలము గుంటూరుజిల్లాలోని కొప్పరము. ఆశుకవి చక్రవర్తుల శిష్యులు. అష్టావధానము సేయ నేర్పుఁగలవారు.

సీ|| అఖిలజీవులకును నాయుష్యము లిఖించు
నజుఁ డిచ్చుచుండు దీర్ఘాయు వెపుడు
సకలలోకంబుల సంరక్షణము సేయు
విశ్వంభరుం డిచ్చు విపులసుఖము
అణిమాదిసిద్ధుల కాధారుఁ డైనట్టి
యభవుఁ డొసంగు మహావిభూతి
అసమానవిభవంబు నందియున్నట్టియా
వాసవుం డొసఁగుత వైభవంబు

గీ॥ తేజములకెల్లనిక్కరై తేజరిల్లు
భాస్కరుండిచ్చుచుండుఁ బ్రభాసమృద్ధి
విజయలక్ష్మ్యంబకును యశోవిభవుఁడైన
సత్యనారాయణునకుఁ బ్రశస్తకరుణ. 1.

సీ॥ శివునకర్ధాంగియై చెలఁగిన సర్వమం
గళకూర్మిఁజూపి మంగళములొసఁగు
హరియురస్థలినిల్చి యర్థులఁబోషించు
కలుములజవరాలు కలుములొసఁగు
అంబుజాసనునక్త్రి ముందుఁగాపుండిన
విద్యాదిధూటితా విద్యనొసఁగు
నిత్యపవిత్రుఁడై నెఱియశంబందిన
పావకుండఖిల శుభంబులొసఁగు

గీ॥ ధనదుఁడెవ్వేళనొసఁగును ధనమునీరి
కఖిలసురలొన గూర్తురుసుఖము లుభయ
వంశపావనగుణ రేఖవసుధనరలు
చున్నయీదంపతులకుఁ బ్రసన్నులగుచు. 2,

సీ॥ చట్టుకూఁతురటన్న సడి వాయమర్త్యప్ర
భవరైజనించు పార్వతియనంగ
విషజాతవాసియన్మిషఁ దొలంగఁగభువిఁ
ప్రభవించినట్టి యాపద్మయనఁగఁ
బరుల ముఖంబుల వర్తిల్లురట్టివో
జగతిజనించిన శారదయన
వృద్ధశ్రవుని హృదయేశ్వరి యనునట్టి
లోటువోఁ బుట్టువులోమజయన

గీ॥ సరసభూభృద్వరే ణ్యాత్మసంభవయయి
అలఘుహర్మ్యాంతరా వాసయగుచుమాని
నిత్వభాభాసియా తరుణత్వసిద్ధు
పరుని గాఁగోనజనిఁ గన్న గరితమిన్న
వరసిగ్గైకొమ్మ సత్యనారాయణార్య ! 3.

క॥ సిరియును హరియును వాణియు
సరసిజభవుఁ డుమయుశివ్వుఁడు జాయాపతులై
వరలిరన హైమవతియును
వరమతి నారాయణుండు వరలిరిభళిరే ! 4.

సీ॥ తావకసత్కీర్తి ధావళ్యమునకోడి
యిందుబింబము కళాహీనమయ్యె
నీధైర్యరమఁ గాంచి నిలువక చలియించి
వైశాఖగిరి పరిభ్రమణమందె
నీదానవిఖ్యాతి కొగడినభీతిచే
సురమహీజము తోటకఱకుఁజేర
క్షమనీకుపాటిరాకరయె యచలంబయ్యె
నవనియంతయుఁ గంపమందఁదొడఁగె

గీ॥ నీసమానుఁడ వీవెయాభాసమాన
నిర్మలసుకీర్తి భుజగావనీపమాళి
పారసుకవి సమాజ మందారభూజ
మంత్రిపెగ్గడసద్వంశ మండనంబ ! 5.

159. కస్తూరి శివశంకరకవిగారు.

వీరి నివాసస్థలము రాజవోలు తాలూకా కస్తూరివారి పావరము. తత్సమీపమందలి విశ్వాస రాయపురము మిరాసీయగుటచేఁ గొంతకాలము అందు నివాసముండి యాపనియు నిబాటముగూడ జ్ఞానసంపాదనమునకు నిరోధకములగుటచే నదివిడిచి ప్రస్తుతము వరహాపురమున నివసించుచున్నారు. అచ్చట సుదర్శనీనామక ముద్రాక్షరశాలను నెలకొల్పియందు సుదర్శనియను తెలుఁగు పత్రికను బ్రకటించుచు నీతిమత భాషావిషయములఁ జర్చించుచు భాషాసేవ సేయుచున్నారు. నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రము. వాధూలసగోత్రము. తండ్రి సుబ్బారాయఁడుగారు. తల్లి వెంకమాంబ. యువసంవత్సర జ్యేష్ఠబహుళ 3 జయవారము వీరి జననము. వీరు ఆంధ్రగీర్వాణములలో సాహిత్యము గల్గియుభయభాషలలోను గవిత్వముఁ జెప్పఁగలవారు. మఱియు సంగీత శాస్త్రము, వైద్యశాస్త్రము మున్నగువానిలోఁబరిజ్ఞానముగలవారు. వీరురచించిన గ్రంథములు:—(ముద్రితములు) బలజాసౌభద్రీయనాటకము, 2. మాధవీమధుకరనాటకము, 3. శంకరరామాయణము, (ససంగీతము) (భాగముద్రితములు) 4. నవసాహసాంకము, 5. తమోవిదారిణి, (అముద్రితములు) 6. ఉపమానశంకరశతకము, 7. మానవసర్వస్వము, జ్యోతిష్ఫలదర్ప. ఇంకను ననేకోపన్యాసములు.

శ్లో॥ శ్రీతన్వీపత్యతటిల్లత స్తదవతం సీతాతనీలోత్పల
క్రీడన్మత్తమిళిందఝంకృతి లసద్గర్జాసముజ్జృంభణః
ప్రాంచద్రాఘవ నీలనీరదవరః సాయాత్క్రియా పావృష్టినా
ముగ్ధాం హైమవతీం వధూంవరమముం శ్రీసత్యనారాయణం. 1.

శ్లో॥ యస్యాసీత్కనకాద్రిరుద్భటధనుస్తూణాస్తురత్నాకరః
నారాచశ్శవకాంబరస్య మహితా శ్రీరత్నగర్భారథః

సూతః కాంచనీ కుక్షిరంబరమణి ర్నేమిస్స్వైశంకరః
సంపత్యోర్వరన యోస్సురత్న కలితం హేమం ప్రసద్యాత్సదా. 2.

శ్లో॥ శతానందః కృతానందశ్శతాయుర్ధియతాంముదా
దధ్యాః హైమవతీ పుత్ర్యాస్సనాథా యాస్సనాతనః. 3.

160. బులుసుపాపయ్య శాస్త్రిగారు.

వీరి జన్మస్థానము ఉపమాక యొద్ద వేముపాడు. ఇప్పటికాపురము అనకాపల్లి. గౌతమసగోత్రము. అనకాపల్లి మ్యునిసిపలుస్కూలులో నుపాధ్యాయులు. ఇప్పటికి వయస్సు 43 సంవత్సరములు. తండ్రి కామేశ్వరసోమయాజులుగారు. వీరు రచించిన గ్రంథములు ప్రకటితములైనవి. 1. భాస్కరవిలాసము. ఎడ్జివర్తుటమూరాను అనుసరించి వ్రాసిన చిన్నవచన ప్రబంధము. 2. భామినీవిలాసము. (పండితరాయల సంస్కృతమునకుఁ దెనుఁగు పద్యగ్రంథము) 3. ప్రియదర్శన, (సంస్కృతనాటకమునకుఁ దెనుఁగు) 4. వసంత యామినీ స్వప్నము (షేక్స్పియరు ఏమిడ్సమ్మర్ నైట్సుడ్రీము ననుసరించిన తెనుఁగు నాటకము) 5. తెనుఁగువ్యాకరణము. 6. తెనుఁగు వ్యాకరణప్రవేశము. మఱికొన్ని యింకను అచ్చుపడలేదు. 1. అజ్ఞాతవాసము, (భారతవిరాటపర్వకథ వచనము) 2. పిల్లలకొఱకు పద్యములు. ఈ రెండు పుస్తకములును పాఠశాలలలోని విద్యార్థులకొఱకు వ్రాసిప్రకటించి యున్నారు.

సీ॥ శ్రీవల్లభుండెల్లసిరులను గూర్చిన
భూవరులను గృపతోడఁ బ్రోచు
సాంబుఁడుసంతతైశ్వర్యంబు లిడిదంప
తులను దద్దయుదయతోడ నేలు
సత్యస్వరూపుఁడు సత్యనారాయణుఁ
గరుణసత్కీర్తి సంకలితుఁజేయు

హైమవతీదేవి హైమవతికిని సౌ
మంగల్య మెలమి నొసంగిమన్న

గీ॥ అరసివిద్వజ్జనంబుల నాదరించు
కౌశలమున మాతామహు కరణినొప్పు
సుతులఁబల్వురఁగాంచి యీక్షోణిఁ గర్ష
శతముజాయాపతులు మహోన్నతిసుఖింతురు. 1.

161. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు.

శ్లో॥ శ్రేయాంసి భూయాంసివధూవరాభ్యాం
దేయాశ్చిరం హైమవతీ వివాహః
కాయేనచైక్యంగ మితౌస్త నామ
ధేయేనయత్రౌతః శివావభూతామ్. 1.

శా॥ శ్రీరామామణి పుట్టినింటి పయిఁబేర్మిన్ ఏడిరాలేకతన్
బేరేపన్ శ్వశురాల యమ్మన సుఖాప్తిన్మెచ్చియో, గంగపై
గారాబంబుననో, పయోజలథి సౌఖ్యంబందుచున్నట్టిల
క్ష్మీరాముండిడు నీవధూవరులకున్ శ్రేయోర్థసందోహముల్ 2.

శా॥ ఆరంగూరిన కూర్మిసీచిఱుత భార్యాభర్తలాయుష్యభా
గ్యారోగ్యంబుల నవ్యభోగమహిమ వ్యాపారపారీణులై
సౌరూప్యంబును, సౌమనస్యమును, సత్సౌభాగ్యముంగల్గున
ల్లారుంబెల్లపు సంతతిం బడసి యాహ్లాదింత్రు వేయేండ్లుగన్. 3.

162. ఆదిపూఁడి సోమనాథ రావుగారు.

వీరు, ఆర్వేలనియోగులు. శాండిల్యస గోత్రము. బెంగుళూరిలోఁ ప్రభవసంవత్సర శ్రావణశుద్ధ సప్తమినాఁడు జన్మించిరి. ప్రస్తుతము పిఠాపుర సంస్థానమున రికార్డుకీపరుగా నున్నారు. వీరు ప్రాచీన వైదిక మతావలంబకులు. అనఁగా నార్యసమాజస్థులు. స్త్రీ పునర్వివాహపక్షమువారు. వీరు చేసిన పుస్తకములు :—వచనగ్రంథములు :—1. జపానుచరిత్ర. 2. దయానందులచరిత్ర. పద్యకావ్యములు :—కృష్ణదేవరాయ చరిత్ర, 2. విజయేంద్ర విజయము, 3. ఆంధ్రరఘువంశము, 4. సర్వమాన్యశతకము, 5. లోకపావన శతకము, 6. గీతాంజలి. 7. రామ మోహననాటకము.

సీ॥ అఖిలాశ్రమములకు నాధారభూతమై
యలరుచుండును గృహస్థాశ్రమంబు
అఖిలాశ్రమములకు నంచితాభరణమై
యలరుచుండును గృహస్థాశ్రమంబు
అఖిలాశ్రమములందు నతికష్టసాధ్యమై
యలరుచుండును గృహస్థాశ్రమంబు
అఖిలాశ్రమములందు నతిసుఖావహమయి
యలరుచుండును గృహస్థాశ్రమంబు

గీ॥ అట్టిగార్హస్థ్యమునుదాల్చి నట్టినూత్న
దంపతులువీరు సౌభాగ్యసంతతినిగాంచి
పరమదీర్ఘాయురారోగ్య భాగ్యమంది
వెలయుదురుగాతఁ బరమేశుకరుణచేత. 1.

సీ॥ పూవుఁదావియుఁగూడి పొదలుచుండెడిరీతి
దంపతుల్ ధరలోనఁ దనరవలయు

జలమును బాలును గలసి క్రాలెడునట్లు
దంపతుల్ ధరలోనం దనరవలయుం

ప్రకృతియుం బురుషుండు పరగెడులాగున
దంపతుల్ ధరలోనం దనరవలయు

వాక్కు నర్థంబుం బాయకుండెడులీల
దంపతుల్ ధరలోనం దనరవలయు

గీ॥ నంచునన్యోన్యమైత్రి వర్తించినూత్న
దంపతులువీరుయోగ్య సంతతిని గాంచి
పరమదీర్ఘాయురారోగ్య భాగ్యమంది
వఱలుదురుగాతం బరమేశుకరుణచేత. 2.

సీ॥ చక్రవాకయుగంబు చాటుచుండునుగదా
దాంపత్యమెట్టిదో ధరణియందుం

పావురమ్ములజత పాతమిచ్చునుగదా
దాంపత్యమెట్టిదో ధరణియందుం

పికమిథునంబుసంప్రీతిం దెల్పునుగదా
దాంపత్యమెట్టిదో ధరణియందు

గువ్వలజోడుదాంగూర్మిం జెప్పునుగదా
దాంపత్యమెట్టిదో ధరణియందు

గీ॥ నంచునన్యోన్యమైత్రి వర్తించినూత్న
దంపతులు వీరుయోగ్యసంతతిని గాంచి
పరమదీర్ఘాయు రారోగ్యభాగ్యమంది
వఱలుదురుగాతం బరమేశుకరుణచేత 3.

సీ|| సూర్యునితోఁబాటు సోముని సృజియించి
యెంతయో కృపఁజూపె నీశ్వరుండు
జ్వలనునితోఁబాటు జలమును సృజియించి
యెంతయో కృపఁజూపె నీశ్వరుండు
దివముతోఁ బాటు రాత్రినిగూడ సృజియించి
యెంతయో కృపఁజూపె నీశ్వరుండు
పురుషునితోఁ బాటఁ బొలఁతిని సృజియించి
యెంతయో కృపఁజూపె నీశ్వరుండు.

గీ|| దీనిభావముఁ దెలిసి వర్తించి నూత్న
దంపతులు వీరు యోగ్య సంతతిని గాంచి
పరమదీర్ఘాయు రారోగ్యభాగ్యమంది
వఱలుదురు గాతఁ బరమేశు కరుణచేత. 4.

సీ|| బంధుమిత్రాదులఁ బాగుగాఁ బాలింప
గార్హస్థ్యధర్మంబుఁ గాంచవలయు
నుత్తమప్రజఁ గాంచి యుచితరీతిని బ్రోవ
గార్హస్థ్యధర్మంబుఁ గాంచవలయు
విబుధసంఘంబుల వినయముతోఁ గొల్వ
గార్హస్థ్యధర్మంబుఁ గాంచవలయుఁ
బ్రాణిమాత్రమునకు భద్రమ్ముఁ గూర్పఁగా
గార్హస్థ్యధర్మంబుఁ గాంచవలయు

గీ|| నంచుమది నెంచి చరియించి మించి నూత్న
దంపతులు వీరు సౌభాగ్యసంతతిని గాంచి
పరమదీర్ఘాయు రారోగ్యభాగ్యమంది
వఱలుదురు గాతఁ బరమేశు కరుణచేత. 5.

సీ॥ జానకీరాములచరితను దలపోసి
నీతివర్తనమున నెగడవలయుఁ
జంద్రమతీ హరిశ్చంద్రులఁ జింతించి
సత్యమార్గముఁబట్టి చనఁగవలయు
సాధ్వియౌ సావిత్రి సత్యవంతుల నెంచి
యన్యోన్యమును బ్రీతినలరవలయు
నలయరుంధతి వసిష్ఠుల కథ నాలించి
పరిశుద్ధమూర్తులై పరఁగవలయు

గీ॥ నంచు మదినెంచి చరియించి మించి నూత్న
దంపతులు వీరుయోగ్యసంతతిని గాంచి
పరమదీర్ఘాయురారోగ్య భాగ్యమంది
వఱలుదురుగాతఁ బరమేశుకరుణచేత. 6.

సీ॥ పావనమూర్తియై ప్రజ్వరిల్లుచునుండు
నఖిలేశుఁ గొల్చి పూతాత్ములగుచు
నన్నింటిలోనుండి యండ నరసెడు
నాప్తుని గొల్చి ధర్మాత్ములగుచు
దీనులరక్షింప దీక్షఁబట్టిన పర
మాత్ముని గొల్చి పుణ్యాత్ములగుచు
నియమంబు చేసృష్టినిర్మించి నడిపెడు
ననుపముఁ గొల్చి సత్యాత్ములగుచు

గీ॥ నంతను దదాజ్ఞ నడుచు ధన్యాత్ములగుచు
దంపతులు వీరుయోగ్య సంతతిని గాంచి
పరమదీర్ఘాయు రారోగ్యభాగ్యమంది
వఱలుదురుగాతఁ బరమేశు కరుణచేత. 7.

సీ॥ భక్తులకోర్కెలఁ బ్రేమపైనొసంగుచుఁ
గ్రాలుమనుండెడు కల్పతరువ!
జీవకోటులకెల్ల జీవనాధారముల్
వేడ్కతోఁబిదికెడు వేల్పుటావ!
సకలసంతాపముల్ చల్లారిపోవంగ
దివ్యదృష్టిని గొల్పుదేవదేవ!
పూర్ణముల్ చిత్రముల్ పూతముల్ సర్వస
మ్మాన్యమ్ములౌ గుణమణులతావ!

గీ॥ యమలగార్హస్థ్యమును బొంది యలరునాత్మ
దంపతులు వీరుయోగ్య సంతతినిగాంచి
పరమదీర్ఘాయురారోగ్యభాగ్యమంది
వఱలుదురుగాత భవదీయకరుణచేత. 8.

సీ॥ ఏకాతపత్రమై యొసఁగుచుండెడునట్లు
సర్వలోకము నేలుచక్రవర్తి!
బ్రహ్మాండములునిండి భవ్యతరంబుగా
వెలుఁగుచునుండెడి విమలకీర్తి!
సర్వమానీంద్ర హృత్సరసీరుహములందు
దేదీప్యముగఁ బొల్చుదివ్యమూర్తి!
యఖిలమంగళముల నందఱపైఁగొల్పు
నపరిమితానుకంపానువర్తి!

గీ॥ యమలగార్హస్థ్యమును బొందియలరునాత్మ
దంపతులు వీరుయోగ్య సంతతినిగాంచి
పరమదీర్ఘాయురారోగ్యభాగ్యమంది
వఱలుదురుగాత భవదీయకరుణచేత. 9.

163. కళ్లేపల్లి వేంకటరమణమ్మగారు.

ఈమె యిదివరలోఁ గాకినాడ సీకష్టమ్సు ఆఫీసు హెడ్‌క్లర్కుగా నుండి ప్రస్తుతము గోపాలపురము కష్టమ్సు కలక్టరుగానున్న శివరామయ్య పంతులుగారి ధర్మపత్ని. నివాసస్థలము గంజాము జిల్లాయందలి బరంపురము. భారద్వాజ గోత్రము. బలగన్నాటి కరణకమ్మ వైదికులు. ఋక్‌శాఖ. తండ్రి కురవిరామశాస్త్రిగారు. తల్లికామసాంబ. యువసంవత్సర భాద్రపద శుక్లనవమి జన్మదినము. ఈమెగారికి ఆంధ్రగీర్వాణ సాహిత్యమును, సంగీత వేదాంత శాస్త్రజ్ఞానమును, ఉత్కలాంగ్లేయ విద్యాప్రవేశమును, కలదు. ఆంధ్రకవిత్వమునఁ బ్రవీణురాలు. వ్యాసములును, విమర్శనములును వ్రాయుట యందు నిపుణురాలు. కృష్ణాపత్రికలోఁ "తెలుఁగు దేశపుస్త్రీలమూర్ఖాచారములు, తన్నివారణములు" అనువ్యాసమును, కల్పలతాపత్త్రికా ప్రశ్నములకుత్తరములను, ఆంధ్రపత్త్రిక సంవత్సరాది దర్బారు సంచికకు "ఆంధ్రస్త్రీలస్థితి" యనువ్యాసమును, దుర్గేశనందనీ విమర్శనమును మొదలగు వానిని వ్రాసిపారితోషికములను, నర్సాపురము తాలూకాభివృద్ధి సంఘమువారి స్త్రీలపరీక్షయందు స్వర్ణపతకమును, విజ్ఞానచంద్రికామండలీ పరిషత్పరీక్ష యందు యోగ్యతా పత్రమును బొందియున్నారు కొందఱు స్త్రీలకు సంగీత సాహిత్యవేదాంత విద్యలునేర్పిన ఉపాధ్యాయలు. కాకినాడ యందు జరుపఁబడిన రెండవ ఆంధ్రమహిళామహాసభాధిపత్యము వహించియు, నిడదవోలునందలి మూఁడవ ఆంధ్రమహిళా మహాసభకు కార్యదర్శినిగానుండియు జయప్రదముగా సభలను జరిపినవారు. ప్రస్తుతము కాకినాడ విద్యార్థినీ సభాధ్యక్షురాలుగాను, హిందూసుందరీ పత్త్రికా సంపాదకురాలుగాను; ఉండివ్యయప్రయాసములను సరకుగొనక కోరిన స్త్రీసభలకధ్యక్షురాలుగానేగి స్త్రీవిద్యాభ్యుదయమునకై పాటుపడుచున్నారు. వీరిచేరచియింపఁబడిన గ్రంథములు:—1. వరలక్ష్మీపూజా విధానము, (యక్షగానము) 2. వరలక్ష్మి

శతకము, (పద్యములు) 3. దుర్గేశనందనీ సనలావిమర్శనము, (వచనము) 4. చిల్లర పద్యములు, మంగళారతులు, కీర్తనలు మున్నగునవి.

శా॥ శ్రీరామాసమయైన హైమవతితో శ్రీసత్యనారాయణున్
గారామారఁగఁగూర్చి వేడుకలరంగల్యాణముం జేయులో
కారాధ్యుండు భుజంగ రాట్ప్రభుని రేఖందోఁచుదైవమ్ము తాఁ
గారుణ్యమ్మున నవ్వధూవరులఁ గాంతుల్దీర్చి కాపాడుతన్. 1.

సీ॥ నామరూపక్రియ లేమియులేకని
రాకారమై తొల్తనలరిపిదప
నొకరూపమూని వేఱొక రూపుఁగల్పించి
యారెంటికలయికనట్టిజతిల
ముమ్మూర్తులై వానిమూలమ్మనను నతఁ
యాజాండ భాండమ్ములన్నియునయి
విశ్వోద్భవస్థితి విలయముల్జేయుచు
నిత్యమైసత్యమై నిఖిలమునయి

గీ॥ తనరుచుండెడు నజమనంతంబునతఁ
రంబుజ్ఞానంబు నిర్వికారంబునైన
బ్రహ్మమే వేళ నీవధూవరులసిరుల
నాయురారోగ్యముల వృద్ధిఁజేయుఁగాత. 2.

సీ॥ పతిభక్తిరతలు లోపాముద్రయును నరుం
ధతియుననూయు పార్వతియులక్ష్మి
భారతిపౌలోమి భాగీరథియురతి
యనుమతిరోహిణి పద్మినియును

ఇతరాంధ్ర గ్రంథములు.

1.	సంస్కృతభాషా వాఙ్మయము	...	0	2	0
2.	ఆంధ్రభాషా వాఙ్మయము	...	0	2	0
3.	జార్జిచక్రవర్తి పట్టాభిషేక పద్యములు	...	0	2	0
4.	విక్టోరియా తారావళి	...	0	1	0
5.	మార్కండేయ తారావళి	...	0	1	0
6.	శంకర తారావళి	...	0	1.	0
7.	మార్కండేయ చరిత్ర	...	0	2	0
8.	రామదాసు నాటకము	...	0	8	0
9.	లంకాదహనము (నాటకము)	...	0	8	0
10.	సీష్వానారాయణ నాటకము	...	0	8	0
11.	గానామృతము (సంగీత గ్రంథము)	...	0	4	0
12.	సంఘసంస్కరణము 1-భాగము	...	0	2	0
13.	డిటో. 2-భాగము	...	0	2	0
14.	పరమానందయ్య శిష్యులకథలు	...	0	4	0
15.	గలివర్సుట్రావెల్సు (ఆంధ్రీకరణము)	...	0	4	0

ఇవియేగాక మాయొద్ద ననేక సంస్కృతాంధ్ర గ్రంథములు కలవు. కావలసిన జాబితా కోరినవారికి పంపఁబడును.

వర్తకులకు సరసమైన వెలలువేసి సందలకొలఁది గ్రంథములనేక పట్నములలోను, పల్లెలలోను విరివిగా విక్రయించుచున్నాము.

భారతీ ప్రెస్ హౌస్,

ఏలూరు, కృష్ణాజిల్లా.

ఆంధ్రగ్రంథములు.

శ్రీరాజా భుజంగరాయ ప్రణీతములు.

1.	శశిరేఖానాటకము ...	0	6	0
2	వసంతకుసుమము (విక్టోరియా రాణిగారిచరిత్ర) పద్యకావ్యము. టెక్స్టు బుక్కు కమిటీవారిచే మెట్రిక్యులేషను క్లాసుకు అప్రూవుకాఁబడినది.	0	8	0
3.	మనోరమ (చక్కనినవల-వైశ్యులంగూర్చి)	0	12	0
4.	కం|| వీ|| గారి గ్రంథరచనా చాకచక్యము	0	2	0
5.	ఆధునిక కవిజీవితములు ...	1	8	0
6.	గీతాంజలి ...	0	1	0
7.	చారుమతి (పద్యకావ్యము) మహాపతివ్రత కథ	0	2	0
8.	సుశీల డిటో ...	0	2	0
9.	మధుపవిహారము (పద్యములు) ...	0	3	0
10.	విధవావివాహప్రహసనము ...	0	2	0
11.	మహాయోగరహస్య ప్రహసనము ...	0	2	0
12.	చమత్కారస్నేహ ప్రహసనము ...	0	2	0
13.	నిరపవాదప్రహసనము ...	0	2	0
14.	ప్రార్థన ...	0	1	0
15.	ప్రవక్తలచరిత్ర (అచ్చులో నున్నది.) ...	0	8	0
16.	సర్వమంగళా శతకము ...	0	1	0
17.	మార్కండేయ శతకము ...	0	1	0
18.	భుజగరాయమణి శతకము (కొత్తపల్లి సుందర రామకవి ప్రణీతము.)	0	1	0

వలయువారు,

భారతీ వేర్ హౌస్,

ఏలూరు, కృష్ణాజిల్లా

హైమవతికివారిజామాత సత్యనా
రాయణునకునుదీర్ఘాయురాది

గీ॥ సకలశుభవృద్ధియునైశ్వర్యసఖ్యసుగుణ
పుత్త్రలాభాదివాంఛిత పూర్తిగలుఁగఁ
గొలుచుచున్నాఁడు కులదేవతలనిరతము
మోదవశుఁడగుచు వ్యాససమూర్తిశాస్త్రి

ఈ క్రిందిపుష్పగుచ్ఛ బంధపద్యములను బంపినవారి
నామముతెలియలేదు. దొరకినయెడముందుకూ
ర్పులోవారి జీవితముతోఁ బ్రచురింతుము.

233. పుష్పగుచ్ఛబంధము.

చ॥ పరమరమారతుల్ విభవభద్రభరుల్ గవనీవధూవరుల్
పురహరశారదేశపురుపుణ్య పురుల్ మనుభానుసూనులై
ధరఁస్థిరసారసంపదపద ప్రదయుల్ భుజగాజరాజను
స్థిరతరసారభూపతిగతి స్థితినొందుదురిందు పొందుగన్.

S. Murthy & Co., Madras.

232. ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు.

వీరి నివాసస్థానము తణుకుతాలూకాలోని కాకరపఱ్ఱు. ఆరామద్రావిడవైదికులు. ఆశ్వలాయన సూత్రము. ఆత్రేయ గోత్రము. తండ్రి వేంకటశాస్త్రులుగారు. తల్లివేంకటాంబ. సౌమ్యసంవత్సర ఆషాఢ బహుళ పాడ్యమి జన్మదినము. వీరు ఆంధ్రగీర్వాణములయందు ఉభయవ్యాకరణవిశిష్టంబులగు సాహిత్యములయందును, ఉభయకవిత్వములయందును, ప్రవీణులు. వీరు అనేకులను సాహిత్యవంతులుగాఁ జేసిన విద్యాగురువులు. 1880 సంవత్సరము మొదలు 1915 మార్చి ఆఖరువఱకు రాజ మహేంద్రవరమున హైస్కూలు ట్రయినింగు ఆర్ట్సు కాలేజీలలో 35 సంవత్సరము లవ్యాఘాతముగా బి. ఏ. క్లాసులవఱకు సంస్కృతాంధ్రోపాధ్యాయులైయుండిరి. ప్రస్తుతము ఉపకృతి వేతనమును బొందియున్నారు. వీరు మహారాజశ్రీ శ్రీరాజామంత్రి ప్రెగడ భుజంగరావుబహద్దరు జమీందారువారి ఆస్థానపండితకవులు. వీరు రచించిన గ్రంథములు:—1. మయూరసూర్యశతకము, 2. జగన్నాథపండిత భామినీ విలాసము, 3. గంగాలహరి, 4. మురారిఅనర్ఘరాఘవము, 5. ప్రబోధచంద్రోదయము, 6. పరాశరస్మృతిగద్యము, 7. శుద్ధాంధ్రబుతుసంహారము, 8. తెనుఁగుభారతము, 9. శ్రీహర్షనైషధమునకు, ఆంధ్రౌషధము అనునాంధ్రీకరణములు.

సీ॥ శ్రీహిమగిరికుమారీ చంద్రమౌళులు
మంగళదేవతామూ దయితులు
వాణీచతుర్ముఖుల్ వైదేహిరాముఁడు
రతిమనసిజులు సుత్రామశచులు
శ్రీరాజరాజమంత్రి ప్రెగడభుజంగ
రావుప్రభుదుహితృ రత్నమునకు

ప్రథమభాగము. (అధికప్రసంగదమనము) ద్వితీయభాగము (గురుదక్షిణ) తృతీయభాగము, (విగ్రహారాధన) చతుర్థభాగము, (లోకాభిరామాయణము) 29. గుంటూరుసీమ, పూర్వభాగము, ఉత్తరభాగము, 30. శుకరంభాసంవాదము, 31. రసికానందము, 32. శనిగ్రహము, 33. కామేశ్వరశతకము, మొదలైన పెక్కు తెలుఁగు గ్రంథములును కాళీసహస్రము, ధాతురత్నాకరము, వీధినాటకము, మొదలైన సంస్కృతగ్రంథములును, ఆంధ్రీకృతదేవీభాగవతము, మొదలైనపెక్కు సంస్కృతాంధ్ర గ్రంథములు, నానా రాజ సందర్శనము, శతావధానసారము, కలగూరగంప, మొదలైనప్రాస్తావిక గ్రంథములు.

శ్లో॥ సమస్తామరసంపూజ్య సంపదావాదిదంపతీ
పాతాం హైమవతీంకన్యాం సత్యనారాయణంవరం 1.

శ్లో॥ పురాశివంజగత్పూజ్యం సమస్తంచసుమానుషం
పాతు హైమవతీకన్యాం సత్యనారాయణంవరం. 2.

సుమానుషం = దాంపత్యము.

శ్లో॥ పురా హైమవతీవవ్రే శంకరంపాద్యజన్మని
సత్యంనారాయణంవవ్రే యతోభూన్నాగకన్యకా 3.

1. నాగకన్యక = భుజంగరాయపుత్రి
2. అగకన్యక = పార్వతి
3. నాఅగకన్యక = నాగకన్యక.

శా॥ శ్రీమత్తాపురుషాయుషంబులు సుతశ్రీమత్త్వసౌభాగ్యముల్
క్షేమాధిక్యముసౌమనస్యము గతారిత్వంబువాల్లభ్యమా
రామాదుల్ దయనిచ్చిప్రోచెదరు శ్రీరాముండుభూపుత్రియున్
శ్రీమద్హైమవతీవధూమణియుతున్ శ్రీసత్యనారాయణున్ 4.

సీ॥ పెద్దకవీంద్రుఁడై పేరుఁ బొందినవాఁడు
  చిన్నముత్తాత నర్సన్నగారు
ప్రతిలేనిసంపత్తి పరిఢవిల్లినవాఁడు
  తాత వెంకన్న విఖ్యాతికరుఁడు.
కామయమనుమండు రామాంబకొమరుండు
  తండ్రి కామయ్య సత్యనిరతుండు
తదనుగుణప్రవర్తనగల్గి వర్తించు
  సాధ్వీచంద్రమ్మ మజ్జనని యేను

గీ॥ వెంకటేశుండ లక్ష్మి నా వెలదికులవి
  ధమ్మ సెల్లను చిన్నముత్తాతతనదు
  గ్రంథమునవిస్తరించెనా కన్నయింటి
  పేరటుఁగఁ జెప్పెదను చెళ్లపిళ్లవారు."

వీరిపెన్నముత్తాత యామినీపూర్ణ తిలకావిలాసము, వెంకటేశ్వర శతకమును రచించిన నరసకవిగారు.

వీరు రచించిన గ్రంథములు :—1. శ్రవణానందము, 2. పాణిగృహీత, 3. లక్షణాపరిణయము, 4. శ్రీనివాస విలాసము, 5. ఏలామాహాత్మ్యము, 6. బుద్ధచరిత్ర, (కావ్యములు) 7. పాండవజననము, 8. పాండవప్రవాసము, 9. పాండవోద్యోగము. 10. పాండవవిజయము, 11. పాండవాశ్వమేధము, 12. రాఘవజననము, 13. రాఘవప్రవాసము, 14. రాఘవోద్యోగము, 15. రాఘవవిజయము. 16. రాఘవాశ్వమేధము, (ఒరిజినలు నాటకములు) 17. బాలరామాయణము, 18. ముద్రారాక్షసము, 19. మృచ్ఛకటికము, (ట్రాన్సులేషనులు) 20. పండిత రాయచరిత్ర, 21. ఎడ్వర్డుపట్టాభిషేకము, 22. అనర్ఘనారదము, 23. దంభవామనము, 24. శుకన్య, 25. సువరపాత్రికము, 26. విక్రమాంకదేవచరిత్ర, 27. చంద్రప్రభచరిత్ర, 28. గిరతము,

గీ॥ కలితకవితావిలాసిని వలపుసాని
లలితకళ్యాణి వేంకట లక్ష్మిపత్ని
యయుండునటువంటి గ్రామము దెండగండి
పేరుతిరుపతి పండితులార! నాకు ”

రెండవవారు ప్రస్తుతము బందరు హిందూహైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు. వీరితండ్రిగారు కామయ్యగారు, తల్లిగారు రామచంద్రమ్మ. వీరిజననము, ప్రమోదూతనామ సంవత్సర శ్రావణశుద్ధ త్రయోదశి సోమవారము.

శా॥ భూమిన్ బ్రాహ్మణ శాఖలందొకటియై
పొల్పొందు వెంతేనినా
రామ ద్రావిడ శాఖదానఁగవితా
రంభప్రియం భావుకం
బైమానంశముపొల్చు యాజుషసుశా
ఖాంతర్గతంబైసదా
రామంబై తెగ తెంపు లేక తగుభా
రద్వాజ గోత్రంబునన్.

గీ॥ అందుఁ బెక్కు మహా మహులనతరించి
పేరుఁగాంచిరిగుణరత్న పేటులనఁగఁ
దనరిరవ్వారిలోన ముత్తాతలగుచుఁ
గామయాన్నయ నరసయఘనులునాకు.

గౌతమీ మండలాంతర్గతంబగు తుల్యాతీరంబునందనరు కడియంబను గ్రామంబునం బొల్చు మూర్తిత్రయ మనఁబోని యమ్మువ్వురందు:

రౌవనిజనకుండు, శేషపరౌననితల్లి
మూగురన్నలెవనికి తమ్ముండొకండు.

సీ॥ హరితసగోత్రంబు యాజుషశాఖది
వాకర వంశమెవ్వానికలరు
ఉప్పులూర్యన్వవాయుఁడు రామజోగిసి
ద్ధాంతివర్యుండు మాతామహుండు
జనకుండు శంకరశాస్త్రి సుబ్బమతల్లి
సూర్యప్రకాశుండు సోదరుండు
గాఁగలసాధ్వి వేంకటలక్ష్మి యనఘచే
వలివంశజాత యెవ్వానితరుణి

గీ॥ గౌతమీమండలాంతర కలితమెంప
గండియను గ్రామమెవ్వాని కాపురంబు
వెలయు వెలనాటివాఁడను వితతయశుఁడఁ
బేరుతిరుపతి పండితులార! నాకు.

సీ॥ హరిదశ్వపూజా పరాయణత్వము పసం
గమువాఁడు శ్రీవేంకటావధాని
అన్నమెన్నండేరికైన లేదనియు
త్తమురాలునైన శేషమసుసాధ్వి
ఆజన్మధర్మవిద్యాధ్యా పకత్వమిం
పగువాఁడు గురువు బ్రహ్మయ్యశాస్త్రి
గోచివెట్టకమున్న కోమలకవితచె
ప్పినవాఁడు సహపాఠి వేంకటకవి

శ్లో॥ సత్యనారాయణంశ్రీశః పాయాద్వేంకటపూర్వకం
భూయో హైమవతీయుక్తాం సీతావిజయలక్షణాం. 4.

గీ॥ అనుచునీరీతిదీవించు నమరతుల్యు
లైనవిబుధులవాక్యంబు లగును గాక
యంటిమానందమొందిత దాప్తిఫలము
సౌఖ్యరూపానఁగాంత్రు నిస్సంశయముగ. 5.

231. తిరుపతి వేంకటేశ్వరులు

శతావధానులు.

ఇందు మొదటివారు వెలనాటి బ్రాహ్మణులు. జల్లి సీమకాపురస్థులు. ఎండగండినివాసులు. ప్రస్తుతము కాకినాడలో శ్రీపోలవరము జమీందారువారి యాస్థాన విద్వత్కవులు. వీరిజననము ప్రమోదూతనామ సంవత్సర ఫాల్గున శుద్ధ అష్టమి

సీ॥ సతతాన్నదాన దీక్షాశాలిధన్యుఁడం
తర్వేదియొవని ముత్తాతతాత
ఎవనితాతకుతాత యీరేడువిద్యల
పాటవమ్మునమించు పానకాలు
చదువుమైతండ్రితో సముఁడువేంకటజోగి
తతకీర్తియొవ్వాని తాతతండ్రి
సాంగవేదాధ్యేత యునఘచర్యుండుసుం
దరరాముఁడెవ్వాని తండ్రితండ్రి

గీ॥ సర్వకర్మస్వతంత్రుండు శాస్త్రవేత్త
యనఘుఁడుత్రయీమయుఁడు వేంకటావధాని

3. పుణ్యజనులు ... { రాక్షసులు.
పుణ్యవంతులు.

4 సుధాప్రమద వైభవము. { అమృతసంపాదన జన్యసంతుష్టి.
అమృతసంపాదన సమానసంతుష్టి.

5. అచలాప్తి ... { పర్వతప్రాప్తి.
భూమండలవ్యాప్తి.

ఉ॥ ఇండిఆు పండితుల్ కులుకు చెన్నఁడునొక్కటనందురోయనన్
అందముమీఱఁ బెండ్లిగను నాతఁడుజేసెడు చోటఁగాక యీ
చందముదప్పుగల్గు భువిసారముగల్గు భవాదృశుండునీ
చందముజేయుఁగాన ఘనశాశ్వత కీర్తినిగాంచితౌ బళీ 2.

సీ॥ సకలచరాచరస్థప్రపంచంబువి
రించిరూపాన సృష్టించు నెవఁడు
స్థావరజంగమాత్మక జగత్తులహృషీ
కేశురూపాన రక్షించు నెవఁడు
సంఖ్యారహితమైన సర్వలోకములమ
హేశురూపానలయించు నెవఁడు
జననప్రభృత్యవస్థలఁగాంచిజననాద్య
వస్థలఁగాంచని వాఁడెవండు

గీ॥ అట్టిపరమేశ్వరుండు దాననవరతము
హైమవతి, సీత, విజయలక్ష్మ్యాఖ్యసద్గు
ణాఢ్యవెంకటసత్య నారాయణాఖ్యు
నవెడుదంపతులన్బ్రోచి యలరుఁగాక. 3.